# విదేశాంగ విధానంలో మోదీ తడబాట్లు



భారత్ పాక్ మధ్య తానే యుద్ధాన్ని ఆపానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ముప్పైసార్లు ప్రకటిస్తే, పార్లమెంట్ వేదికగా జరిగిన చర్చలో ప్రధానమంత్రి మోదీ మాటమాత్రమైనా ట్రంప్ వ్యాఖ్యల్ని ఖండించలేదు. దాయాది దేశమైన పాక్ విషయంలో కానీ, మన కశ్మీర్ విషయంలో కానీ భారత్ ఏనాడూ మూడోదేశం జోక్యాన్ని అనుమతించలేదు. అయితే, ఈ విషయంలో మోదీని వాణిజ్యం సాకుగా చూపి ఒప్పించానని ట్రంప్ పదేపదే చెప్పారు. అయితే, ఏ వాణిజ్య అంశం ఆపరేషన్ సిందూర్ ద్వారా పీఓకేను తిరిగి తెచ్చుకునే అవకాశానికి అడ్డంకిగా మారిందో, ఇప్పుడు ఆ వాణిజ్య ప్రయోజనం కూడా దక్కలేదు. మొన్నటి ఆగస్టు 1 నుంచి 25శాతం సుంకంతో పాటు, ఈ నెల 27 నుంచి మరో 25శాతం జరిమానాను కలిపి, మొత్తం 50శాతం సుంకాలను భారత ఉత్పత్తులపై విధిస్తున్నామన్న ట్రంప్ ప్రకటనతో మన దేశ పరిస్థితి రెంటికీ చెడిన రేవడి అయింది. కరోనా భయాలు పోయి వాణిజ్యం గాడిన పడుతున్నదనుకుంటున్న దశలో పులి మీద పుట్రలా ట్రంప్ సుంకాలు దాపురించాయి. ఒకవైపు ఐటీ కంపెనీల లే ఆఫ్‌లు, ఎంఎస్‌ఎంఈల మూసివేతలు కొనసాగుతుండగానే ఇప్పుడీ అమెరికా వాణిజ్య సుంకాల బరువుతో మనదేశంలో నిరుద్యోగ పరిస్థితి ఎంత పెరుగుతుందో అన్న ఆందోళన కలుగుతున్నది.విదేశాంగ విధానం దేశానికి పట్టుగొమ్మలా ఉండాలి. గతంలో కాంగ్రెస్ పార్టీ అలీన విధానంతో ప్రపంచంలోనే భారత్‌కు ప్రత్యేక స్థానాన్ని సంపాదించిపెట్టింది. తొలి ప్రధాని నెహ్రూ విధానంతో ప్రతీ ఒక్కరూ మన దేశాన్ని గౌరవించారు. నాటి ప్రచ్ఛన్న యుద్ధ కాలంలోనూ మన దేశం అటు సోవియట్ యూనియన్‌తో సన్నిహిత సంబంధాలను నెరుపుతూనే ఇటు అమెరికాతోనూ స్నేహ సంబంధాలను కొనసాగించింది. 1971 ఇండో%-%పాక్ యుద్ధ సమయంలోనూ అమెరికా తమ భాగస్వామి పాకిస్థాన్ కోసం మన దేశంపై ఎంత ఒత్తిడి తెచ్చినా, నాటి ప్రధాని ఇందిర ఏ మాత్రం లొంగలేదు. మరో కొత్త దేశంగా బంగ్లాదేశ్ ఆవిర్భవించేదాకా యుద్ధాన్ని విరమించేది లేదని తెగేసి చెప్పి సాధించింది. ఆ తర్వాత పోఖ్రాన్‌లో తొలి అణుపరీక్షల సమయంలోనూ అదే తెగువను అమెరికాకు చూపించింది భారత్. పీవీ నరసింహారావు హయాంలో ఆర్థిక సంస్కరణలు ప్రారంభమయ్యాక అమెరికా%-%రష్యాలతో పాటు ప్రపంచ దేశాలతో మన సంబంధాలు మరింత బలోపేతం అయ్యాయి. అణు పరీక్షలు వద్దని ఆంక్షలు విధించిన అదే అమెరికా 2008లో మన్మోహన్ సింగ్ హయాంలో మనతో అణు ఒప్పందాలు చేసుకున్నది. కాంగ్రెస్ ప్రభుత్వాలు విదేశాంగ విధానంలో అనుసరించిన అత్యద్భుత విధానాలు మనకు అందించిన గొప్ప విజయాలు ఇవి. కానీ గత పదకొండేళ్లుగా బీజేపీ హయాంలోని కేంద్ర ప్రభుత్వం ఈ విషయంలో కొంత గందరగోళంతో వ్యవహరించింది. ఒక దేశాధినేతగా మరో దేశం అంతర్గత ఎన్నికల అంశాల్లో జోక్యం చేసుకోవడం అవసరం లేనిది. కానీ 2019లో అమెరికాలోని హ్యూస్టన్‌లో 'హౌడీ మోడీ' పేరుతో ఏకంగా అగ్రరాజ్య ఎన్నికల్లో ట్రంప్‌కు, ఒక రాజకీయ పార్టీకి అనుకూలంగా మోదీ ర్యాలీతో ప్రచారం నిర్వహించారు. 2020లో గుజరాత్‌లో 'నమస్తే ట్రంప్' పేర ఆయనతో ర్యాలీ చేయించారు. ఇవి వ్యక్తిగత ప్రతిష్ఠకు, తమ పార్టీ బలోపేతానికి పనికొచ్చాయి కానీ, దేశ ప్రయోజనాలకు కాదన్న సత్యం ఇప్పుడు వారికి బోధపడుతున్నది. మరోవైపు బంగ్లాదేశ్, చివరికి శ్రీలంక, మాల్దీవులు సైతం భారత్‌తో వైరి భావనలో ఉన్నాయి.ఒకవైపు 'మేకిన్ ఇండియా' అనే నినాదాన్ని ఎత్తుకొని, మరోవైపు మార్కెట్లను మన వస్తువులకు మూసేసే విధంగా విదేశాంగ విధానాలు ఉంటే నష్టపోయేది మన ప్రజలే. ఇప్పటికే జీఎస్టీ వసూలుతో కుదేలయిన భారత వస్త్ర పరిశ్రమ ఇప్పుడు అమెరికా సుంకాల పరిధిలోకి రావడంతో పూర్తిగా దిక్కుతోచని స్థితిలో ఉంది. ఆక్వా రైతులు అల్లల్లాడుతున్నారు. మరోవైపు రష్యా చమురు ద్వారా దక్కుతున్న ప్రయోజనం వినియోగదారుడికి చేరడమే లేదు. బ్యారెల్ ముడి చమురు 150 డాలర్లు ఉన్నప్పుడే యూపీఏ ప్రభుత్వం రూ.60కి లీటరు పెట్రోలు అందించింది. ఇప్పుడు 80డాలర్లకు దొరుకుతున్నా రూ.110కి పెట్రోలు కొంటున్నారు సామాన్యులు. మరోవైపు ఈ లాభాలు అంబానీ, అదానీల రిఫైనరీల కోసమే అనే వార్తల్నీ మనం చూస్తున్నాం. ఇదే నిజమైతే అటు విదేశాంగ విధానంలో విఫలమై, ఇటు ఆప్త మిత్రులైన గుజరాతీ వ్యాపారుల కోసం దేశాన్నే తాకట్టు పెట్టే స్థితికి వెళ్లడం మోదీ నియంతృత్వ, అసమర్థ పోకడలకు తార్కాణం.అమెరికా సుంకాల యుద్ధం నుంచైనా మోదీ, ఆయన ప్రభుత్వం తీరు మార్చుకోవాలి. ప్రపంచంలో మూడో అతిపెద్ద ఎకానమీగా మారబోతున్నాం అన్న పేరుతో ప్రజల కష్టాన్ని దొంగిలించడం కన్నా మన ఎగుమతుల కోసం ప్రపంచవ్యాప్తంగా ఇతర మార్కెట్లను సృష్టించి ఆ మార్పులో నిజమైన భాగస్వామ్యాన్ని పొందాలి. విదేశాంగ విధానమంటే వ్యక్తిగత ఇమేజ్ బిల్డ్ చేసుకున్నంత ఈజీ కాదని తెలుసుకోవాలి.

# సిరిసిల్లలో వరద బీభత్సం హెలికాప్టర్లతో ఐదుగురిని కాపాడిన ఆర్మీ



**మొదటిపేజీ తరువాయి –** విషయం తెలుసుకున్న కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వెంటనే స్పందించారు. ఆయన రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో మాట్లాడి, బాధితులను కాపాడేందుకు తక్షణమే హెలికాప్టర్లను పంపాలని విజ్ఞప్తి చేశారు. బండి సంజయ్ అభ్యర్థనపై రాజ్‌నాథ్ సింగ్ వెంటనే స్పందించి, సహాయక చర్యల కోసం రెండు హెలికాప్టర్లను పంపాలని రక్షణ శాఖ అధికారులను ఆదేశించారు.హెలికాప్టర్లు ఘటనా స్థలానికి చేరుకోవడానికి ముందు, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బి. గీతే ఆధ్వర్యంలో అధికారులు డ్రోన్ల సహాయంతో బాధితులకు ఆహార పొట్లాలు, నిత్యావసరాలను అందించారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ బుధవారం బాధితులతో ఫోన్‌లో మాట్లాడి, వారిని సురక్షితంగా బయటకు తీసుకొస్తామని ధైర్యం చెప్పారు.సహాయక చర్యల సమన్వయంపై ఐఏఎఫ్ ఎయిర్ కమోడోర్ వి.ఎస్. సైనీ, గ్రూప్ కెప్టెన్ చటోపాధ్యాయలతో బండి సంజయ్ సమీక్షించారు. భారీ వర్షాల కారణంగా హెలికాప్టర్ల రాక ఆలస్యమైందని, నాందేడ్, బీదర్ వంటి ప్రత్యామ్నాయ కేంద్రాల నుంచి వాటిని తరలించేందుకు ప్రయత్నిస్తున్నామని వారు వివరించారు. సహాయక చర్యలు పూర్తయినప్పటికీ, అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు ఆ రెండు హెలికాప్టర్లు సిరిసిల్లలోనే ఉంటాయని మంత్రి తెలిపారు. తక్షణమే స్పందించి సహాయం అందించిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రతి కుటుంబానికీ ఆధార్ తరహాలో 'ఫ్యామిలీ కార్డు'



**మొదటిపేజీ తరువాయి –** వ్యవస్థను సిద్ధం చేయాలని ప్రతి కుటుంబానికి ఇచ్చే ఫ్యామిలీ కార్డులో ప్రభుత్వం ఇచ్చే పథకాల వివరాలను పొందుపరచాలని సూచించారు. ఆధార్ తరహాలో ఫ్యామిలీ కార్డును ఉపయోగించుకోవాలని, కార్డులోని వివరాలను ఎప్పటికప్పుడు అప్?డేట్ చేసుకుంటూ ఉండాలని చెప్పారు. ప్రభుత్వ పథకాల కోసం కుటుంబాలు విడిపోయే పరిస్థితి రాకూడదని అందరికీ లబ్ధి కలిగేలా అవసరమైతే స్కీమ్?లను రీ-డిజైన్ చేసే అంశాన్నీ పరిశీలిద్దామని అధికారులకు సీఎం చంద్రబాబు తెలిపారు.రైతుల వద్దే ఉల్లిని కొనుగోలు చేయాలి: రైతుల నుంచి ఉల్లి కొనుగోళ్లపైనా సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రాజశేఖర్, మార్కెటింగ్ విభాగం అధికారులు హాజరయ్యారు. రైతుల వద్ద క్వింటాకు రూ. 1200 చొప్పున ఉల్లిని కొనుగోలు చేయాలని సీఎం ఆదేశించారు. ఉల్లి పంటను తక్షణమే కొనుగోలు చేసి నిల్వ చేయాలని, అలానే కమ్యూనిటీ హాళ్లను అద్దెకు తీసుకుని ఆరబెట్టాలని స్పష్టం చేశారు. రేటు వచ్చే వరకూ కమ్యూనిటి హాళ్లల్లో నిల్వ చేసుకునేందుకు రైతులకు అవకాశం కల్పించాలని సూచించారు.వచ్చే 10 రోజుల్లో 5000 మెట్రిక్ టన్నుల ఉల్లి పంట వస్తుందని అధికారులు సీఎంకు వివరించారు. కొనుగోలు చేసి ఆరబెట్టిన ఉల్లిని రైతు బజార్లల్లో విక్రయించేలా చర్యలు చేప ట్టాలని సీఎం ఆదేశించారు. తక్షణం ఉల్లిని కొనుగోలు చేసి రైతులకు నష్టం రాకుండా చూడాలని స్పష్టం చేశారు. అన్ని పంటల ధరల స్థిరీకరణ కోసం వేర్ హౌసింగ్ సదుపాయం కల్పించాలని, అలానే రైతు బజార్ల సంఖ్యను పెంచటంతో పాటు ఆధునీకరణకు చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు అధికారులకు సూచించారు.

# తక్షణమే అన్ని జిల్లాల్లో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేయండి



బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. సహాయక చర్యలపై దృష్టి సారించిన మంత్రులు... అధికార యంత్రాంగానికి కీలక ఆదేశాలు జారీ చేస్తున్నారు.వర్షాల పరిస్థితిపై హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. పలు జిల్లాల కలెక్టర్లతో ఆమె ఫోన్‌లో మాట్లాడి, క్షేత్రస్థాయిలో పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. తక్షణమే అన్ని జిల్లాల్లో కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా కృష్ణా నది పరీవాహక ప్రాంతాలు, ఇతర లోతట్టు ప్రాంతాల ప్రజలను నిరంతరం అప్రమత్తం చేయాలని స్పష్టం చేశారు. అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంటూ పరిస్థితిని పర్యవేక్షించాలని సూచించారు. అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ బృందాలను సిద్ధంగా ఉంచాలని తెలిపారు. ప్రమాదకరంగా ఉన్న హోర్డింగులను, రహదారులపై కూలిన చెట్లను వెంటనే తొలగించాలని మంత్రి ఆదేశించారు.మరోవైపు, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తన శాఖ అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. వర్షాల కారణంగా విద్యుత్ సరఫరాలో ఎదురవుతున్న సమస్యలపై ఆరా తీశారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని రకాల ముందస్తు చర్యలు చేపట్టాలని ఆయన అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఉత్తరాంధ్రలో నీటి ప్రవాహం ఎక్కువగా ఉన్న కొన్ని ప్రాంతాల్లో భద్రతా కారణాల దృష్ట్యా విద్యుత్ సరఫరా నిలిపివేసినట్లు అధికారులు మంత్రికి వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా ఒకటి రెండు చోట్ల మినహా పెద్దగా సమస్యలు తలెత్తలేదని తెలిపారు. విద్యుత్ ప్రమాదాలు జరగకుండా ప్రజలను అప్రమత్తం చేయాలని గొట్టిపాటి సూచించారు. వినాయక విగ్రహాల నిమజ్జన ఊరేగింపుల సమయంలో విద్యుత్ తీగల పట్ల సిబ్బంది జాగ్రత్తగా వ్యవహరించేలా చర్యలు తీసుకోవాలని కూడా ఆయన ఆదేశించారు.

# ప్రకాశం బ్యారేజ్‌కు మొదటి ప్రమాద హెచ్చరిక

**మొదటిపేజీ తరువాయి –**

ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా కృష్ణా నదిలో వరద ప్రవాహం తీవ్రమవుతోంది. ఈ నేపథ్యంలో విజయవాడలోని ప్రకాశం బ్యారేజ్‌కు మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ, ప్రస్తుతం బ్యారేజ్‌లోకి 4,05,790 క్యూసెక్కుల నీరు వచ్చిందని తెలిపారు. ఈ వరద నీటిని నియంత్రించేందుకు ప్రకాశం బ్యారేజ్‌లోని 66 గేట్లను ఎత్తి నీటిని విడుదల చేసినట్లు తెలిపారు.

**ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**

లోతట్టు ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరిస్తున్నారు. జాగ్రత్త చర్యల్లో భాగంగా ఎన్టీఆర్ జిల్లాలో 33 పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అవసరమైతే ప్రజలు ఈ కేంద్రాలకు తరలిపోవాలని సూచించారు.కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ, కొండ ప్రాంతాల్లో నివసించే ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలి అని పేర్కొన్నారు. కొండచరియలు విరిగిపడే ప్రమాదం ఉన్న ఇళ్లను గుర్తించామని, సచివాలయ సిబ్బంది ఇంటికి వచ్చి సమాచారం ఇచ్చిన వెంటనే పునరావాస కేంద్రాలకు వెళ్లడం మంచిదని సూచించారు.

**ప్రమాదం లేదు**

తిరువూరులో 30 నుండి 40 సెం.మీ. వర్షపాతం నమోదైనప్పటికీ, ఆ నీరు బుడమేరికి చేరినా అక్కడ ఎటువంటి ఇబ్బందులు లేవని అధికారులు తెలిపారు. ఉరుములు మెరుపులతో కూడిన వాతావరణం ఉన్నప్పుడు బయటకు వెళ్లొద్దని సూచించారు. అధికారుల సూచనలను తప్పనిసరిగా పాటించాలని కలెక్టర్ లక్ష్మీశ కోరారు. అప్రమత్తతతోనే ప్రాణాలు కాపాడుకోగలుగుతామని వివరించారు.

**కంట్రోల్ రూమ్ ఏర్పాటు**

ఎన్టీఆర్ కలెక్టరేట్‌లో ప్రత్యేక కంట్రోల్ కమాండ్ సెంటర్ ఏర్పాటు చేశారు. ఈ కంట్రోల్ రూమ్ ద్వారా వరద పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేస్తున్నారు.

# ప్రధాని మోదీ తల్లిపై అనుచిత వ్యాఖ్యలకు రాహుల్ క్షమాపణలు చెప్పాల్సిందే

**మొదటిపేజీ తరువాయి –** తీవ్ర నిరాశకు నిదర్శనం. ప్రజల నుంచి నిరంతర ఆశీర్వాదం, మద్దతు లభించకపోవడం వల్ల కలిగే నిరాశ ఆ నాయకుల ప్రవర్తనలో స్పష్టంగా కనిపిస్తోంది. బిహార్ ప్రజలు అన్ని గమనిస్తున్నారు. దీనికి తమ ఓటు శక్తితో సమాధానం చెబుతారు' అని ప్రధాన్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

'బిహార్ ప్రజలు ఎప్పటికీ క్షమించరు'

రాహుల్ గాంధీ మీరు వేదికపై నుంచి ప్రధాని మోదీపై ఉపయోగించిన భాష, చేసిన వ్యాఖ్యలు పూర్తిగా సహించలేనివని బీజేపీ అధికార ప్రతినిధి నీరజ్ కుమార్ అన్నారు. దీనికి మీరు దేశానికి క్షమాపణ చెప్పాలి. అలాగే బిహార్ ప్రజలు మిమ్మల్ని ఎప్పటికీ క్షమించరు. ఒక పేదవాడి కుమారుడు, ఓబీసీ వర్గానికి చెందిన వ్యక్తి ప్రధాన మంత్రి అయ్యారు. ఈ వాస్తవాన్ని మీరు సహించలేకపోతున్నారు. ఇలాంటి అసూయతో మీరు మీకే నష్టం చేసుకుంటారు' అని అన్నారు.

'ఆ వ్యాఖ్యలు దేశానికే సిగ్గుచేటు'

దీనికి కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ, ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్ బాధ్యులని సీనియర్ బీజేపీ నేత లోక్‌సభ సభ్యుడు రవి శంకర్ ప్రసాద్ అన్నారు. ఇది కేవలం ప్రధానమంత్రికే కాకుండా భారతీయ సంస్కృతి, విలువలకు కూడా సిగ్గుచేటు అని ఎక్స్‌లో పోస్ట్ చేశారు. మోదీ తల్లి ఆయనకు దేశభక్తి, సేవాస్ఫూర్తి విలువలను నేర్పించారు. అదే ఆయనను దేశ అభివృద్ధికి అంకితభావంతో పనిచేయడంలో మార్గనిర్దేశం చేశాయి. రాహుల్ గాంధీ, తేజస్వీ యాదవ్ చేసిన ఈ వ్యాఖ్యలకు బిహార్ ప్రజలు కచ్చితంగా సమాధానం ఇస్తారు' అని అన్నారు.

**అసలేం జరిగిందంటే**

దర్భంగా జిల్లాలో జరిగిన యాత్ర సందర్భంగా చేసిన వ్యాఖ్యల వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ వీడియోలో మోదీపై అసభ్య పదజాలం ఉపయోగించినట్లు బీజేపీ ఆరోపిస్తోంది. అయితే ఆ వ్యాఖ్యలు చేసిన సమయంలో ఆ వేదికపై రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీ, తేజస్వీ యాదవ్ పోస్టర్లు ఉన్నప్పటికీ, వారు ఆ సమయంలో వేదికపై లేరు. కానీ ఆ సమయంలోనే స్థానిక కాంగ్రెస్ నాయకుడు నౌషాద్ పేరును కార్యకర్తలు నినాదాలు చేశారు.అయితే దీనిపై ఓ వార్త సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో తను ముజఫర్?పూర్ ర్యాలీకి రాహుల్ గాంధీతో కలిసి 15-20 నిమిషాల ముందే వెళ్లిపోయానని నౌషాద్ తెలిపారు. 'నేను దిల్లీ ఎన్నికల్లో రెండుసార్లు పోటీ చేశా. 20 ఏళ్లుగా పార్టీ కార్యకర్తగా ఉన్నాను. మేం అలాంటి పని చేయం. అయినప్పటికీ ఈ కార్యక్రమం మేమే నిర్వహించినందున

# చైనా పర్యటనకు ప్రధాని మోదీ



**మొదటిపేజీ తరువాయి –** ప్రధాని మోదీ నేరుగా చైనాకు వెళ్లనున్నారు. అధ్యక్షుడు జీ జిన్‌పింగ్ ప్రత్యేక ఆహ్వానం మేరకు మోదీ ఈ సదస్సుకు హాజరవుతున్నారు. గత నాలుగేళ్లుగా వాస్తవాధీన రేఖ (ఎల్ఏసీ) వెంబడి నెలకొన్న ప్రతిష్టంభనకు తెరదించుతూ, పెట్రోలింగ్ నిర్వహించడంపై ఇరు దేశాలు ఇటీవలే ఒక ఒప్పందానికి వచ్చిన విషయం తెలిసిందే. ఈ సానుకూల వాతావరణంలో ఈ పర్యటన జరగనుండటం ప్రాధాన్యతను సంతరించుకుంది. గతేడాది రష్యాలోని కజాన్‌లో జరిగిన బ్రిక్స్ సదస్సులో కూడా ఇరువురు నేతలు సమావేశమయ్యారు.ఈ నెల 19న చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీ ఢిల్లీలో ప్రధాని మోదీతో భేటీ అయి, ఎస్సీఓ సదస్సుకు రావాల్సిందిగా జిన్‌పింగ్ పంపిన ఆహ్వాన పత్రాన్ని స్వయంగా అందజేశారు. ఈ సమావేశం అనంతరం ప్రధాని మోదీ స్పందిస్తూ, "గతేడాది కజాన్‌లో అధ్యక్షుడు జీ జిన్‌పింగ్ తో భేటీ అయినప్పటి నుంచి ఇరు దేశాల ప్రయోజనాలకు, సున్నితత్వాలకు పరస్పరం గౌరవం ఇచ్చుకుంటూ సంబంధాలు స్థిరంగా ముందుకు సాగుతున్నాయి. టియాంజిన్‌లో జరగబోయే సమావేశం కోసం ఎదురుచూస్తున్నాను" అని 'ఎక్స్' (ట్విట్టర్) లో పోస్ట్ చేశారు.ప్రధాని మోదీ పర్యటన ఇరు దేశాల సంబంధాల మెరుగుదలకు, అభివృద్ధికి కొత్త ఊపునిస్తుందని భారత్‌లో చైనా రాయబారి జు ఫెయిహాంగ్ ఈ నెల 21న ఢిల్లీలో జరిగిన ఒక కార్యక్రమంలో వ్యాఖ్యా నించారు. ఈ పర్యటనను విజయవంతం చేయడానికి ఇరు దేశాల బృందాలు తీవ్రంగా కృషి చేస్తున్నాయని ఆయన తెలిపారు. సరిహద్దుల్లో శాంతి, ప్రశాం తతను కాపాడటం అత్యంత ముఖ్యమని, సరిహద్దు సమస్యకు న్యాయబద్ధమైన, పరస్పరం ఆమోదయోగ్యమైన పరిష్కారానికి భారత్ కట్టుబడి ఉందని ప్రధాని మోదీ స్పష్టం చేసినట్లు పీఎంఓ ఒక ప్రకటనలో పేర్కొంది.

# కూలిన ప్రాజెక్టు, నిలబడిన ప్రాజెక్టుకు మధ్య తేడా ఉంది



**మొదటిపేజీ తరువాయి –** స్వాతి ముత్యం, మరొకరు ఆణిముత్యం : మేడిగడ్డ పనికిరాకుండా పోయిందని, రిపేరు చేయకుండా అన్నారం, సుందిళ్లలో నీరు నిల్వ చేయొచ్చు కదా అని మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నకు సీఎం రేవంత్ రెడ్డి సమాధానమిచ్చారు. అతి తెలివితేటలతో మామ, అల్లుడు ఒకరు స్వాతి ముత్యం, మరొకరు ఆణిముత్యం అనుకుంటారని రేవంత్ రెడ్డి ఎద్దేవా చేశారు. మేడారం, అన్నారం, సుందిళ్ల మూడు బ్యారేజీలు ఒకే రకమైన సాంకేతిక నైపుణ్యంతో నిర్మించారని చెప్పారు. మేడిగడ్డ నుంచి నీటిని ఎత్తి అన్నారంలో పోయాలి అని, అక్కడి నుంచి సుందిళ్ల, శ్రీపాద ఎల్లంపల్లిలో పోయాలన్నారు. 3 బ్యారేజీల డిజైన్‌లో, నిర్మాణంలో, నిర్వహణలో లోపం ఉందని ఆయన వివరించారు. ఏదైనా ప్రమాదం జరిగేతే గ్రామాలకు గ్రామాలు తుడిచిపెట్టుకుపోతాయని అన్నారు. వరద పరిస్థితిపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్న సీఎం పలు సూచనలు చేశారు. మూడు బ్యారేజీల్లో నీటినిల్వ, ఎత్తిపోతలు క్షేమం కాదని ఎన్డీఎస్?ఏ(నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ)చెప్పిందన్నారు. నీరు నిల్వచేశాక మొత్తం కూలిపోతే గ్రామాలు కొట్టుకుపోతాయని రేవంత్ వెల్లడించారు."గోదావరి జలాల విషయంలో శ్రీపాద ఎల్లంపల్లి గుండెకాయ, జంక్షన్ లాంటిది. ఎటువైపు నీళ్లు కదిలించాలన్నా, పంపు చేయాలన్నా ఇదే కీలకం. సాంకేతికంగా ఎట్లా సలహా తీసుకోవాలి, ఎట్లా పూర్తి చేయాలనే దాని ప్రకారం ప్రభుత్వం పనిచేస్తుంది. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ప్రాజెక్టులను ఒకేరకమైన సాంకేతిక నైపుణ్యంతో కట్టారు. అన్నింటికి ఒకే రకమైన సమస్య ఉంది. ఎవరో కోరుకున్నారని ఎత్తిపోస్తే చాలా గ్రామాలు తుడిచిపెట్టుకుపోతాయి. మేం 80వేల పుస్తకాలను చదవలేదు. అన్ని పుస్తకాలు చదివిన మేధావిని సలహా అడుగుతున్నాం ఏం చేద్దామని.

# వరద ప్రభావిత ప్రాంతాల్లో ముఖ్యమంత్రి ఏరియల్ సర్వే



**మొదటిపేజీ తరువాయి –** ఏరియల్ సర్వే ద్వారా సీఎం రేవంత్ రెడ్డి వీటిని పరిశీలించారు. అనంతరం కామారెడ్డిలో అధికారులతో వరద పరిస్థితులపై సమీక్ష సమావేశం నిర్వహించారు.

# రేవంత్ రూపంలో ఉన్న వినాయక విగ్రహాన్ని తొలగించాలని రాజాసింగ్ డిమాండ్



**మొదటిపేజీ తరువాయి –** వేడుకల సందర్భంగా గోషామహల్ నియోజకవర్గంలోని అఘాపురాలో తెలంగాణ ఫిషరీస్ కమిటీ ఛైర్మన్ మెట్టు సాయి కుమార్ ఆధ్వర్యంలో ఒక విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఈ విగ్రహాన్ని సీఎం రేవంత్ రెడ్డిని పోలినట్లుగా రూపొందించారు. ఈ విషయం తెలుసుకున్న రాజాసింగ్ తీవ్రంగా స్పందించారు."సీఎం రేవంత్ రెడ్డి దేవుడు కాదు, ఆయన రూపంలో విగ్రహం పెట్టడం సరికాదు" అని రాజాసింగ్ వ్యాఖ్యానించారు. ఈ విగ్రహాన్ని, మండపాన్ని వెంటనే తొలగించేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆయన హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌కు లేఖ రాశారు. ముఖ్యమంత్రిపై గౌరవంతోనే విగ్రహం పెట్టి ఉండవచ్చని, కానీ ఇలాంటి చర్యలు హిందూ సమాజం మనోభావాలను దెబ్బతీస్తాయని తన లేఖలో పేర్కొన్నారు. మత విశ్వాసాలను ప్రతి ఒక్కరూ గౌరవించాలని ఆయన సూచించారు.

# సంపాదకీయం

## అబద్ధమే ట్రంప్ ఆయుధం

నికోలో మాకియవెల్లి (1469%-%1527), పాలకుడు కానప్పటికీ, తన 'ది ప్రిన్స్' పుస్తకంలో పాలకులు రాజ్య స్థిరత్వం కోసం వ్యూహాత్మకంగా మోసం చేయవచ్చునని సలహా ఇచ్చాడు. క్లియోపాత్రా మోసపూరిత దౌత్యంలో ప్రసిద్ధి చెందింది. నీరో చక్రవర్తి అధికారాన్ని నిలబెట్టుకోవడానికి, ప్రత్యర్థులను తొలగించడానికి అబద్ధాలను ఉపయోగించాడు. ఇంగ్లాండ్‌కు చెందిన మొదటి ఎలిజబెత్ రాణి దౌత్యంలో వ్యూహాత్మక మోసం వాడటంలో పేరు పొందింది. సోవియట్ నాయకుడు స్టాలిన్ అధికారాన్ని నిలబెట్టుకోవడానికి తప్పుడు ప్రచారాన్ని, సమాచారాన్ని ఉపయోగించాడు. ఇలా చరిత్రలో చాలా మంది పాలకులు రాజకీయ లక్ష్యాలను సాధించడానికి మోసపూరితంగా ప్రవర్తించారని చరిత్రకారులు రికార్డు చేశారు. ఈ క్రమంలోకి చక్కగా ఒదిగిపోయే నాయకుడు, వీరికి వర్తమానంలో వారసుడు ప్రస్తుత అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్. అమెరికా రాజకీయ చరిత్రలోనే అతి ఎక్కువ తప్పుదారి పట్టించే ప్రకటనలు చేసిన నాయకుడిగా ట్రంప్‌ను పత్రికలు, పరిశోధకులు గుర్తించారు. ట్రంప్ తన అధ్యక్ష పదవీకాలంలో 30,573 తప్పుదారి పట్టించే వాదనలు చేశారని వాషింగ్టన్ పోస్ట్ పత్రిక నమోదు చేసింది. అంటే రోజుకి సగటున 21 కంటే ఎక్కువ తప్పుడు వ్యాఖ్యలు అన్నమాట. సీఎన్ఎన్ రికార్డుల ప్రకారం ట్రంప్ ఒక్క ఇంటర్వ్యూలోనే 32 తప్పుడు వాదనలు, ఒక ప్రసంగంలోనే 18 తప్పుడు వాదనలు చేసిన సందర్భాలు ఉన్నాయి. ఆయన తప్పుడు వ్యాఖ్యలు ప్రధానంగా ఆర్థిక పరిస్థితులు, ఉద్యోగాల పెరుగుదల, తయారీ రంగం విస్తరణ వంటి విషయాలలో కనిపించాయి.

ఉదాహరణకు, చైనాపై విధించిన సుంకాలను "చైనా చెల్లిస్తోంది" అని మళ్ళీ మళ్ళీ చెబుతూ వచ్చాడు. కానీ వాస్తవానికి ఆ భారాన్ని అమెరికా దిగుమతిదారులే మోశారని అధ్యయనాలు నిరూపించాయి. అలాగే, తయారీ రంగంలో రికార్డు స్థాయిలో వృద్ధి జరిగిందని, కోట్ల ఉద్యోగాలు సృష్టించానని చెప్పినా, గణాంకాలు దీనికి విరుద్ధం. కరోనా సమయంలో కూడా ట్రంప్ తప్పుడు వ్యాఖ్యాల ప్రభావం తీవ్రంగా కనిపించింది. కోవిడ్ తీవ్రతను తక్కువ చేసి చూపుతూ, దానిని సాదాసీదా ఫ్లూతో పోల్చాడు. మరణాల శాతం తక్కువగా ఉందని చెప్పాడు. 2020 ఎన్నికల ఫలితాలపై ఆయన చేసిన తప్పుడు ఆరోపణలు అమెరికాలో విస్తృతమైన అపోహలను సృష్టించాయి. ఎన్నికల్లో మోసం జరిగిందని మళ్ళీ మళ్ళీ చెబుతూ వచ్చినా%-% అన్ని చట్టపరమైన పరిశీలనలు, కోర్టు తీర్పులు ఆ ఆరోపణలను ఖండించాయి. వలసదారులు, నేరాల గణాంకాల గురించి కూడా ఆయన అనేక వ్యాఖ్యలు వాస్తవానికి విరుద్ధంగా, రెచ్చగొట్టే విధంగా ఉన్నాయి. ప్రభుత్వ సంస్థల నమ్మకాన్ని దెబ్బతీయడంలో కూడా ట్రంప్ పద్ధతి ప్రత్యేకం. తన వాదనలకు విరుద్ధంగా గణాంకాలు చెప్పిన ఫెడరల్ అధికారులను విమర్శించడం, లేదా తొలగించడం, తనకు ప్రతికూలమైన డేటాను "నకిలీ" అని పిలవడం చేశారు. పరిశీలకులు దీన్ని "ఫైర్‌హౌసింగ్" అంటున్నారు. అంటే తప్పుదారి పట్టించే సమాచారాన్ని పెద్ద ఎత్తున, వేగంగా, నిరంతరాయంగా వెల్లువెత్తించి, ప్రజల విమర్శనాత్మక ఆలోచనను చంపివేయడం. దీనివల్ల వాస్తవం ఏమిటో నిర్ధారించడం కష్టమవుతుంది. ఈ శైలి ఇప్పుడు ట్రంప్ రెండవసారి అధ్యక్షుడైన తరువాత మరింత తీవ్రస్థాయిలో నడుస్తోంది. ఆర్థిక వ్యవస్థ, ఔషధ ధరలు, రాజకీయ విజయాలు వంటి అనేక అంశాల్లో తప్పు అని తేలిన వాదనలనే ఆయన తిరిగి తిరిగి చెబుతున్నాడు. ఈ తప్పుడు వ్యాఖ్యలు మీడియా, ప్రభుత్వ సంస్థలు, ప్రజాస్వామ్య వ్యవస్థలపై నమ్మకాన్ని క్రమంగా దెబ్బతీసి, అమెరికా రాజకీయ సంభాషణనే మౌలికంగా మార్చేశాయి. వర్తమాన కాలాన్ని సత్యానంతర కాలం అంటున్నారు. ఇందులో వాస్తవాల కంటే భావోద్వేగాలు, వ్యక్తిగత నమ్మకాలు ఎక్కువగా ప్రజాభిప్రాయాన్ని ప్రభావితం చేస్తాయి. ఈ పరిస్థితిలో, స్పష్టమైన సాక్ష్యాలు ఉన్నా కూడా, తమ భావాలకు లేదా అభిప్రాయాలకు అనుగుణంగా ఉన్న విషయాలనే ప్రజలు ఎక్కువగా నమ్ముతారు. పక్షపాతపూరిత వార్తా మాధ్యమాల ద్వారా తప్పుడు సమాచారం మరింత విస్తరిస్తుంది. ఈ మధ్యకాలంలో సత్యానంతరత గురించి అనేక పుస్తకాలు, అధ్యయనాలు వచ్చాయి. అన్నీ కూడా ట్రంప్‌నే ఉదాహరణగా చూపించటం గమనార్హం. ట్రంప్ చెప్పిన, చెపుతున్న అబద్ధాలకు అంతులేదు. గాజా గురించి మాట్లాడుతూ "నేను అక్కడికి వెళ్లాను, అది చాలా సంక్లిష్ట ప్రదేశం" అన్నాడు. అయితే, ఆయన గాజాకు ఎప్పుడూ వెళ్లినట్టు ఎలాంటి ఆధారాలూ లేవు. ఏ రికార్డులూ ట్రంప్ గాజా ప్రయాణాన్ని నిర్ధారించలేదు. ఎందుకంటే అసలు అలాంటి ప్రయాణం జరగనేలేదు. సీఎన్ఎన్ లాంటి వార్తా సంస్థలు దాన్ని తప్పుడు ప్రచారంగా కొట్టివేశాయి. అలాగే, "హమాస్ దాడులు అమెరికా పన్ను చెల్లింపుదారుల డబ్బుతో జరిగాయి" అనీ, "బైడెన్ ప్రభుత్వమే ఇందుకు కారణం" అనీ ట్రంప్ అన్నాడు. ఈ వాదన పూర్తిగా తప్పు. ఈ నిధులు ఇరాన్‌కు మానవతా సహాయం రూపంలో (ఆహారం కోసం, మందులు కోసం) ఇచ్చినవి, సైనిక ప్రయోజనాల కోసం కాదు. గాజాకు పంపిన ఆహార సరఫరాలను హమాస్ దొంగిలించి, అమ్మేస్తోందని కూడా ట్రంప్ ఆరోపించాడు. అయితే అమెరికా ప్రభుత్వ నివేదికల్లో దీనికి ఎలాంటి ఆధారాలు లభించలేదు. గాజాలో పెద్ద సంఖ్యలో పౌరుల మరణాలకు ఇజ్రాయెల్ కారణమని ట్రంప్ అన్నట్లు ఒక వీడియో సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారమయింది. కానీ ఇది కృత్రిమ మేధ (%ూX%) ద్వారా తయారు చేసిన నకిలీ వీడియో అని తరువాత బయటపడింది. ట్రంప్ అలాంటి వ్యాఖ్య చేసిన రికార్డు ఎక్కడా లేదు. అంతకంటే ముఖ్యంగా, ఇజ్రాయెల్%-%హమాస్ కాల్పుల విరమణకు తానే ప్రధాన కారణమని ప్రచారం చేసుకున్నాడు. వాస్తవానికి కాల్పుల విరమణ చర్చలు ట్రంప్ ప్రమేయానికి ముందే ప్రారంభమయ్యాయి.

# ప్రజాస్వామ్యం ఖూనీ




పులివెందులలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయం వద్ద పార్టీ కార్యకర్తలను మెడ పట్టుకొని నెట్టివేస్తున్న పోలీసులు కళ్లు మూసుకున్న రాష్ట్ర ఎన్నికల సంఘం సాక్షిగా, రౌడీమూకల్లా చెలరేగిన పోలీసుల సాక్షిగా మంగళవారం వైఎస్సార్ జిల్లా పులివెందుల, అన్నమయ్య జిల్లా ఒంటిమిట్ట జెడ్పీటీసీ స్థానాల ఉప ఎన్నికల్లో పచ్చమందలు అక్షరాలా ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశాయి. నిజమైన ఓటర్లు పోలింగ్ కేంద్రాల సమీపానికి రాకుండా అధికార పక్షం దౌర్జన్యాలకు దిగితే.... వాటిని ఎదిరించి వచ్చినవారిని పోలీసులు తరిమికొట్టారు. ఓటు వేసేందుకు అనుమతించాలంటూ కాళ్లావేళ్లా పడినవారిని సైతం కనికరించలేదంటే... ఓటర్ల దగ్గర స్లిప్‌లు గుంజుకుని, మీ దగ్గర స్లిప్‌లు లేవుగనుక ఓటేయటం కుదరదని పోలీసులు దబాయించారంటే ఏపీలో పరిస్థితేమిటో అర్థంచేసుకోవచ్చు. ఏనాడూ సవ్యంగా అధికారంలోకి రావటం చేతగాని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ఆ రెండు స్థానాల్లో అక్షరాలా ప్రజాస్వామ్యాన్ని పా%ప్పు% క్కించారు. దీన్ని కప్పిపుచ్చ టానికి బుధవారం రెండు కేంద్రాల్లో మాత్రం రీపోలింగ్ తంతు నిర్వహించి అయిందనిపించారు. తొలినాటి ఉదంతాలే మర్నాడూ పునరావృతమయ్యాయి. స్థానికేతర టీడీపీ నాయకులు ఎక్కడికక్కడ చెలరేగిపోతుంటే చోద్యం చూసిన పోలీసులు వైఎస్సార్ కాంగ్రెస్ స్థానిక నాయకుల్ని అరెస్టులతో, గృహనిర్బంధాలతో ఎటూ కదలనివ్వలేదు. అభ్యర్థులను తిరగనివ్వలేదు. అసలు రాష్ట్ర ఎన్నికల సంఘం అక్రమంగా నాలుగు గ్రామాల పోలింగ్ కేంద్రాలను 2 నుంచి 4 కిలోమీటర్ల దూరాల్లోవున్న వేరే గ్రామాలకు తరలించటంతోనే ఈ ఉప ఎన్నికల ప్రహసనం మొదలైంది. అన్ని కిలోమీటర్ల దూరం వెళ్లి ఓటేయటం వృద్ధులకూ, అనారోగ్యం బారినపడిన వారికీ అసాధ్యమని లెక్కేసుకుని ఈ మార్పు చేశారు. మహిళలు, వృద్ధులతోసహా సాధారణ ఓటర్లంతా ఇలాంటి మాయోపాయాలను బేఖాతరు చేశారు. కానీ వారికి రక్షణగా నిలబడాల్సిన పోలీసులే వృత్తి ధర్మానికి ద్రోహం చేసుకున్నారు. నిబంధనలకు విరుద్ధంగా పోలింగ్ కేంద్రాలు మార్చటాన్ని హైకోర్టు తప్పుబట్టినా, చివరి నిమిషంలో సవరించటం అసాధ్యమని భావించింది. ఇదే అదనుగా జమ్మలమడుగు, కమలాపురం, ప్రొద్దుటూరు వంటి చోట్లనుంచి వచ్చిన రౌడీమూకలు ఎడాపెడా రిగ్గింగ్‌కు పాల్పడ్డాయి. సాక్షాత్తూ జిల్లా కలెక్టర్ పోలింగ్ కేంద్రంలో వుండగానే దొంగ ఓటర్లు బారులు తీరారంటే ఈ బరితెగింపు ఏ స్థాయిలో వున్నదో అర్థం చేసుకోవచ్చు. తెలిసో తెలియకో తమ 'ఘనత'ను చాటుకోవటానికి జిల్లా కలెక్టర్ ఈ ఫొటోలనే సామాజిక మాధ్యమాల్లో వుంచి నగుబాటుపాలై తిరిగి వాటిని తొలగించాల్సి వచ్చింది. అధికారులకు వ్యక్తిగత స్థాయిలో ఇష్టాయిష్టాలుండొచ్చు. అధికార పార్టీకి పరిచారికలుగానో, పాలేళ్లుగానో మారాలని ప్రాణం కొట్టుమిట్టాడొచ్చు. అలాంటివారు రాజీనామా చేసి పోవాలితప్ప, జనం ఎంతో కష్టపడి పన్నుల రూపంలో చెల్లించే సొమ్మును నెలనెలా జీతాలుగా తీసుకుంటూ... కుటుంబాలను పోషించుకుంటూ కాలసర్పాల మాదిరిగా అదే జనాన్ని కాటేయాలని చూడకూడదు. సిగ్గూ లజ్జా, మానాభిమానాలు వున్నవారెవరైనా ఇలాంటి హీనస్థితికి దిగజారతారా? ఓటర్లను భయభ్రాంతులకు గురిచేసి తరమటం మాత్రమే కాదు... కనీసం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పోలింగ్ ఏజెంట్లను కూడా పోలింగ్ కేంద్రాల్లోకి రానీయకుండా నిర్వహించిన ఈ ఉప ఎన్నికలు 'ప్రశాంతంగా' జరిగాయని ప్రకటించటానికి అధికార యంత్రాంగానికి ఏమాత్రం సిగ్గనిపించకపోవటం విస్మయం కలిగిస్తుంది. పులివెందుల జెడ్పీటీసీ స్థానంలో 15 పోలింగ్ కేంద్రాలు సమస్యాత్మకం అని సాక్షాత్తూ రాష్ట్ర ఎన్నికల సంఘమే ప్రకటించింది. మరి అక్కడుండే వైఎస్సార్ కాంగ్రెస్ ఏజెంట్లకు భద్రత కల్పించాల్సిన బాధ్యత లేదా? మంత్రి సమక్షంలోనే పోలింగ్ ఏజెంటును ఒక్కడిని చేసి అత్యంత దారుణంగా కొట్టారన్న సమాచారం ఆ సంఘానికి చేరిందా? అనేకచోట్ల ఏజెంట్లు లేకుండానే పోలింగ్ కొనసాగిన వైనం ఆ సంఘానికి తెలుసా? ఓటర్లెవరో, కానివారెవరో గుర్తించటానికి ఏజెంట్లుంటారు. పోలింగ్ పూర్తయ్యాక అంతా సవ్యంగా పూర్తయినట్టు వారినుంచి సంతకాలు తీసుకుంటారు. జరిగిన తంతు చూస్తుంటే ఆ సంతకాలను కూడా ఫోర్జరీ చేయదల్చుకున్నారా అనే సంశయం ఏర్పడుతోంది. పోయే కాలానికి కుక్కమూతి పిందెలని నానుడి. సాధారణ ఎన్నికలైనా, ఉప ఎన్నికలైనా అక్రమాలకు పాల్పడటం ఆదినుంచీ అలవాటైన బాబుకు 'అతని కంటె ఘనుడ'న్నట్టు పుత్రరత్నం తోడయ్యాడు. అందుకే ఈసారి బరితెగింపు అవధులు దాటిన వైనం కనబడుతోంది. ఇలాంటి దుష్టపోకడల్ని చూస్తూ వూరుకుంటే ప్రజాస్వామ్యం బతికి బట్టగట్టదు. న్యాయవ్యవస్థ జోక్యం చేసుకోవాలి. ప్రహసన ప్రాయంగా మారిన ఈ ఉప ఎన్నికలను రద్దుచేయాలి. బాధ్యులైన అధికార్లను సాగనంపాలి. వైఎస్సార్ కాంగ్రెస్ డిమాండ్ చేసినట్టు కేంద్ర బలగాల ఆధ్వర్యంలో తిరిగి పోలింగ్ నిర్వహించాలి.

# పాలసీతోనే సినీ సమస్యలకు చెక్

ప్రస్తుతం తెలుగు సినిమా పరిశ్రమలో కార్మికుల సమ్మెతో పెద్ద కలకలం రేగింది. అదిప్పుడు సమస్యలు పరిష్కరించాల్సిన అవసరాల చౌరస్తాలో నిలబడింది. దాదాపు అన్ని ఫిలిం షూటింగులు నిలిచిపోయాయి. సమ్మె కొనసాగుతూనే ఉంది. మొదట ప్రభుత్వం ఉదాసీనంగా కనిపించినా సంబంధిత మంత్రి ఆధ్వర్యంలో ఒక సమావేశం ఏర్పాటు చేసి కమిటీ వేస్తున్నామని ప్రకటించారు. నిజానికి సినీ నిర్మాణం ఒక పెద్ద ఆర్థిక, వినోద రంగం. పెద్ద పరిశ్రమ. అది ఇబ్బందుల్లో ఉన్నప్పుడు ప్రభుత్వం తప్పనిసరిగా జోక్యం చేసుకుని, కార్మికులు, పరిశ్రమ ప్రయోజనాల కోసం సమస్యను పరిష్కరించాలి. ప్రస్తుత సమస్యను సమగ్రంగా పరిశీలిస్తే.. తెలుగు ఫిల్మ్ ఇండస్ట్రీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ 2025 ఆగస్టు 4న సమ్మె ప్రారంభించింది. ఈ సమ్మె ద్వారా పది వేల మందికిపైగా రోజువారీ వేతన కార్మికులు (టెక్నికల్, సపోర్ట్ స్టాఫ్ సహా) తమ వేతనాల్లో 30 శాతం పెంపు కోరుతున్నారు. అలాగే ప్రతిరోజూ వెంటనే వేతనం చెల్లించాలనే డిమాండ్ కూడా ఉంది. సమ్మె కారణంగా టాలీవుడ్‌లోని అనేక చిత్రాలు, వెబ్ సిరీస్‌లు, ప్రీ-ప్రొడక్షన్, పోస్ట్-ప్రొడక్షన్ దశల్లో ఉన్న అన్ని ప్రాజెక్టులు నిలిచిపోయాయి. అయితే, నిర్మాతలు 5 శాతం వేతన పెంపు ప్రతిపాదించగా, ఫెడరేషన్ దాన్ని తిరస్కరించింది. ఇక తెలుగు ఫిల్మ్ చాంబర్ ఆఫ్ కామర్స్ (%ఖీజజ%) తమ ప్రతిపాదనలో రోజుకు రూ.2,000 వరకు వేతనమున్నవారికి మొదటి ఏడాది 15% పెంపు, రెండు, మూడవ సంవత్సరాల్లో 5% పెంపు, రోజుకు రూ.1,000 కంటే తక్కువ పొందేవారికి మొదటి ఏడాది 20% పెంపు, రెండవ సంవత్సరంలో పెంపు లేదు, 3వ సంవత్సరంలో 5% పెంపు, రోజుకు రూ.4,000 పైగా సంపాదించేవారికి ఎటువంటి పెంపు లేదు. కానీ, కార్మికుల సమాఖ్య డిమాండ్లు ఇంకో రకంగా ఉన్నాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఏర్పాటుచేసే కమిటీ ఏ మేరకు సమస్యను పరిష్కారం వైపునకు తీసుకెళ్తుందో కొద్ది రోజుల్లో తేలిపోనున్నది. కానీ, మౌలికంగా మన సంస్కృతిలో సినిమా వినోదం మాత్రమే కాదుబీ అది ఒక శక్తివంతమైన సామాజిక, ఆర్థిక సాధనం. ఇది ప్రజల ఆలోచనలు, భావోద్వేగాలు, దృక్కోణాలను ప్రభావితం చేయగలదు. ఈ శక్తిని సరైన దిశగా మలచడానికి, చిత్ర నిర్మాణానికి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడానికి, ప్రభుత్వ మద్దతు అందించడానికి ఒక సక్రమమైన విధానం అవసరం. ఈ లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం వెంటనే తెలంగాణ రాష్ట్ర ఫిల్మ్ పాలసీని రూపొందించి అమలు చేయాలి. దానివల్ల అటు నిర్మాతలు, ఇటు పరిశ్రమలోని సాంకేతిక నిపుణులు, వివిధ రంగాల కార్మికులకు నడుమ సంఘీభావం ఉండేలా ప్రభుత్వం పనిచేయాలి. ఫిలిం పాలసీ అంటే, ప్రభుత్వం సినిమా పరిశ్రమను అభివృద్ధి చేయడానికి, ప్రోత్సహించడానికి తీసుకునే విధానాలు, నియమాలని రూపొందించడం. కేంద్రం వద్ద ఇప్పటికే ఒక పాలసీ ఉంది. కేరళ




లాంటి రాష్ట్రాల్లో ఫిలిం పాలసీ అమలు చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇటీవలే త్రివేండ్రంలో ఒక పెద్ద సమావేశం కూడా నిర్వహించారు. తెలంగాణ ఫిల్మ్ పాలసీని తీసుకొస్తే, అది ప్రధానంగా రాష్ట్రాన్ని జాతీయ, అంతర్జాతీయ స్థాయి షూటింగ్ హబ్‌గా నిలపడం కోసం కృషి చేయాలి. అంతేకాదు స్థానిక భాష, సంస్కృతి, కళారూపాలను ప్రపంచానికి పరిచయం చేయడానికి అవసరమైన ఏర్పాట్లు చేయాలి. సినీ పరిశ్రమ అభివృద్ధికి మద్దతు ఇవ్వడం లక్ష్యంగా ఉండాలి. వీటికి తోడు తెలంగాణ సినిమాను ప్రోత్సహిస్తూ అనేక కార్యక్రమాల్ని చేపట్టాలి. ముఖ్యంగా తెలంగాణ ఫిలిం అకాడమీ ఏర్పాటు, తెలంగాణ యువతకు అటు సాంకేతికంగా, ఇటు నటన, దర్శకత్వపరంగా శిక్షణ ఇవ్వడానికి ఫిలిం ఇన్‌స్టిట్యూట్ స్థాపన లాంటివి మొదలుపెట్టాలి. ఇంకా పాలసీలో ఉండాల్సిన ఇతర ముఖ్యాంశాల విషయానికి వస్తే తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్.. ప్రభుత్వం, సినిమా పరిశ్రమ మధ్య వంతెనగా పనిచేయాలి. అనుమతులు, సబ్సిడీలు, టెక్నికల్ సపోర్ట్ అందించాలి. సింగిల్-విండో సిస్టమ్ ద్వారా అన్ని అనుమతులు ఒకే వేదికపై లభించేలా చూడాలి. తెలంగాణలో నిర్మించే సినిమాలకు సబ్సిడీ పెంచి త్వరత్వరగా విడుదల చేయాలి. తెలంగాణ చారిత్రక స్మారకాలు, ప్రకృతి సౌందర్యం, ఆధునిక నగర దృశ్యాలను షూటింగ్ లొకేషన్లుగా ప్రోత్సహించాలి. ప్రభుత్వ ప్రోత్సాహకాలు ఆలస్యం లేకుండా విడుదల చేయాలి. ఇక పాలసీ మౌలిక లక్ష్యాలుగా పెట్టుబడులను ఆకర్షించడం, ఉపాధి అవకాశాలు కల్పించడం, స్థానిక కళాకారులు, సాంకేతిక నిపుణులను ప్రోత్సహించడం, తెలంగాణ సంస్కృతి, భాషను ప్రపంచానికి పరిచయం చేయడం, సినిమా ద్వారా పర్యాటకం, ఆర్థికాభివృద్ధి సాధించడం లాంటివి చేయాలి. ఇంకా సినిమా రంగం ఎదుర్కొంటున్న టికెట్ ధరలు, పైరసీ, మౌలిక వసతుల లోపాలు వంటి సమస్యలను పరిష్కరించడం లాంటి అంశాలను కూడా ఫిలిం పాలసీలో పొందుపరచాల్సి ఉంది. మరోవైపు వివిధ రాష్ట్రాల నుంచి పోటీ కూడా పెరుగుతున్నదని రాష్ట్ర ప్రభుత్వం, పరిశ్రమ గమనించాలి. కేరళ, రాజస్థాన్, హర్యానా, జమ్మూకశ్మీర్ లాంటి రాష్ట్రాలు సినీ పరిశ్రమలను సబ్సిడీలు, ప్రోత్సాహకాలతో ఆకర్షిస్తున్నాయి. తెలంగాణ కూడా అదే చేయాలి. తెలంగాణ ఫిల్మ్ పాలసీ కేవలం చిత్ర నిర్మాణ అనుమతుల పత్రంగా కాకుండా, రాష్ట్ర అభివృద్ధి, సాంస్కృతిక పరిరక్షణ, ఆర్థిక వృద్ధి కోసం సమగ్ర వ్యూహం కావాలి. సమర్థంగా అమలు చేస్తే, తెలంగాణను భారతదేశంలోనే కాకుండా ప్రపంచస్థాయి సినీ హబ్‌గా నిలబెట్టవచ్చు. అయితే సమస్య వచ్చినప్పుడు మాత్రమే ప్రభుత్వం స్పందించకుండా శాశ్వత ప్రాతిపదికన ఫిలిం పాలసీని రూపొందించడానికి కేరళలో హేమా కమిటీలాగా ఒక ప్రత్యేక కమిటీని వేసి కూలంకషంగా చర్చించి తెలంగాణ ఫిలిం పాలసీని రూపొందించి ప్రకటించాలి. కేవలం ప్రకటనకే పరిమితం కాకుండా అమలు విషయంలో చిత్తశుద్ధితో కృషి చేయాలి.

# ప్రకృతి జ్ఞానం ఎప్పుడూ గెలుస్తుంది!

మనిషి ఎప్పటికీ ప్రకృతిని మోసం చేయలేడు.. ఇదే తాత్పర్యం. ప్రకృతికి గౌరవం ఇవ్వడం ద్వారా, అది ఇచ్చిన శాంతిమయమైన ఆశ్రయంలో ఆనందించడం ద్వారా, చిత్రాల రూపంలో కనిపించే ఆమె కవిత్వాన్ని ఆస్వాదించడం ద్వారా, శాశ్వత సౌందర్యాన్ని తిలకించడం ద్వారా, స్వార్థ రహితంగా ఇచ్చే దానాలను మెచ్చుకోవడం ద్వారా, ఆమె ఔదార్యాన్ని ఆశీర్వాదంగా భావించడం ద్వారా, ఆమె పురాతనమైన మహోన్నతత్వాన్ని అంగీకరించడం ద్వారా మాత్రమే, మనిషి తన మనుష్యత్వాన్ని నిలబెట్టుకోగలడు. ఇప్పుడైతే ఏఐతో జీవనాన్ని కస్టమైజ్ చేయడం మానవుడికి కొత్త ఫ్యాషన్ అయింది. శరీర రూపాన్ని మార్చడం పిచ్చి ఫ్యాషన్ అయింది. ఏఐ దుర్వినియోగం వల్ల ఎన్నో సంఘ టనలు చూస్తున్నాం. ఓ మానవుడా జాగ్రత్త! నువ్వు జాగ్రత్తగా లేకపోతే, నువ్వే సృష్టించినది నిన్ను వెనకనుండి కత్తిపోటు కొడుతుంది. ఒకప్పుడు పది తలలు గల శక్తిమంతుడైన రావణుడు, దేవతలు, దానవులు, ఆకాశంలో ఉన్న దివ్య జీవులకే అధి పతిగా ఉన్న ఆ అసుర రాజు, ఒక పువ్వు ముక్క తక్షణమే వికసించాలని ఆజ్ఞాపించాడట. అప్పుడు లోకమంతా అతని భయంతో వణికిపోతున్నా, ఆ చిన్న పువ్వు ముక్క ఏ మాత్రం భయపడకుండా సమాధానమిచ్చిందట. 'నేను ప్రకృతి కుమార్తెను. నా సహజ పథకం ప్రకారం మాత్రమే జీవిస్తాను. సరైన సమయం వచ్చినప్పుడు నేనే వికసిస్తాను. ప్రకృతి నిబంధనలతో ఆడుకోవద్దు' అని హెచ్చరించిందట. ప్రకృతి నియమాలకు విరుద్ధంగా పోయిన ఆ గర్విష్టి రావణుడి గతి ఏమైందో మనందరికీ తెలిసిందే.. మనిషి ఎప్పటికీ ప్రకృతిని మోసం చేయలేడు. ప్రకృతికి గౌరవం ఇవ్వడం ద్వారా, అది ఇచ్చిన శాంతిమయమైన ఆశ్రయంలో ఆనందించడం ద్వారా, చిత్రాల రూపంలో కనిపించే ఆమె కవిత్వాన్ని ఆస్వాదించడం ద్వారా, శాశ్వత సౌందర్యాన్ని తిలకించడం ద్వారా, స్వార్థరహితంగా ఇచ్చే దానాలను మెచ్చుకోవడం ద్వారా, ఆమె ఔదార్యాన్ని ఆశీర్వాదంగా భావించడం ద్వారా, ఆమె పురాతనమైన



మహోన్నతత్వాన్ని అంగీకరించడం ద్వారా మాత్రమే, మనిషి తన మనుష్యత్వాన్ని నిలబెట్టుకోగలడు. మనిషి నియాన్ లైట్లు, ఎల్ఈడీ లైట్లు, ఇన్కాండెసెంట్ లైట్లు, సోడియం వేపర్ లైట్లు, మెర్క్యూరీ వేపర్ లైట్లు ఇలా ఎన్ని సృష్టించినా... ఆ 'కృత్రిమ వెలుగుతో' సూర్యుణ్ణి తప్పించ గలడా? జీవనాధారమైన సూర్య కాంతి, ఉష్ణంపై విజయ ఘోషలు వినిపించగలడా? లేదు! మనిషి సీలింగ్ ఫ్యాన్లు, పెడెస్టల్ ఫ్యాన్లు, ఎగ్జాస్ట్ ఫ్యాన్లు, పోర్టబుల్ ఫ్యాన్లు, విండో ఫ్యాన్లు, హోల్ హౌస్ ఫ్యాన్లు ఇలా ఎన్ని రకాల పంకాలు తయారు చేసినా... తన ప్రాణం నిలబెట్టే సహజ గాలికి 'వీడ్కోలు' చెప్పగలడా? లేదు!! శక్తి, తెలివి, ఆవేశం పెట్టి, మనిషి ఎన్ని రకాల సువాసనలు పెర్ఫ్యూములు, కొలోగ్న్లు, బాడీ స్ప్లాష్‌లు, బాడీ బటర్‌లు, మత్తెక్కించే సుగంధాలు సృష్టించినా, పువ్వులో సహజంగా ఉండే ఆ మధుర గంధాన్ని నింపగలడా? ఆ సువాసన పక్కన పెట్టినా, పువ్వులోని ఒక చిన్న రేకును దాని మృదుత్వం, ఆకారం యథాతథంగా సృష్టించగలడా? లేదు!! ఇప్పుడైతే ఏఐతో జీవనాన్ని కస్టమైజ్ చేయడం మానవుడికి కొత్త ఫ్యాషన్ అయింది. శరీర రూపాన్ని మార్చడం పిచ్చి ఫ్యాషన్ అయింది. ఏఐ దుర్వినియోగం వల్ల ఎన్నో సంఘటనలు చూస్తున్నాం. ఓ మానవుడా జాగ్రత్త! నువ్వు జాగ్రత్తగా లేకపోతే, నువ్వే సృష్టించినది నిన్ను వెనుక నుంచి కత్తిపోటు కొడుతుంది. నువ్వు సృష్టికర్త అవ్వగలవు.. కానీ ఎప్పటికీ దేవుడవ్వలేవు!

## ప్రముఖ వ్యాపారవేత్త వెంకట కృష్ణారావు ఆధ్వర్యంలో గణపతి పూజలు....





అక్షర విజేత కోటనందూరు: కాకినాడ జిల్లా, తుని నియోజకవర్గం, కోటనందూరు మండలం కోటనందూరు గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త వెలగా వెంకట గంగాధర రంగనాయకులు మరియు వీరి కుమారుడు వెంకట కృష్ణారావు ఆధ్వర్యంలో వీరికి సంబంధించిన శ్రీ లక్ష్మీ ప్రసన్న ఫుడ్ ప్రొడక్ట్స్ ఫ్యాక్టరీలో వినాయక చవితి సందర్భంగా ఘనముగా వరసిద్ధి వినాయకుడు పూజలు జరిగినవి. కృష్ణారావు అభిమానులు ఫ్యాక్టరీ వర్కర్లు మధ్య జరిగిన ఈ కార్యక్రమంలో వినాయకుడు భారీ విగ్రహాన్ని ప్రతిష్టించి వేద పండితుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు జరిపించారు. ఈ సందర్భంగా వెలగా వెంకట కృష్ణారావు మాట్లాడుతూ మా ఫ్యాక్టరీలో శ్రీ వరసిద్ధి వినాయకుడిని ప్రతిష్టించి ప్రత్యేక పూజలు జరిపామని, ఐదు రోజులపాటు పూజలు కొనసాగి అనంతరము నిమజ్జనం చేస్తామని ఈ సంవత్సరమే కాకుండా గత 20 సంవత్సరముల నుండి కూడా వినాయకుడిని ప్రతిష్టించి పూజలు చేస్తుంటామని తెలియజేస్తూ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, స్పీకర్ అయ్యన్నపాత్రుడు, స్థానిక ఎమ్మెల్యే యనమల దివ్య టిడిపి, పోలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు లకు ఆ వరసిద్ధి వినాయక ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు. మరియు రాష్ట్ర ప్రజలు తుని, నర్సీపట్నం నియోజకవర్గ ప్రజలు వరసిద్ధి వినాయకుడి దీవెనలతో సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. బంధువులకు మిత్రులకు శ్రేయోభిలాషులకు కూడా శుభాకాంక్షలు తెలియజేశారు.

## పేట యువత మనసు గెలుచుకున్న మండలనేని చరణ్ తేజ





అక్షర విజేత చిలకలూరిపేట : చిలకలూరిపేట పట్టణంలో యువ నాయకుడు మండలనేని చరణ్ తేజ వినాయక చవితి వేడుకల్లో భాగంగా దాదాపు 15కు పైగా గణపతి పందిళ్లను సందర్శించి య్‌ువత మనసు గెలుచుకున్నారు. యువత ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. 8వ వార్డు శ్రీ కృష్ణ యాదవ్ యూత్,26వ వార్డులోని గని ఫ్రెండ్స్ సర్కిల్, వడ్డెర సంఘం యూత్, తూర్పు కాపు యూత్, అన్నపరెడ్డి యూత్, దిబ్బి ఫ్రెండ్ సర్కిల్, రాయల్ బాయ్స్ వంటి అనేక వినాయక మండపాలను ఆయన సందర్శించారు. ప్రతి చోటా యువత ఆయనకు స్వాగతం పలికి, హారతులు ఇచ్చి, "జై గణేష్ జై జై చరణ్ తేజ అన్న" అంటూ నినాదాలు చేశారు. ముఖ్యంగా, చిన్న పిల్లలు స్వయంగా ఏర్పాటు చేసిన కొన్ని మండపాలను సందర్శించిన చరణ్ తేజ వారిని అభినందించారు. గణపతి దర్శనం చేసుకుని, పిల్లల ఉత్సాహం, కృషిని ఆయన ప్రశంసించారు. యువతతో కలిసి గణపతి ప్రార్థనలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, "వినాయక చవితి పండుగ ఐక్యత, స్నేహం, సానుభూతికి ప్రతీక. ఈ తరహా కార్యక్రమాల్లో చిన్నవారి ఉత్సాహం చూసి చాలా ఆనందంగా ఉంది" అని అన్నారు.

## అడవిలో వినాయకుడి దర్శనరూపం.. భక్తులకు ప్రత్యేక దర్శనం..

**ఖాదర్ పూర్ లో ఘణనాదుని ప్రతిష్ట, ప్రత్యేక పూజలు..**



అక్షరవిజేత,మర్రిపాడు/నెల్లూరు బ్యూరో: ఆది దేవుడు...ఘణనాదుని వినాయకచవితి సందర్భంగా మర్రిపాడు మండల పరిధిలోని ఖాదర్ పూర్ గ్రామంలో ఘణేష్ యూత్ ఆధ్వర్యంలో వినాయక చవితి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఉదయం పురోహితుడు రాజగోపాల్ చే గ్రామ నడిబొడ్డున గల శ్రీ సీతారాములు వారి దేవాలయ మండపం లో ప్రత్యేక ఘణనాదుని ప్రతిష్ట, ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఈ పూజలలో గ్రామ ప్రజలు అందరూ కలిసిగట్టుగా పాల్గొని ఉండ్రాళ్ళు,పండ్లు మరియు తినుబండారాలు నియమ నిష్టతో ఇళ్లలో చేసుకొని గణపతికి సమర్పించారు. మూడు రోజులు భక్తి శ్రద్ధలతో నిర్వహించే వినాయకచవితి వేడుకలలో గణపతి కి పలు ప్రత్యేక పూజలు అనగరంగ వైభవంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తున్న ఆచారం గా భావిస్తారు ఖాదర్ పూర్ గ్రామ ప్రజలు.

## రికార్డుస్థాయిలో ఒకేరోజు
## 100 మందికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

**పేద, మధ్యతరగతి ప్రజలకు అండగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం**

**మంత్రి ఆనం రామనారాయణరెడ్డి**




అక్షరవిజేత,నెల్లూరు బ్యూరో: నెల్లూరు సంతపేటలోని క్యాంపు కార్యాలయంలో ఆత్మకూరు నియోజకవర్గ పరిధిలోని 100 మంది బాధిత కుటుంబ లబ్ధిదారులకు సుమారు రూ. 83.34 లక్షలు విలువైన చెక్కులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ, ధర్మదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ వివిధ రకాల వ్యాధులకు వైద్యం చేయించుకుని ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉదారంగా ఆర్థిక సాయం అందించి అండగా నిలుస్తున్నారని.. ఎన్ డి ఏ ప్రభుత్వంలో ఏ ఒక్కరూ కూడా ఇబ్బందులుపడకూడదనే ఉద్దేశంతోనే 175 నియోజకవర్గాల్లో కోట్లాది రూపాయలను సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా అందిస్తున్నామని...తమ ప్రభుత్వ హయాంలో 2024 ఆగస్టు నుంచి ఇప్పటివరకు ఒక్క ఆత్మకూరు నియోజకవర్గంలో 381 కుటుంబాలకు 4.20 కోట్ల రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా సాయం చేశామని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పేర్కొన్నారు. మర్రిపాడు మండల పరిధిలోని పలువురు సహాయార్థులకు మండల కన్వీనర్ దేవరాల గంగాధర్, బీమవరం సొసైటీ చైర్మన్ యర్రమళ్ళ చిన్నారెడ్డిచేతుల మీదుగా సీ ఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బీమవరం సొసైటీ చైర్మన్ యర్రమళ్ళ చిన్నారెడ్డి మాట్లాడుతూ ఆనం సహాయ సహకారాలతో ఆత్మకూరు నియోజకవర్గం పరిధిలోని పేద ప్రజల యొక్క స్థితి ఘతులను గుర్తించిన మంత్రి ఆనం వారికి కొంత మేర ఉపశమనంగా తన వంతు సహాయంగా ముఖ్య మంత్రి తో పేద ప్రజలకు సహాయం అందించే సహుద్దేశం తో ప్రతీ పేద వారిని గుర్తించి వారికి రికార్డ్ స్థాయి లో ఒకే రోజు 100మందికి చెక్కులు పంపిణీ చేసి మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆత్మకూరు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారాని అన్నారు. ఈ కార్యక్రమం లో మండల కన్వీనర్ దేవరాల గంగాధర్, బీమవరం సొసైటీ చైర్మన్ యర్రమళ్ళ చిన్నారెడ్డి,తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పండరి పురంలో గణ నాథుని ప్రతిష్ట, ప్రత్యేక పూజలు..
## పాల్గొన్న ప్రత్తిపాటి వెంకట కుమారి



అక్షర విజేత చిలకలూరిపేట : ఆది దేవుడు...ఘణ నాథునికి ప్రత్యేక పూజలు ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీమంత్రి స్థానిక శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు గారి సతీమణి ప్రత్తిపాటి వెంకట కుమారి గారు,వినాయక చవితి సందర్భంగా పండరి పురంలో ప్రత్యేక అలంకరణతో ఏర్పాటు చేసిన మండపంలో ప్రతిష్టించిన గణనాథుని విగ్రహం వద్ద ప్రత్తిపాటి వెంకట కుమారి గారు విగ్రహ నిర్వాహకులతో కలసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం వెంకట కుమారి గారి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని పండరి పురం యూత్ సభ్యులు ఏర్పాటు చేసిన కేక్ ను కట్ చేశారు. వార్డు ప్రజలు పార్టీ నాయకులు విగ్రహ నిర్వాహకులు వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి వెంకట కుమారి గారు మాట్లాడుతూ ఏ కార్యక్రమం చేపట్టిన తొలిగా పూజలందుకునే గణ నాథుడుకి వినాయక చవితి నాడు భక్తి శ్రద్ధలతో సర్వ విఘ్నలు తొలగించే ఆది దేవుడునీ పూజించుకొని ఆ గణ నాథుని ఆశీస్సులు అందుకొని సర్వ విఘ్నలు తొలిగి ఆనందంగా ఉండాలని విఘ్నేశ్వర స్వామి వారినీ కోరుకుంటున్నానని తెలిపారు, ఈ వినాయక చవితి నీ పురస్కరించుకొని ఎంతో భక్తి శ్రద్ధలతో ప్రతి ఏటా అందరితో కలసి వినాయక చతుర్థిని ఘనంగా నిర్వహించుకోవడం అభినందనీయం అని గణ నాథుని ఆశీస్సులు చల్లని దీవెనలు మానవాళి అందరిపై ఉండాలని విఘ్నేశ్వరని వేడుకున్నారు..

# 2000సంవత్సరం లో పెంచిన విద్యుత్ ఛార్జిలకు వ్యతిరేకంగా జరిగిన ఉద్యమంలో అమరులైన అమరవీరులకు విప్లవ జోహార్లు

ప్రజా సంఘాల ఐక్య కార్యచరణ కమిటీ



అక్షర విజేత జీలుగుమిల్లి: బషీరాబాద్ విద్యుత్ అమరవీరుల త్యాగాలను ప్రజలందరూ కొనియాడాలని,ఆదానీ స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించాలని-ప్రజా సంఘాలు ఆధ్వర్యంలో ఏలూరు జిల్లా జీలుగుమిల్లి జగదంబ సెంటర్లో నిరసన. జీలుగుమిల్లి మండల కేంద్రంలో వామపక్ష ప్రజాసంఘాలు ఆధ్వర్యంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేకమైన ఆదాని స్మార్ట్ మీటర్లను బిగించవద్దు అని, పెంచిన కరెంటు చార్జీలు మరియు సర్చార్జీలను తగ్గించాలని విద్యుత్ ఉద్యమ అమరవీరుల స్ఫూర్తితో ప్రతిజ్ఞ పూనడం జరిగింది ఈ సందర్భంగా వామపక్ష పార్టీ ప్రజాసంఘాల నాయకులు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కమిటీ సభ్యులు ఈ. భూషణం సిపిఐ మండల కార్యదర్శి కారం దారయ్య, సిపిఐ ఎంఎల్ ప్రజాపందా నాయకులు కట్టం ముత్యాలరావులు మాట్లాడుతూ విద్యుత్ పోరాట అమరవీరులు కామ్రేడ్ రామకృష్ణ, విష్ణువర్ధన్ రెడ్డి, బాలస్వామి మరణించి నేటికీ 25 సంవత్సరాల అయినా సందర్భంగా వారికి నివాళులర్పిస్తూ నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగినది 2000 సంవత్సరంలో నాటిఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పెంచిన కరెంటు చార్జీలను తగ్గించాలని ఆగస్టు 28న బషీర్బాగ్ దగ్గర శాంతియుతంగా ధర్నా చేస్తున్న ప్రజలపై అప్పటి ప్రభుత్వం అత్యంత దుర్మార్గంగా లాఠీ చార్జీలు, బాష్ప వాయువులు ఉపయోగించి, తుపాకీ గుళ్ళతో కాల్పులు జరిపి ప్రజలను చంపారని ఎంతోమంది ఈ ఘటనలో గాయపడ్డారని అన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు బిగించిన స్మార్ట్ మీటర్లను బద్దలు కొట్టండి అని పిలుపునిచ్చి నేడు అధికారంలోకి రాగానే ప్రభుత్వం రాష్ట్రంలో స్మార్ట్ మీటర్లను ప్రజల అనుమతి లేకుండానే . అధికారంలోకి వచ్చి గత ప్రభుత్వ విధానాలను అమలు చేస్తుందని విమర్శించారు. అంతేకాకుండా కరెంట్ చార్జీలను, ట్రూ అప్ చార్జీలు పెంచడం అత్యంత హేయమైన చర్య అన్నారు. ఇటువంటి విధానాలను అనుసరిస్తే గత ప్రభుత్వానికి పట్టిన గతి కూటమి ప్రభుత్వానికి పడుతుందని హెచ్చరించారు. విద్యుత్ సంస్కరణలకు మరియు స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా ప్రజలు ప్రజాస్వామిక వాదులు నిరసనను తెలియజేయాలని. ప్రస్తుత కూటమి ప్రభుత్వం కరెంట్ చార్జీలు, ట్రూ అప్ చార్జీలు పెంచి ప్రజలపై ఆర్థిక బారాలను మోపుతుందని, ప్రజల నడ్డి విరిచే విధంగా వ్యవహరిస్తుంది అన్నారు. అధికారం రాకముందు ఒక మాట వచ్చిన తర్వాత ఒక మాట మాట్లాడడం సరైనది కాదన్నారు. పేద ప్రజలకు సబ్సిడీ ద్వారానే కరెంటును అందించాలన్నారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తావని కూటమి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల యువజన సంఘం నాయకులు కట్టం నాగేశ్వరరావు, దోలా నరసింహారావు, ఊకె వెంకటేశ్వరరావు, దాకారపు వెంకటేశ్వరరావు, సిపిఐ నాయకులు, కొప్పుల నాగరాజు, కరటం వెంకటేశ్వర్లు, శ్రీను సిపిఐ ఎంఎల్ ప్రజా పందా నాయకులు సోయం చంద్రరావు, సోడే విజయ్, కారం సత్యవతి, మడివి కన్నమ్మ, ఎంపీటీసీ కట్టం రత్తమ్మ, సర్పంచ్ మామిడి గంగమ్మ సిపిఎం నాయకులు, దాసరి రామారావు తదితరులు పాల్గొనడం జరిగింది.

## దుష్ప్రచారం చేయకుంటే జగన్.. వైసీపీనేతలకు నిద్రపట్టదు, తిన్నది అరగదు ప్రత్తిపాటి

అక్షరవిజేత,చిలకలూరిపేట : పట్టణంలో జరుగుతున్న అభివృద్ధిపనులు పరిశీలించిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి వర్షాలతో పనులకు ఆటంకం లేకుండా చూడాలని అధికారులకు ఆదేశం.29 మంది లబ్ధిదారులకు రూ.21లక్షల విలువైన సీఎం.ఆర్.ఎఫ్ చెక్కులు అందచేసిన మాజీమంత్రి. సంక్షేమపథకాల అమల్లో కూటమిప్రభుత్వం దేశంలోనే అగ్రస్థానంలో నిలిచిందని, ప్రజల సంతోషం కోసమే ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నికష్టాలున్నా ఇచ్చినమాటకు కట్టుబడి సూపర్-6 పథకాలను పక్కాగా అమలుచేశారని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. ప్రభుత్వం నుంచి మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎం.ఆర్.ఎఫ్) చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ప్రత్తిపాటి మాట్లాడారు. గురువారం 29 మంది లబ్ధిదారులకు రూ.21 లక్షల విలువైన చెక్కుల్ని ఆయన స్వయంగా అందచేశారు.

**ప్రభుత్వం, ముఖ్యమంత్రిపై దుష్ప్రచారం చేయకుంటే వారికి నిద్రపట్టదు..తిన్నది అరగదు**

పరిపాలన మసుగులో జగన్ ఐదేళ్లలో రాష్ట్రాన్నిఅయినకాడికి దోచేసి ఖజానా ఖాళీ చేశాడని ప్రత్తిపాట చెప్పారు. అధికారంలోకి వచ్చాక, నిధుల సమస్య ఉన్నాకూడా ప్రజలు ఇబ్బంది పడకూడదన్న సదుద్దేశంతోనే చంద్రబాబు ఏడాదిలోనే పథకాలన్నీ అమలుచేశాడన్నారు. ప్రజల దీవెనలు, దేవున అనుగ్రహంతో రాష్ట్రం త్వరితగతిన అభివృద్ధిచెందితే, చంద్రబాబు మరిన్ని వినూత్న పథకాలు ప్రవేశపెడతారని ప్రత్తిపాటి చెప్పారు. ప్రజల బాధలు..కష్టాలు తనవిగా భావించే ముఖ్యమంత్రి దొరకడం నిజంగా ప్రజల అదృష్టమన్న ప్రత్తిపాటి... చంద్రబాబు పట్టుదల, సంకల్పంతో ప్రజలకోసం పనిచేయడాన్ని జగన్.. వైసీపీ నేతలు తట్టుకోలేక పోతున్నారన్నారు. ప్రతిరోజూ ప్రభుత్వంపై, ముఖ్యమంత్రిపై ఏదో ఒక రకంగా దుష్ప్రచారం చేయకుంటే వారికి నిద్రపట్టదని, చివరకు తిన్నతిండి కూడా అరగదని ప్రత్తిపాటి ఎద్దేశాచేశారు.

**వర్షాలతో పనులకు ఆటంకం కలగకూడదు..**

సీఎం.ఆర్.ఎఫ్ చెక్కుల పంపిణీ అనంతరం పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనులు పరిశీలించిన ప్రత్తిపాటి... నాణ్యతా ప్రమాణాల ప్రకారం చెప్పిన సమయానికి పనులు పూర్తిచేయాలని అధికారుల్ని ఆదేశించారు. ఇటీవల రూ.1.22 కోట్లతో ప్రారంభించిన మాంసం..చేపల విక్రయ దుకాణసముదాయ నిర్మాణ పనులు పరిశీలించిన ప్రత్తిపాటి.%ా% వర్షాల వల్ల పనులకు ఆటంకం లేకుండా చూడాలని, అవసరమైతే అదనపు పనివారిని నియమించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమద్ ఖాన్, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, కామినేని సాయిబాబు, పట్టణ కార్యదర్శి మద్దుమల రవి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గంగా శ్రీనివాసరావు, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, నాయకులు తదితరులున్నారు.

# మహిళలే టీడీపీకి వెన్నెముక:: గంటా



అక్షర విజేత విశాఖ బ్యూరో:: భీమిలి నియోజకవర్గంలో ప్రత్యేక మహిళ స్పెషల్ ఎకనామిక్ జోన్ (ఎస్.ఈ.జెడ్.) ఏర్పాటు చేయనున్నట్లు ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చెప్పారు,మంత్రి నారా లోకేష్ దృష్టికి ఈ ప్రతిపాదన తీసుకువెళ్లగా తన అంగీకారాన్ని తెలియజేశారన్నారు,మధురవాడ వి - కన్వెన్షన్ లో గురువారం నిర్వహించిన స్త్రీ శక్తి పథకం సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆవిర్భావం నుంచి మహిళలకు టీడీపీ అండగా నిలిచిందని పేర్కొన్నారు,ఆస్తిలో సమాన వాటా హక్కు. మహిళ రిజర్వేషన్లు.. వంటి విప్లవాత్మక సంస్కరణలతో మహిళ సంక్షేమం దిశగా పాటుపడిన తెలుగుదేశానికి తెలుగింటి ఆడపడుచులు వెన్నెముకగా అభివర్ణించారు, మహిళల ఆర్థిక సాధికారత కోసం సీఎం చంద్రబాబు ప్రవేశపెట్టిన డ్వాక్రా సంఘాల విజయం దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు, మహిళల్లో రాజకీయ చైతన్యానికి పునాది వేసిన టీడీపీ.. చట్ట సభల్లో కూడా మహిళ రిజర్వేషన్ బిల్లుకు మద్దతుగా పోరాటం చేస్తోందని చెప్పారు, ప్రభుత్వంలో మంత్రులు నిర్వహించే శాఖలన్నీ ఇళ్లల్లో మహిళలు విజయవంతంగా నిర్వహిస్తారని ప్రశంసించారు,ఇళ్ల పట్టాలు, రుణాలు మహిళల పేరు మీద ప్రభుత్వం అందిస్తుందన్నారు, మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డికి మహిళలపై గౌరవం లేదని.. ఆస్తి కోసం తల్లిని, చెల్లిని కోర్టుకు ఈడ్చారని విమర్శించారు.

విశాఖ అభివృద్ధి కూటమి లక్ష్యం

విశాఖను రాజధాని చేస్తానని ఉత్తరాంధ్ర ప్రజలను మోసం చేసిన జగన్మోహన్ రెడ్డి ఎలాంటి ప్రాథమిక అనుమతులేకుండా రూ,500 కోట్లతో ప్యాలెస్ కట్టుకోవడం తప్ప సాధించింది ఏమీ లేదన్నారు, విశాఖ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం విశేష కృషి చేస్తుందని గంటా తెలిపారు. రాష్ట్ర పెట్టుబడుల అభివృద్ధి బోర్డు ముందుకు వచ్చే ప్రతిపాదనల్లో 60 శాతానికి పైగా విశాఖలో పెట్టుబడికి ఆసక్తి చూపిస్తున్నారని లోకేష్ తనకు చెప్పారన్నారు. లోకేష్ చొరవతో టీసీఎస్, అదానీ డేటా సెంటర్, కాగ్నిజెంట్, గూగుల్, సత్వా, సిఫీ వంటి ప్రముఖ ఐటీ కంపెనీలు విశాఖకు క్యూ కడుతున్నాయని వివరించారు,2026 జూలైలో భోగాపురం ఎయిర్ పోర్టు అందుబాటులోకి వచ్చే సమయానికి 15 కనెక్టివిటీ రోడ్లు, 10 ఫ్లై ఓవర్లు పూర్తి చేసేలా ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. అధికారంలోకి వచ్చిన 14 నెలల కాలంలోనే 80 శాతం హామీలు నెరవేర్చామని వెల్లడించారు, సుపరిపాలనలో తొలి అడుగు పేరుతో ధైర్యంగా ఇంటింటికి వెళ్లి ప్రజల మన్ననలు పొందగలిగామని తెలియజేశారు. ప్రతి కుటుంబంలో సభ్యులందరికీ ఏదో ఒక ప్రభుత్వ పథకం అందుతుందని సంతోషం వ్యక్తం చేశారన్నారు. కార్యక్రమంలో జోనల్ కమిషనర్ కనక మహాలక్ష్మి, ఆనందపురం ఎంపీడీఓ జానకి, కార్పొరేటర్లు గాడు చిన్ని కుమారి లక్ష్మి, పిల్లా మంగమ్మ, మొల్లి హేమలత, టీడీపీ మహిళ నేతలు కురుమిన లీలావతి, బోయి రమాదేవి, వానపల్లి లక్ష్మీ, మంగాదేవి, నందిని తదితరులు పాల్గొన్నారు.

చంద్రంపాలెం స్కూల్ ను సందర్శించిన గంటా

విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ శుక్రవారం చంద్రంపాలెం స్కూల్ ను సందర్శించనున్న నేపథ్యంలో భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు గురువారం ఏర్పాట్లు పరిశీలించారు. సెయింట్ సాఫ్ట్ వేర్ కంపెనీ రూ.8 కోట్ల సి.ఎస్.ఆర్. నిధులతో భీమిలి నియోజకవర్గం పరిధిలోని 28 ప్రభుత్వ హైస్కూల్స్ లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ల్యాబ్స్ ఏర్పాటు చేసింది. శుక్రవారం చంద్రంపాలెం హైస్కూల్ లో ప్రారంభోత్సవ కార్యక్రమంలో లోకేష్ పాల్గొంటారు. రాష్ట్రంలోనే అతిపెద్ద హైస్కూల్ లో విద్యార్థుల సంఖ్యకు సరిపడా ఏఐ ల్యాబ్స్ ను ఏర్పాటు చేయాలని నిర్వాహకులకు గంటా శ్రీనివాసరావు సూచించారు. సెయింట్ సి.ఎస్.ఆర్. ప్రతినిధి పి.వి.ఎస్.శర్మ పాల్గొన్నారు.

## పల్నాడు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో అంగరంగ వైభవంగా వినాయక చవితి పండుగ ను నిర్వహించిన జిల్లా ఎస్పీ కంచి.శ్రీనివాస రావు ఐపిఎస్., పోలీసులు సిబ్బంది.




అక్షర విజేత పల్నాడు జిల్లా : జిల్లా పోలీసు కార్యాలయం ఆవరణంలో వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేసి, వినాయక చవితి వేడుకలను ఘనంగా మరియు శాస్త్రోక్తంగా నిర్వహించారు. నిత్యం కేసులతో, శాంతి భద్రతల పరిరక్షణలో హడావిడిగా ఉండే పోలీసు జీవితంలో వినాయక చవితి ఆటవిడుపును కలిగించి కార్యాలయంలో పండుగ వాతావరణం నెలకొల్పిందని ఎస్పి తెలిపారు. ఈ సందర్భంగా విగ్రహాన్ని ఏర్పాటు చేసిన పోలీసు సిబ్బందిని ఆయన అభినందించారు. విఘ్నాలకు అధిపతి అయిన విఘ్నేశ్వరుని కరుణ,కటాక్షాలు, వీక్షణాలు జిల్లా ప్రజలపై ఉండాలని, ప్రతి ఒక్కరూ సుఖంగా సంతోషంగా జీవితాన్ని గడిపేలా ఆ లంబోదరుడు దీవించాలని ఆయన ఆకాంక్షించారు. నేరాల అదుపులో, నేరస్తుల చేదనలో మరియు శాంతి భద్రతల ప రిరక్షణలో పోలీసులకు ఆ గణనాధుని ఆశీర్వాదం ఎల్లప్పుడూ ఉండాలని భగవంతుడి ని ప్రార్థించినట్లు తెలిపారు. భగవంతున్ని శోధించడం మాని, ఆయన కృపకు పాత్రులు అవ్వడానికి అవసరమైన మార్గాలు వెతకడం ఉత్తమమని సూచించారు. సత్ప్రవర్తన, ఇది నిర్వహణలో నిబద్ధత, చేస్తున్న ఉద్యోగం పట్ల గౌరవం ఉన్నప్పుడే సమాజంలో పోలీసులకు ఒక ప్రత్యేకత ఉంటుందన్నారు. ఈ కార్యక్రమం లో ఎస్పీతో పాటు అదనపు ఎస్పీ (అడ్మిన్) జె వి.సంతోష్ , ఏ ఆర్ డి.ఎస్.పి గాంధీ రెడ్డి నరసరావుపేట మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పి వెంకట రమణ , ఎం టి.ఆర్ ఐ ఎస్ కృష్ణ , నరసరావుపేట ఒకటో పట్టణ సీఐ ఎం వి.చరణ్ , వెల్ఫేర్ ఆర్ ఐ ఎల్.గోపినాథ్ , ఏ ఎన్ ఎస్ ఆర్ ఐ యువ రాజ్ నరసరావుపేట రూరల్ ఎస్ఐ కిషోర్ మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## డ్వాక్రా సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేయాలి

**మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలి**

**సెర్ప్ కార్యక్రమాలను సమీక్షించిన జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి**




అక్షరవిజేత., ఏలూరు: జిల్లాలో డ్వాక్రా సంఘాలను ఆర్థికంగా మరింత బలోపేతం చేయడం ద్వారా మహిళల సాధికారత కు కృషి చేయాలనీ జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్లోని గౌతమీ సమావేశపు హాలులో గురువారం గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ వార్షిక రుణ ప్రణాళిక మరియు డ్వాక్రా సంఘాల జీవనోపాదుల కార్యక్రమాలపై అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ మహిళా సాధికారతకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇస్తున్నదని , మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలన్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఆశయాలకు అనుగుణంగా అధికారులు తమకు కేటాయించిన లక్ష్యాలను సాధించాలన్నారు. జిల్లాలో వ్యవసాయ, అనుబంధ రంగాలలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటుకు అనువైన వాతావరణం ఉన్నదని , ముఖ్యంగా ఉద్యానవనాలు, మత్స్య శాఖల ద్వారా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటులో డ్వాక్రా సంఘాల మహిళలకు ప్రాధాన్యత ఇచ్చేలా చూడాలన్నారు. జిల్లాలోని 41 వేల 525 స్వయం సహాయక సంఘాలకు గాను 39 వేల 396 సంఘాలు 1688 కోట్ల రూపాయలతో సూక్ష్మ రుణ ప్రణాళికలు అందించారని, వారికి రుణాలు అందించేలా చర్యలు తీసుకోవాలని, వారు దరఖాస్తు చేసిన స్వయం ఉపాధి యూనిట్లు వెంటనే ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. వ్యవసాయం, ఉద్యానవనాలు విభాగంలో ప్రకృతి వ్యవసాయంలో మహిళా రైతులను ప్రోత్సహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. మహిళా ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను గుర్తించి వారికి సాంకేతిక రంగాలలో శిక్షణ అందించి పరిశ్రమలు ఏర్పాటు చేసేలా అన్ని విధాలా సహకారం అందించేలా చర్యలు తీసుకోవాలని, ఇందుకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. జిల్లాలో డ్వాక్రా సంఘాల మహిళలతో ఫార్మర్ ప్రొడ్యూసర్స్ ఆర్గనైజేషన్స్ ఏర్పాటుచేసి, పాడి పశువుల కొనుగోలు, గొర్రెలు, మేకలు కొనుగోలుకు, ఆక్వా రంగంలో ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. డ్వాక్రా సంఘాల ఉత్పత్తులకు ఆన్లైన్ మార్కెటింగ్ సౌకర్యాలు మరింత మెరుగుపడేలా కృషి చేయాలన్నారు. వ్యవసాయంలో డ్రోన్ల వినియోగం పెరగాలని, రాష్ట్ర ప్రభుత్వం అందించే సబ్సిడీతో లబ్ధిదారులకు శిక్షణ అందించి డ్రోన్లు మంజూరు చేయాలన్నారు. సమావేశంలో డిఆర్డిఏ పీడీ ఆర్. విజయరాజు, వ్యవసాయాధికారి హబీబ్ భాష, జిల్లా ఉద్యానవన శాఖాధికారి రామ్మోహన్, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ సుబ్రహ్మణ్యేశ్వరరావు, పశుసంవర్ధక శాఖాధికారి డా. గోవిందరాజులు, నాబార్డ్ ఏ జీఎం అనిల్ కాంత్, ఎల్డిఎమ్ నీలాద్రి, ప్రభృతులు పాల్గొన్నారు.

# పశ్చిమ లో పలు రూపాల్లో కొలువైన వినాయకుడు






అక్షర విజేత గోపాలపట్నం: విశాఖ లో పశ్చిమ నియోజకవర్గం లో వినాయక చవితి సందర్భంగా వినాయకుడు విగ్రహాలను పలు విధాలుగా పలురూపాలలొ తీర్చి దిద్ది తమభక్తిని చాటుకున్నారు ఈ ప్రాంత ప్రజలు,విద్యార్థి గణపతి గా అంటె విద్యను అర్జించె గణపతిగా జివిఎంసి 89 వ వార్డు అప్పలనరసయ్య కాలనీలొ కొలువై న ఉన్న గణపతి ఈ గణపతి ని స్థానిక ప్రగతి ట్యూషన్ సెంటర్ ఆద్వర్యంలో వినాయక చవితి సందర్భంగా మండపం ఏర్పాటు చేశారు,ఆపరేషన్ సిందూర్ లో భాగంగా ఉగ్రవాదులను తుది ముట్టడించేందుకు ఎలుక హెలీకాప్టర్ నడుపుతుండగా బయలు దేరిన వినాయకుడు ఈ వినాయకుడు జివిఎంసి 89వ వార్డు యల్లపువానీ పాలెం లొ కొలువై ఉన్నాడు,ఇది చూపరులను ఆకొట్టుకోవడం తొ భక్తులు చూడటానికి బారులుతీరి వస్తున్నారు.

# పవన్ కళ్యాణ్ ను సత్కరించిన బేహారా



అక్షర విజేత గోపాలపట్నం:: విశాఖ లొ మూడు రోజుల పాటు జరిగే పార్టీ అంతర్గత సమావేశాల్లో పాల్గొనేందుకు విశాఖ వచ్చిన జనసేన అధ్యక్షుడు,ఎం.పి డిప్యూటీ సీఎం కొణిదెల పవణ్ కళ్యాణ్ ను పశ్చిమ నియోజకవర్గం జనసేన సీనియర్ నాయకుడు బెహరా భాస్కరరావు విశాఖ విమానాశ్రయం లొ కలిసి సాలువతొ సత్కరించి స్వాగతం పలికారు, భాస్కరరావు తొ దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీ క్రిష్ణ శ్రీనివాస్ ఉన్నారు.

## ఎస్ ఆర్ పేట గ్రామంలోఘనంగా శ్రీశ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలు....



అక్షర విజేత కోటనందూరు: కాకినాడ జిల్లా, తుని నియోజకవర్గం కోటనందూరు మండలం, సూరపు రాజుపేట గ్రామంలో గ్రామ దేవతగా పూజలు అందుకుంటున్న శ్రీ శ్రీ శ్రీ మరిడమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలు తెలుగుదేశం పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు పోతల సూరిబాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సూరిబాబు



మాట్లాడుతూ గ్రామంలో గల యువత, గ్రామ పెద్దల సహకారంతో కోలాటాలు , శక్తి వేషాలు, రంగురంగుల బాణసంచా, మిరిమిట్లు గొలిపే విద్యుత్తు కాంతుల మధ్య అమ్మవారి జాతర మహోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. భాద్రపద మాసం లో వచ్చే మక్కార్తి రెండవ గురు వారం ఈ పండుగను నిర్వహిస్తామని, పూర్వం నుండి పెద్దలు ఆచరించిన పద్ధతి గానే ఈ సంవత్సరం కూడా జాతర కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. శ్రీ మరిడమ్మ అమ్మవారిని పూజించడం వలన మా గ్రామం ఎంతో సుభిక్షంగా ఉందని పాడిపంటలు ఆయురారోగ్యాలు సిరి సంపదలతో నిత్యం విరాజిల్లుతుందనీ తెలియజేశారు. ఈ పండుగను పురస్కరించుకుని మా గ్రామానికి సంబంధించిన వివిధ ప్రాంతాల్లో ఉన్నటువంటి బంధువులు మిత్రులు శ్రేయోభిలాషులు విచ్చేసి అమ్మవారిని పూజించి తీర్థ ప్రసాదాలు స్వీకరించి వెళ్తారని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జి తాతబాబు, ఎస్ అప్పలనాయుడు, టి సత్తిబాబు, టి అచ్చిరాజు, ఎస్ సూరిబాబు, ఏ పెదబాబులు, జి రాజు, ఆర్ శ్రీను, యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా చవితి వేడుకలు





అక్షర విజేత పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో (పెంటపాడు) తాడేపల్లి గూడెం నియోజకవర్గం పెంటపాడు మండలం అలంపురం లోని టిబిఆర్ సైనిక్ స్కూల్లో టి బి ఆర్ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో వినాయక చవితి వేడుకలను ఘనంగా నిర్వహించారు. టి బి ఆర్ సంస్థల చైర్మన్ భోగేశ్వరరావు, కరెస్పాండెంట్ పద్మావతి గణపతని భక్తిశ్రద్ధలతో పూజించారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు ఎమ్మెల్సీ సోమ వీర్రాజు ముఖ్యఅతిథిగా పాల్గొని గణపతి ఆశీర్వాదాలు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక చవితి ప్రజలను ఏకం చేసే పండుగ అని సమాజంలో సానుకూల ఆలోచన లను పెంపొందించే శక్తి వినాయకుడి ఉంది అన్నారు. టిబిఆర్ సంస్థల చైర్మన్ భోగేశ్వర రావు మాట్లాడుతూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో థియేటర్ చౌతి వేడుకలు నిర్వహిస్తూ సమాజానికి ఐక్యత ఆధ్యాత్మిక చారి చెప్తున్నామని భవిష్యత్ తరాలు కూడా ఇలాంటి సంప్రదాయాలను కొనసాగించాలని అన్నారు. కార్యక్రమంలో సీఈఓ రవికిరణ్, విశాలాక్షి, స్థానిక ప్రజలు కళాశాల సిబ్బంది బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## పేట పెదిరెడ్డి వీధిలో ఘనంగా ఆరంభమైన శ్రీ గణపతి నవరాత్రి మహోత్సవాలు



అక్షర విజేత నక్కపల్లి, పాయకరావుపేట : శ్రీ గణపతి నవరాత్రి మహోత్సవాలలో భాగంగా పట్టణంలోని పెదిరెడ్డి వీధిలో నెలకొల్పిన వినాయక మండపం వద్ద శ్రీ గణపతి నవరాత్రి మహోత్సవాలు ఘనంగా ఆరంభమయ్యాయి. వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని పట్టణానికి చెందిన ప్రముఖులు,ప్రజా ప్రతినిధులు సహా భక్తులు పలువురు శ్రీ వినాయకుని ఆలయంలో శ్రీ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ విఘ్నేశుని దర్శించుకున్నవారిలో టిడిపి సీనియర్ నాయకులు మజ్జూరి నారాయణ రావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ గూటురు శ్రీనివాసరావు,మండల తెలుగు యువత అధ్యక్షులు గొల్లపల్లి నాగు,టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు పెద్దిరెడ్డి పండు,వార్డు సభ్యులు జగతా శ్రీను,బూత్ ఇంచార్జ్ పెద్దిరెడ్డి సురేష్, నాని,టౌన్ ఐటిడిపి గంటా మణికంఠ, మురళి సహా అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## సేనతో సేనాని కార్యక్రమం %-% విశాఖపట్నంలో జనసేన లెజిస్లేటివ్ పార్టీ సమావేశంలో పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు



అక్షర విజేత జీలుగుమిల్లి: విశాఖపట్నంలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో సేనతో సేనాని కార్యక్రమం లో భాగంగా లెజిస్లేటివ్ పార్టీ సమావేశం ఘనంగా జరిగింది. ఈ సమావేశంలో పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పాల్గొన్నారు. పార్టీ భవిష్యత్ కార్యాచరణ, ప్రజా సమస్యల పరిష్కారంపై వ్యూహాలు, రాబోయే రాజకీయ పరిస్థితులపై చర్చ జరిగింది. ప్రజలతో మరింత సన్నిహితంగా ఉండి, అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయాలని ఈ సమావేశంలో సంకల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ, జనసేన ప్రధాన లక్ష్యం ప్రజాసేవ అని, పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ మార్గదర్శకత్వంలో ప్రజల కోసం కృషి చేస్తామని పేర్కొన్నారు.

## జీలుగుమిల్లి లో రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలు



అక్షర విజేత జీలుగుమిల్లి : ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండల ప్రాంత లో బంగాళా ఖాతంలో ఏర్పడిన అల్పపీడన ద్రోణి ప్రభావం తో రెండు రోజులుగా ఏడ తెరిపిలేకుండా కురుస్తున్న వర్షాలు.దింతో జానజీవనం స్తంభించిపోయింది. రోడ్లు నిర్మాంశంగా ఉన్నాయి.చెరువు లోకి చేరిన వర్షపు నీరు,గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు రైతులు కళ్ళలో ఆనందం. ప్రభుత్వఆదేశాలతో పాఠశాలలకు సెలవులు.

# మట్టి వినాయక ప్రతిమల పంపిణీ

**పర్యావరణానికి హాని కలగకుండా మట్టి వినాయకుని ప్రతిమలను ప్రతిష్టించి పూజించాలి**

**గణనాథుడు భక్తుల జీవితాల్లోని విఘ్నాలను తొలగించి సుఖశాంతులు ప్రసాదిస్తాడు**

**వినాయక మండపాలకు ఉచిత విద్యుత్ సరఫరా చేయిస్తున్న ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు కృతజ్ఞతలు**

**గంగా భగీరథ సగర సంక్షేమ సంఘం అధ్యక్షులు,శ్రీ కాశీ అన్నపూర్ణేశ్వరి సేవా ట్రస్ట్ చైర్మన్ పందేటి సాంబశివరావు**



అక్షర విజేత మంగళగిరి: పట్టణంలోని గాలిగోపురం వద్ద గంగా భగీరథ సంక్షేమ సంఘం అధ్యక్షులు పందేటి సాంబశివరావు ఆధ్వర్యంలో వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని మట్టి వినాయకుని ప్రతిమలను ఉచితంగా పంపిణీ చేశారు. ప్రతి ఇంటిలో పర్యావరణహిత వినాయక ప్రతిమను ప్రతిష్టించి పండుగను జరుపుకోవాలని ఆయన ప్రజలకు సూచించారు. ఈ సందర్భంగా పందేటి సాంబశివరావు మాట్లాడుతూ "విఘ్నేశ్వరుని పూజించడం ద్వారా ప్రతి ఇంటికి సుఖశాంతులు, ఐశ్వర్యం కలుగుతాయి. వినాయక చవితి పండుగను సంప్రదాయబద్ధంగా, ఆనందోత్సాహాలతో జరుపుకోవాలి. కుటుంబాలలో ఐక్యమత్యం పెరగడం సమాజంలో సౌభ్రతృత్వం నెలకొనడం విఘ్నేశ్వరుని పూజ ద్వారా సాధ్యమని అన్నారు. పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలను దూరంగా ఉంచి, మట్టి గణపతిని ప్రతిష్టించడం సమాజం మొత్తానికి మేలుకలిగించే విషయం" అని తెలిపారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరూ కనీస బాధ్యతగా భావించాలని ముఖ్యంగా పండగల సందర్భంగా రసాయనాలతో తయారుచేసిన విగ్రహాలను జలాశయాల్లో నిమజ్జనం చేయడం వలన జల కాలుష్యం పెరిగి జీవుల మనుగడకు ముప్పు వాటిల్లుతుందని ఆయన పేర్కొన్నారు. భక్తులు పండగను ఆచార సాంప్రదాయాల ప్రకారం జరుపుకోవడంతోపాటు పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని ఆయన సూచించారు. వినాయక మండపాలకు ఉచిత విద్యుత్ సరఫరా చేయాలన్న ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు పందేటి సాంబశివరావు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గంగా భగీరథ సగర సంక్షేమ సంఘం నాయకులు, శ్రీ కాశీ అన్నపూర్ణేశ్వరి సేవా ట్రస్ట్ ప్రతినిధులు కర్నాటి శివ సత్యనారాయణ, నంగాళం ప్రసాద్, కగ్గ శీను, పంచల శివన్నారాయణ, పెరుమాళ్ళ సుబ్రహ్మణ్యం, దుంపల సోములు, గండికోట వీర రాఘవులు, కలవకొల్లు గోపి, కలవకొల్లు కోటేశ్వరరావు, గండికోట అచ్చయ్య, గండికోట దుర్గారావు, గండికోట రాజారావు, మారం మల్లికార్జునరావు, చీదెళ్ల వాసు, భోజనపల్లి తాండవ, పుప్పాల కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ స్ఫూర్తికి విరోధ్యంగా రాష్ట్రపతి ప్రధాని మంత్రి ప్రవర్తన

గవర్నర్ అంబేద్కర్ రాజ్యాంగానికి అతీతుడా ?!
రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్న రాష్ట్రపతి, ప్రధానమంత్రి, గవర్నర్,ముఖ్యమంత్రి ఎవరైనా రాజ్యాంగబద్ధులై ఉండాల్సిందే
ప్రజాస్వామ్యయుతంగా ప్రజలచే ఎన్నుకోబడిన ప్రభుత్వాలు ప్రజావసరాల దృష్ట్యా చట్ట సభల్లో రూపొందించిన బిల్లులను ఆమోదించకుండా ... ప్రజాభీష్టానికి వ్యతిరేకంగా తొక్కిపట్టే అధికారం రాష్ట్ర గవర్నర్ కి ఎవరిచ్చారు ?!
అలాంటి వైఖరి కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీయేతర పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాలపై పెత్తనం / నియంతృత్వాన్ని చెలాయించాలనే కుటిల కుట్రకు తార్కాణం
రాజ్యాంగ సంక్షోభానికి దారితీసే సదరు నియంతృత్వ వైఖరి దేశ సమగ్రత / సమైక్యత %ఽ% ప్రజాస్వామ్య పిపాసకు గొడ్డలిపెట్టులాంటిది.
రాజ్యాంగ సంక్షోభం ఉద్భవించిన ఏ సందర్భంలోనైనా శాసన వ్యవస్థను సైతం తలదన్నే అధికారం న్యాయ వ్యవస్థకు అంబేద్కర్ రాజ్యాంగం కల్పిస్తుంది
గవర్నర్లు %ఽ% రాష్ట్రపతిశాసనకర్తలు కాదు/ప్రజా ప్రతినిధులు కాదు ప్రజలచే ఎన్నుకోబడిన ప్రజా ప్రతినిధులు మాత్రమే శాసనకర్తలు . వారు శాసన / చట్ట సభల్లో రూపొందించిన శాసనాలు / చట్టాలను తమ పరిధిలో / చట్ట పరిధిలో ఆమోదించి తీరాల్సిందే
అంబేద్కర్ రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా ప్రవర్తిస్తూ వారి అత్యున్నత పదవుల ఔన్నత్యానికి %ఽ% హుందాతనానికి కళంకకం తెస్తున్న భారత రాష్ట్రపతి %ఽ% ప్రధానమంత్రి.



విశ్వ విఖ్యాత అంబేద్కర్ రాజ్యాంగం యెడల వారి ప్రవర్తన అంతర్లీనంగా వేళ్లూనుకు పోయిన ఆర్ ఎస్ ఎస్/ మనువాద విష భావజాలానికి అద్దంపడుతుంది.

ఎమ్మార్పీఎస్ ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ లీగల్ సెల్ కన్వీనర్, విద్యావేత్త %ఽ% న్యాయవాది చిలువూరు నాగరాజు మాదగ



అక్షర విజేత చిలువూరు: విశ్వ విఖ్యాత అంబేద్కర్ రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా ప్రవర్తిస్తూ భారత రాష్ట్రపతి %ఽ% ప్రధానమంత్రి వారి పదవులకే కళంకం తెస్తున్నారని ఎమ్మార్పీఎస్ ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ లీగల్ సెల్ కన్వీనర్ , విద్యావేత్త %ఽ% న్యాయవాది చిలువూరు నాగ రాజు మాదిగ ఆరోపించారు. రాష్ట్రాల శాసన సభలు రూపొందించిన బిల్లులను నిర్దిష్ట కాల పరిమితిలో గవర్నర్ ఆమోదించాలని ఇటీవల సుప్రీమ్ కోర్టు గడువుకు విధించిన నేపథ్యంలో సుప్రీం కోర్టుకు గవర్నర్లకు గడువు విధించే అధికారం లేదని భారత ప్రధాని %ఽ% రాష్ట్రపతి మాట్లడటం వారు నిర్వహిస్తున్న గౌరవ పదవులను సైతం అపహాస్యం చేస్తున్నదని ఆయన అన్నారు. ప్రజాస్వామ్యయుతంగా ప్రజలచే ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులచే చట్ట / శాసన సభల్లో రూపొందించిన బిల్లులను / చట్టాలకు ఆమోద ముద్ర వేయకుండా రాజకీయ దురుద్దేశంతో కేంద్రం చేతిలో కీలు బొమ్మల్లా / తొత్తులుగా వ్యవహరిస్తూ ప్రజాభీష్టానికి వ్యతిరేకంగా ప్రవర్తించడం సమంజసం కాదని అన్నారు. తమ పార్టీకి చెందనీ ఇతర పార్టీలు ప్రభుత్వాలు నడుపుతున్న రాష్ట్రాలపై పెత్తనం / ఆధిపత్యం చెలాయించాలని కేద్రం కుట్ర చేయడం భారత సమగ్రత %ఽ% ప్రజాస్వామ్య తత్వానికి విఘాతం కలుగజేస్తుందని తాత్కారణంగా. రాజ్యాంగ సంక్షోభం ఉత్పన్నమవడం ప్రజా సంక్షేమంనకు శ్రేయస్కరం కాదని నాగరాజు మాదిగ ఉద్ఘాటించంచారు. రాష్ట్రపతి , ప్రధాన మంత్రి , గవర్నర్ ఎవరైనా అంబేద్కర్ రాజ్యాంగానికి అతీతులు కాదన్నారు. రాజ్యాంగ బద్ధమైన దేశ అత్యున్నత పదవుల్లో ఉన్నవారే రాజ్యాంగ పిపాసకు విఘాతం కలిగే విధంగా ప్రవర్తించడం దారుణం అన్నారు. గవర్నర్లు , రాష్ట్రపతి శాసన కర్తలు కాదని ప్రజలచే ఎన్నుకోబడిన ప్రజా ప్రతినిధులు శాసన వ్యవస్థల ద్వారా రూపొందించిన చట్టాలను చట్ట పరిధిలో ఆమోదించాల్సి కనీస బాధ్యత వారికి ఉండగా కేంద్రం చేతిలో కీలు బొమ్మలుగా వ్యవహరిస్తూ దానికి అనుకూలంగా రాజకీయ చేయాల్సిన అవసరం వారికి ఏముందని నాగరాజు మాదిగ ప్రశ్నించారు. రాజ్యంలో రాజ్యాంగ సంక్షోభం ఉత్పన్నమైనప్పుడు/ కృత్రిమంగా రాజకీయ దురుద్దేశంతో అందుకు గవర్నర్లను ఉపయోగించినప్పుడు భారత న్యాయ వ్యవస్థ చూస్తూ ఊరుకోదని , సదరు సంక్షోభాన్ని నివారించి ప్రజాస్వామ్య పిపాసను కాపాడటానికి శాసన / చట్ట వ్యవస్థలను సైతం తలదన్నే / అధిగమించే విశిష్ట అధికారాలు భారత న్యాయ వ్యవస్థ వ్యవస్థకు అంబేద్కర్ రాజ్యాంగ కల్పిస్తున్నదన్న దృగ్విషయాన్ని ఇప్పటికైనా అందరూ గుర్తెరగాలి నాగ రాజు మాదిగ గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో కనీస రాజ్యాంగ పరిజ్ఞానం లేని వారిగా భారత రాష్ట్రపతి %ఽ% ప్రధాని ప్రవర్తించడం విడ్డూరంగా ఉందని సదరు వైఖరి వారిలో అంతర్లీనంగా / నిగూఢంగా దాగి ఉన్న / వెళ్లుకుపోయిన ఆర్ ఎస్ ఎస్ %ఽ% మనువాద భావజాల తత్వానికి పరాకాష్ట అని సదరు అంబేద్కర్ భావజాల విరుద్ధ వైఖరిని ప్రజలు ఖండించాలని తగిన సమయంలో వారిని అధికారం నుండి సాగనంపాలని నాగరాజు మాదిగ పిలుపునిచ్చారు. శాసనాలను / చట్టాలను ఆమోదించడానికి భారత న్యాయ వ్యవస్థ / సుప్రీం కోర్టు గవర్నర్ల కు నిర్దిష్ట కాలపరిమితి/ గడువు విధించడంచడం భారత ప్రజాస్వామ్యానికి శుభ పరిణామమని ఇదే క్రమంలో రాష్ట్రపతికి నిర్దిష్ట కాల పరిమితి విధించడం ద్వారా విశ్వ విఖ్యాత భారత ప్రజాస్వామ్య మనుగడను ద్విగుణీకృతం చేయాలని నాగ రాజు మాదిగ ఆకాంక్షించారు.

# మంత్రి నారా లోకేష్ సొంత నిధులతో ఆంధ్రరత్న ఎత్తిపోతలకు మరమ్మతులు

**రూ. 8 లక్షల 50 వేల సొంత నిధులతో మరమ్మతులు చేయించిన మంత్రి నారా లోకేష్**

**మరమ్మతులు పూర్తి అవ్వడంతో మోటార్లను స్విచ్ ఆన్ చేసి నీటిని విడుదల చేసిన నేతలు**

**హర్షం వ్యక్తం చేస్తూ మంత్రి నారా లోకేష్‌కు ధన్యవాదములు తెలిపిన రైతులు, స్థానిక ప్రజలు**



అక్షర విజేత తాడేపల్లి: మంత్రి నారా లోకేష్ సొంత నిధులతో తాడేపల్లి మండలం కుంచనపల్లి గ్రామంలో ఉన్న ఆంధ్రరత్న ఎత్తిపోతల పథకంకు మరమ్మతులు చేయించారు. సుమారు రూ. 8 లక్షల 50 వేలతో తుప్పుపట్టిన 150 హెచ్‌పీ మోటార్లకు మరమ్మతులు చేయించారు. మంత్రి నారా లోకేష్ ఆదేశాలతో స్థానిక కూటమి నాయకులు గురువారం నూతన మోటార్లను స్విచ్ ఆన్ చేసి సాగునీటిని విడుదల చేశారు. దీనితో రైతులు, స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ మంత్రి నారా లోకేష్‌కు ధన్యవాదములు తెలియజేశారు. ఈ సందర్భంగా మంగళగిరి నియోజకవర్గ పరిశీలకులు ముమ్మిడి సత్యనారాయణ మాట్లాడుతూ మోటార్లకు మరమ్మతులు చేయడంతో కుంచనపల్లి, ప్రాతూరు, గుండిమెడ, చిర్రావూరు గ్రామాల్లోని 3700 ఎకరాలకు సమృద్ధిగా సాగునీరు అందుతుందన్నారు. 2 వేల మంది రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఎత్తిపోతల పథకం స్కీం యొక్క సమస్యను రైతులు, స్థానిక నాయకులు మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకువెళ్లగా ఆయన రైతుల సమస్యను దృష్టిలో పెట్టుకొని వెంటనే ప్రభుత్వంతో సంబంధం లేకుండా లక్షల విలువైన సొంత నిధులతో మరమ్మతులు చేయించడంతో గొప్ప విషయమన్నారు. ఎన్నికలలో ఇచ్చిన అన్ని హామీలను మంత్రి నారా లోకేష్ అమలు చేస్తూ దేశంలోనే ఆదర్శవంతమైన నియోజకవర్గంగా మంగళగిరిని అభివృద్ధి చేస్తున్నారని పేర్కొన్నారు. కుల, మతాలు, పార్టీలకు అతీతంగా నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారానికి మంత్రి నారా లోకేష్ కృషి చేస్తున్నట్లు చెప్పారు. గత పాలకులు తుప్పుపట్టిన పైపులను కూడా మార్చలేకపోయారని ఆరోపించారు. అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కూటమి ప్రభుత్వం రైతులకు అండగా నిలబడి ఆదుకుంటుందన్నారు. ఇచ్చిన హామీలకు అనుగుణంగా సూపర్ సిక్స్ పథకాలు విజయవంతంగా అమలు చేస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు అధ్యక్షులు దాసరి కృష్ణ, జనసేన మండల పార్టీ అధ్యక్షులు సామల నాగేశ్వరరావు, బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు లక్ష్మణ్, టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి కొల్లి శేషు, జనసేన మండల ప్రధాన కార్యదర్శి లాల్ చంద్, నీటి సంఘం అధ్యక్షురాలు మెదూరి ధనలక్ష్మి, గ్రామ పార్టీ అధ్యక్షులు, గ్రామ ప్రధాన కార్యదర్శులు, రైతులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ప్రతి కుటుంబానికి ఫ్యామిలీ కార్డు

**త్వరలో పాపులేషన్ పాలసీ... స్కీంల రీ-డిజైన్**

**అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందాలి**

**ఫ్యామిలీ బెనిఫిట్ మానిటరింగ్ స్కీం సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు**



అక్షర విజేత మంగళగిరి: రాష్ట్రంలోని ప్రతీ కుటుంబ సంక్షేమం, కనీస అవసరాలు తెలుసుకునేలా క్షేత్రస్థాయిలో సమాచార వ్యవస్థను పటిష్ట పరచాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. గురువారం రాష్ట్ర సచివాలయంలో ఫ్యామ్లీ బెనిఫిట్ మానిటరింగ్ వ్యవస్థపై సీఎం సమీక్షించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.." రాష్ట్రంలో అన్ని సంక్షేమ పథకాలను సంతృప్తి స్థాయిలో అందించాలి. అర్హులైన ప్రతి ఒక్కరిని గుర్తించాలి. ప్రతి కుటుంబానికి ఒక ఫ్యామిలీ స్కోరు కేటాయించాలి. ఆయా కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తోన్న ప్రయోజనాలపై పారదర్శకంగా ఉండాలి. దీని కోసం ఫ్యామిలీ కార్డును తీసుకురండి. ప్రతి కుటుంబానికి ఆ ఫ్యామిలీ కార్డు అందించాలి. ప్రభుత్వ పథకాలను ఆ ఫ్యామిలీ కార్డులో పొందుపర్చడంతో పాటు... పూర్తి వివరాలు ఆ కార్డులో ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలి. అంతే కాకుండా... కుటుంబంలో ఎంత మంది ఉంటే.. వారందరికీ ఆ కార్డును ఇస్తే.. ఆధార్ కార్డు తరహాలో వారి అవసరాలకు ఉపయోగించుకుంటారు. ఆ కుటుంబాలను ఆర్థికంగా నిలదొక్కుకునేలా చేయాలి." అని సీఎం సూచించారు.

సమాచార అనుసంధానమే కీలకం :

"క్షేత్ర స్థాయిలో వివిధ అంశాలకు సంబంధించిన సమాచారం ప్రభుత్వం వద్ద పూర్తి స్థాయిలో ఉండాలి. ప్రతి శాఖకు సంబంధించిన సమాచారాన్ని క్రోడీకరించుకోవాలి.. వాటిని అనుసంధానం చేసుకోవాలి. అప్పుడే ప్రజలకు మెరుగైన సేవలు అందించగలం. పదే పదే డేటా గురించి, డేటా అనుసంధానం గురించి మాట్లాడ్డానికి బలమైన కారణం ఉంది. క్షేత్ర స్థాయికి సంబంధించిన పక్కా సమాచారం ప్రభుత్వం వద్ద ఉంటే.. దానికి అనుగుణంగా నిర్ణయాలు తీసుకోవచ్చు. ఇప్పుడు సోషల్ రీ-ఇంజినీరింగ్‌కు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉంది. బీసీ, ఎస్సీల్లో ఉన్న కొన్ని కులాలు చాలా వెనుకబడి ఉన్నాయి. ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా వారికి లబ్ది అందడం లేదు. ఓసీల్లో కూడా ఇంకా ఆర్థికంగా వెనుకబడి వారున్నారు. వారి అవసరాలను గుర్తించాలి. అలాంటి వారిని గుర్తించాలన్నా... వారి వెనుకబాటుతనాన్ని రూపుమాపాలన్నా... సమాచారం అవసరం. రాజకీయంగా పార్టీ యంత్రాంగం నుంచి నేను చేయాల్సింది చేస్తున్నాను. వారిని ఆర్థికంగా, సామాజికంగా ఆదుకోవాలంటే ప్రభుత్వ యంత్రాంగం సమర్థవంతంగా పని చేయాలి. దాని కోసమే సమాచారాన్ని అనుసంధానించే అంశం మీద ఫోకస్ పెట్టాలని చెబుతున్నాను." అని చంద్రబాబు వెల్లడించారు.

**ఉమ్మడి కుటుంబాలే ఆస్తి :**

"ప్రజలే ఆస్తి. వారి ద్వారానే రాష్ట్రాభివృద్ధి, దేశాభివృద్ధి. జనాభా పెరిగితే... సంపద పెరిగే రోజులు వచ్చాయి. ఇది కొనసాగాలంటే.. చక్కటి కుటుంబ వ్యవస్థ ఉండాలి. కలిసి ఉంటే కలదు సుఖం అనే మన సంస్కృతిని మరింతగా ప్రోత్సహించాల్సిన అవసరం ఉంది. కానీ ప్రభుత్వ పథకాల కోసం కుటుంబాలు విడిపోయే పరిస్థితి కొన్ని చోట్ల కనిపిస్తోంది. అలా జరగడం బాధాకరం. ప్రతి కుటుంబ సంతోషాన్ని కోరుకుంటున్న ప్రభుత్వమిది. పథకాల కోసం కుటుంబాలు విచ్ఛిన్నమయ్యే పరిస్థితిని తప్పించాలని భావిస్తున్నాం. దీని కోసం పాపులేషన్ పాలసీని త్వరలో తెస్తాం. అధికారులు ఆ దిశగా కసరత్తు చేయాలి. ఉమ్మడి కుటుంబాలు ఉంటే.. పథకాలు రావనే ఆందోళన లేకుండా ఉండేందుకు అవసరమైతే ప్రభుత్వ సంక్షేమ పథకాలను రీ-డిజైన్ చేస్తాం. లబ్దిదారులకు మరింత మేలు చేకూర్చడంతోపాటు... కుటుంబాలు విడిపోకుండా చూస్తాం." అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీఎస్ విజయానంద్, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## పంటి నొప్పికి ఇంటి చిట్కాలు.. చిటికెలో రిలీఫ్ ఇచ్చేలా.. ఇవి ట్రై చేయండి



పంటి నొప్పి చాలా భయంకరమైన బాధ. ఇది మన రోజువారీ పనులకు అడ్డుపడుతుంది. దీనివల్ల ఏకాగ్రత దెబ్బతింటుంది, నిద్రపట్టదు, ఆహారం సరిగ్గా తీసుకోలేము. ఈ నొప్పి ఒక్కోసారి కొన్ని గంటలపాటు లేదా రోజులపాటు ఉంటుంది. దంతాల సమస్యల వల్ల వచ్చే ఈ నొప్పి నుంచి తాత్కాలికంగా ఉపశమనం పొందడానికి కొన్ని సులభమైన ఇంటి చిట్కాలు చాలా ఉపయోగపడతాయి.పంటి నొప్పి చిన్నదైనా, పెద్దదైనా భరించలేని బాధ. ఇది దంతాల సమస్యల వల్ల వస్తుంది. అకస్మాత్తుగా పంటి నొప్పి మొదలైతే, డాక్టర్ దగ్గరికి వెళ్లడానికి సమయం పట్టవచ్చు. అలాంటి సందర్భాల్లో కొన్ని సహజ చిట్కాలు బాగా పనిచేస్తాయి.పంటి నొప్పి చాలా అసౌకర్యంగా, బాధాకరంగా ఉంటుంది. సాధారణంగా దంత క్షయం, చిగుళ్ల వాపు లేదా దెబ్బతినడం వల్ల ఈ నొప్పి వస్తుంది. డాక్టర్ దగ్గరికి వెళ్లే వరకు నొప్పి నుంచి ఉపశమనం పొందడానికి కొన్ని సులభమైన ఇంటి చిట్కాలు ఇక్కడ ఉన్నాయి.ఉప్పు నీటి చికిత్సఒక గ్లాసు గోరువెచ్చని నీటిలో కొద్దిగా ఉప్పు వేసి పుక్కిలించండి. ఇది నోటిలోని బ్యాక్టీరియాను తొలగించి, చిగుళ్ల వాపును తగ్గిస్తుంది. దీనివల్ల నొప్పి నుంచి తక్షణ ఉపశమనం లభిస్తుంది.లవంగం నూనె అద్భుతంలవంగం నూనెలో యూజినాల్ అనే పదార్థం ఉంటుంది. దీనికి నొప్పిని తగ్గించే గుణం ఉంది. ఒక దూది ఉండను లవంగం నూనెలో ముంచి నొప్పి ఉన్న పంటిపై ఉంచండి. కొన్ని నిమిషాల్లో నొప్పి మాయమవుతుందివెల్లుల్లిజివెల్లుల్లిలో యాంటీబయాటిక్ లక్షణాలు పుష్కలంగా ఉంటాయి. వెల్లుల్లి రెబ్బను మెత్తగా నలిపి, నొప్పి ఉన్న పంటి మీద ఉంచితే మంచి ఫలితం ఉంటుంది. ఇది నోటిలోని హానికరమైన బ్యాక్టీరియాను నిరోధిస్తుంది.ఐస్ ప్యాక్ మాయాజాలంవాపు, నొప్పి ఉంటే ఐస్ ప్యాక్ చక్కగా పనిచేస్తుంది. కొన్ని ఐస్ ముక్కలను ఒక గుడ్డలో చుట్టి, నొప్పి ఉన్న చోట బుగ్గపై ఉంచండి. ఇది వాపును తగ్గించి, నొప్పి నుంచి ఉపశమనం ఇస్తుంది.ఇవి కేవలం చిన్న పాటి హోమ్ రెమిడీస్ మాత్రమే. పంటి నొప్పి తరచుగా వస్తూ భరించలేనంత నొప్పి కలుగుతుంటే వెంటనే వైద్యులను సంప్రదించడం మేలు.

## ఈ విటమిన్ లోపం ఉంటే నిద్ర పట్టదు గాక పట్టదు.. వీటిని ఇలా భర్తీ చేయండి..



ఈ ఆధునిక ప్రపంచంలో నిద్ర పట్టకపోవడం ఒక సాధారణ సమస్యగా మారింది. ఎంతోమంది రాత్రిపూట గంటల తరబడి మెలకువతోనే ఉంటారు. ఈ సమస్యను చాలామంది ఒత్తిడి, రోజువారీ అలసట కారణమని భావిస్తారు. అయితే, నిద్రలేమికి ఇంకో ముఖ్యమైన కారణం శరీరంలో కొన్ని విటమిన్లు, మినరల్స్ లోపం కావచ్చు. ఈ సమస్యలను మనం ఇంట్లో ఉండే పోషకాహారంతో ఎలా పరిష్కరించుకోవచ్చో తెలుసుకుందాం.చాలామందికి నిద్రలేమి ఒక పెద్ద సమస్యగా మారింది. కొందరు గంటల తరబడి పడుకున్నా నిద్ర పట్టదు, మరికొందరికి పదేపదే మెలకువ వస్తుంది. ఈ సమస్యకు చాలామంది ఒత్తిడి, అలసట కారణమని భావిస్తారు. కానీ, దీనికి మరో ప్రధాన కారణం శరీరంలో కొన్ని విటమిన్ల లోపం. వైద్య నిపుణుల ప్రకారం, మంచి, గాఢమైన నిద్రకు కేవలం సుఖవంతమైన పరుపు మాత్రమే కాదు, సరైన పోషణ కూడా ముఖ్యం. కొన్ని పోషకాల లోపం వల్ల నిద్ర చక్రాన్ని నియంత్రించే వ్యవస్థ దెబ్బతింటుంది.మంచి నిద్రకు అవసరమైనవి:విటమిన్ డి: ఈ విటమిన్ మన నిద్ర చక్రాన్ని నియంత్రిస్తుంది. దీని లోపం వల్ల అలసట, నిద్రలేమి సమస్య పెరుగుతుంది. ముఖ్యంగా, ఎండ తక్కువగా తగిలేవారికి ఈ సమస్య ఎక్కువగా ఉంటుంది.విటమిన్ బి12: ఇది మెదడు, నాడీ వ్యవస్థ ఆరోగ్యంగా ఉండటానికి తోడ్పడుతుంది. దీని లోపం వల్ల నిద్రను ప్రేరేపించే మెలటోనిన్ హార్మోన్ సమతుల్యత దెబ్బతింటుంది. దాంతో నిద్ర పట్టడం ఆలస్యం అవుతుంది.మెగ్నీషియం: ఇది విటమిన్ కాకపోయినా, నిద్రతో దీనికి దగ్గర సంబంధం ఉంది. మెగ్నీషియం మెదడును శాంతపరుస్తుంది, కండరాలను రిలాక్స్ చేస్తుంది. దీని లోపం వల్ల నిద్ర నాణ్యత తగ్గుతుంది.లోపాన్ని ఎలా పూరించాలి?విటమిన్ డి కోసం ప్రతిరోజు 20 నిమిషాలు ఎండలో నిలబడండి. పాలు, గుడ్లు, పుట్టగొడుగులు తినండి.విటమిన్ బి12 కోసం పెరుగు, పాలు, గుడ్లు, చేపలు, ఆకుకూరలు తీసుకోండి.మెగ్నీషియం కోసం బాదం, అక్రోట్ లాంటి డ్రై ఫ్రూట్స్, అరటిపండు, ఆకుకూరలు, పప్పులు తినండి.అవసరం అయితే డాక్టర్ సలహా మీద సప్లిమెంట్స్ కూడా తీసుకోవచ్చు.

## గుండె, మెదడు ఆరోగ్యంగా ఉండాలంటే ఏ విటమిన్లు అవసరమో తెలుసా..?

శరీరానికి విటమిన్లు ఎంత అవసరమో అందరికీ తెలిసిందే. కానీ గుండె, మెదడు ఆరోగ్యాన్ని ఒకేసారి మెరుగుపరిచే కొన్ని ముఖ్యమైన విటమిన్లు ఉన్నాయని చాలా కొద్ది మందికి మాత్రమే తెలుసు. గుండె, మెదడు మన శరీరంలో అత్యంత కీలకమైన అవయవాలు. వాటి పనితీరులో చిన్న లోపం వచ్చినా మొత్తం శరీరంపై తీవ్ర ప్రభావం పడుతుంది.సాధారణంగా ప్రజలు గుండె జబ్బులు కేవలం కొలెస్ట్రాల్ లేదా అధిక రక్తపోటు వల్ల మాత్రమే వస్తాయని, మెదడు సమస్యలు ఒత్తిడి వల్ల వస్తాయని అనుకుంటారు. కానీ ఆహారంలో పోషకాల లోపం, ముఖ్యంగా కొన్ని విటమిన్ల కొరత కూడా ఈ అవయవాలను క్రమంగా బలహీనపరుస్తుంది. ఈ లోపాల లక్షణాలు ఆలస్యంగా కనిపిస్తాయి. అప్పటికే పరిస్థితి తీవ్రంగా మారుతుంది. గుండె, మెదడు ఆరోగ్యానికి తోడ్పడే విటమిన్లు ఏంటో ఈ స్టోరీలో తెలుసుకుందాం..విటమిన్ %దీ%12: నాడీ వ్యవస్థకు విటమిన్ %దీ%12 చాలా ముఖ్యమైనది. దీని లోపం వల్ల మతిమరుపు, అలసట, చిరాకు, గందరగోళం వంటి సమస్యలు వస్తాయి. గుండెకు కూడా ఇది చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. ఇది హోమోసిస్టీన్ అనే అమైనో ఆమ్లాన్ని నియంత్రిస్తుంది. హోమోసిస్టీన్ స్థాయిలు పెరిగితే, గుండెపోటు, స్ట్రోక్ వచ్చే ప్రమాదం పెరుగుతుంది. విటమిన్ %దీ%12 ఈ ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది.విటమిన్ %ణ%: విటమిన్ %ణ% కేవలం ఎముకలకే కాకుండా గుండె జబ్బులు, మెదడు పనితీరుకు కూడా అవసరమని పరిశోధనలు చెబుతున్నాయి. ఇది రక్తపోటును నియంత్రించడంలో, నాడీ వ్యవస్థను చురుకుగా ఉంచడంలో సహాయపడుతుంది.ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు: ఇవి మెదడుకు సూపర్‌ఫుడ్ అని చెప్పవచ్చు. ఇవి మెదడు కణాలను మరమ్మతు చేస్తాయి. జ్ఞాపకశక్తిని పెంపొందిస్తాయి. అలాగే గుండెలో రక్తం గడ్డకట్టకుండా నివారించి, రక్త ప్రవాహాన్ని సజావుగా ఉంచుతాయి.విటమిన్ శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్. ఇది వృద్ధాప్య లక్షణాలను తగ్గించడమే కాకుండా, మెదడు కణాలకు నష్టం జరగకుండా కాపాడుతుంది. అంతేకాక, విటమిన్ %జు% హృదయ స్పందన రేటును నియంత్రించడంలో కూడా ఉపయోగపడుతుంది. ఈ విటమిన్ల లోపాన్ని చాలా మంది తేలికగా తీసుకుంటారు. కానీ ఈ చిన్న లోపాలు భవిష్యత్తులో పెద్ద ఆరోగ్య సమస్యలకు దారితీయవచ్చు. పాలు, గుడ్లు, చేపలు, ఆకుపచ్చ కూరగాయలు, గింజలు, మరియు సూర్యకాంతి

## నాయక చవితి నాడు తప్పక తినాల్సిన ఆకు కూర ఇది.. గణపతికి ప్రియమైనది, మనకు ఆరోగ్య



మనకు ఎదురయ్యే అన్ని అడ్డంకులను తొలగించే దేవుడిగా, జ్ఞానం, శ్రేయస్సును ప్రసాదించే భగవంతుడిని గణపతిని పూజిస్తారు. తొమ్మిది రోజుల పాటు ఎక్కడ చూసినా పండుగ వాతావరణం కనిపిస్తుంది. అలాగే, ఆ లంబోధరుడికి ఇష్టమైన రకరకాల వంటకాలు తయారు చేసి ప్రసాదాలు పంపిణీ చేస్తుంటారు. అయితే, వినాయక చవితి రోజున తప్పనిసరిగా ఒక ఆకు కూర వండుకుని తినాలని పెద్దలు చెబుతుంటారు. అదేంటంటే..శ్రావణ మాసం ముగిసిన తరువాత వచ్చేది భాద్రపదం.. ఈ నెల అంటే ప్రతిఒక్కరికీ ఎంతో ఇష్టమైనది. ఎందుకంటే.. భాద్రపద శుక్ల చతుర్థి నాడు జరిగే గణేష్ చతుర్థిని దేశవ్యాప్తంగా భక్తులు ఎంతో ఉత్సాహంతో జరుపుకుంటారు. హిందూ సంప్రదాయంలో అత్యంత పవిత్రమైన పండుగ వినాయక చవితి. మనకు ఎదురయ్యే అన్ని అడ్డంకులను తొలగించే దేవుడిగా, జ్ఞానం, శ్రేయస్సును ప్రసాదించే భగవంతుడిని గణపతిని పూజిస్తారు. తొమ్మిది రోజుల పాటు ఎక్కడ చూసినా పండుగ వాతావరణం కనిపిస్తుంది. అలాగే, ఆ లంబోధరుడికి ఇష్టమైన రకరకాల వంటకాలు తయారు చేసి ప్రసాదాలు పంపిణీ చేస్తుంటారు. అయితే, వినాయక చవితి రోజున తప్పనిసరిగా ఒక ఆకు కూర వండుకుని తినాలని పెద్దలు చెబుతుంటారు. అది తుమ్మికూర తినాలని అంటారు. ఈ కూర వల్ల కలిగే ప్రయోజనాలేంటో చూద్దాం..వర్షాకాలం చివరిలో శరదృతువు ప్రారంభంలో గణేష్ పండుగ ప్రారంభమవుతుంది. ఈ సమయంలో ప్రకృతి స్వయంగా తన రూపాన్ని మార్చుకునేటప్పుడు, మానవ శరీరంలో కూడా కొన్ని మార్పులు సంభవిస్తాయి. జలుబు, దగ్గు, జ్వరం వంటి ఇన్ఫెక్షన్లు సులభంగా వ్యాపిస్తాయి. ఈ సత్యాన్ని గ్రహించిన మన మునులు, ఋషులు శరీర రోగనిరోధక శక్తిని పెంచడానికి సహాయపడే ఆకులను ఈ సమయంలో పూజలో భాగంగా చేసుకున్నారు. వాటిలో తుమ్మికూర (ద్రోణపుష్పి ఆకులు) కూడా ముఖ్యమైనది.గణేశుడికి ద్రోణపుష్పి ఆకును సమర్పించడం భక్తి, విశ్వాసం, అంకితభావాన్ని చూపుతుంది. పూజ తర్వాత దానిని ఆహారంగా తీసుకోవడం కేవలం ఒక సంప్రదాయం మాత్రమే కాదు. ఇది దేవతకు సమర్పించిన వస్తువును పవిత్రమైన నైవేద్యంగా అంగీకరించే సూత్రాన్ని కలిగి ఉంటుంది. దీని వెనుక ఉన్న నమ్మకం ఏమిటంటే దేవుడికి సమర్పించబడినది శరీరానికి ఔషధం. అందువలన, ఈ అభ్యాసం మనల్ని భక్తి మార్గంలో, ఆరోగ్య మార్గంలో నడిపిస్తుంది.రోగనిరోధక శక్తి: ద్రోణపుష్పి ఆకులు వైరస్‌లను, బ్యాక్టీరియాతో పోరాడే లక్షణాలను కలిగి ఉంటాయి. వాటిని తినడం వల్ల జలుబు, దగ్గు, జ్వరాలను నివారించవచ్చు.జీర్ణక్రియ మెరుగుదల: ఇది కడుపును శుభ్రపరుస్తుంది. అజీర్ణం వంటి సమస్యలను తగ్గిస్తుంది.నొప్పి నివారణ: ద్రోణపుష్పి రసం లేదా కషాయం కడుపు వాపు లేదా నొప్పి నుండి ఉపశమనం కలిగిస్తుంది.కాలేయ ఆరోగ్యం: ఇది కాలేయాన్ని శుభ్రపరచడంలో, దాని పనితీరును పెంచడంలో సహాయపడుతుంది.చర్మ వ్యాధుల నివారణ: ద్రోణపుష్పి ఆకుల నుండి తయారు చేసిన పేస్ట్‌ను చర్మానికి పూయడం వల్ల దద్దుర్లు, దురద, ఫంగల్ ఇన్ఫెక్షన్లు మొదలైనవి తగ్గుతాయి.మహిళల సమస్యకు: ముఖ్యంగా ఆడవాళ్లలో నెలసరిలో ఇబ్బందులున్నవారు తుమ్మికూరని తరచూ తినడం వల్ల నెలసరి సజావుగా ఉంటుంది. అంతేకాదు.. వారంలో ఒక్కసారైనా తుమ్మికూరని తింటే.. శరీరంలోని వ్యర్థాలు బయటకు పోతాయి. జీర్ణవ్యవస్థ మెరుగుపడుతుంది.గణేష్ చతుర్థి నాడు ద్రోణపుష్పి ఆకులు తినడం భారతీయ సంస్కృతిలో "ఆహారమే ఔషధం" అనే సూత్రాన్ని గుర్తు చేస్తుంది. మన పూర్వీకులు కనుగొన్న ఈ ఆచారం ఆరోగ్య దృక్పథం పరంగానే కాకుండా, భక్తి దృక్పథం పరంగా కూడా చాలా అర్థవంతమైనది. అందువల్ల పూజలో ఉపయోగించే ఆకులను తినడం ద్వారా మన శరీరాలు ప్రకృతిలో వచ్చే మార్పులకు అనుగుణంగా ఉండేలా చూసుకోవచ్చు.ఈ తుమ్మికూర తినడం పండుగలో ఒక భాగం మాత్రమే కాదు. ఇది ఆధ్యాత్మికత, సంప్రదాయం, ఆరోగ్యంతో ముడిపడి ఉంటుంది. గణేశుడికి సమర్పించిన పవిత్ర ఆకులను తినడం శరీరాన్ని బలపరుస్తుంది. మనస్సును శుద్ధి చేస్తుంది.

## రుచి మాత్రమే కాదు.. ఇది మిమ్మల్ని నిరాశ, ఆందోళన నుంచి బయటపడేసే అద్భుతం



భారతీయులుగా మనం యాలకులను విరివిగా ఉపయోగిస్తాము. స్వీట్ల నుండి టీ వరకు ప్రతి ఆహారంలో దీనిని వాడతాం. అంతే కాదు మౌత్ ఫ్రెషనర్‌గా కూడా యాలకులను వినియోగిస్తాం. కానీ మీకు తెలుసా? ఇది కేవలం రుచికే పరిమితం కాదు. మీరు ఊహించలేని ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉంది.యాలకులు అంటే కేవలం రుచి, సువాసన కోసం మాత్రమే వాడే ఒక మసాలా దినుసు అని చాలా మంది అనుకుంటారు. కానీ యాలకులలో ఉన్న ఆరోగ్య ప్రయోజనాలు తెలిస్తే ఆశ్చర్యపోతారు. వంటల్లోనే కాకుండా రోజూ యాలకులు తినడం వల్ల మన ఆరోగ్యంపై సానుకూల ప్రభావం చూపుతుందని నిపుణులు చెబుతున్నారు. యాలకుల వల్ల కలిగే కొన్ని ముఖ్యమైన ప్రయోజనాలు ఇక్కడ ఉన్నాయి:జీర్ణవ్యవస్థకు మేలుప్రతిరోజు యాలకులను నమలడం లేదా ఆహారంలో భాగంగా తీసుకోవడం వల్ల మన జీర్ణవ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. ఇది కడుపులో గ్యాస్, ఉబ్బరం, అజీర్ణం వంటి సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుంది. జీర్ణక్రియను మెరుగుపరచడానికి యాలకులు ఒక అద్భుతమైన సహజ చికిత్స.రక్తపోటు నియంత్రణయాలకులలో సమృద్ధిగా ఉండే యాంటీఆక్సిడెంట్లు రక్తపోటును నియంత్రించడంలో సహాయపడతాయి. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను కూడా నియంత్రిస్తుంది. అంతేకాకుండా, యాలకులు మనస్సు, శరీరాన్ని ప్రశాంతంగా ఉంచి, ఒత్తిడిని తగ్గిస్తాయి.ఒత్తిడి, ఆందోళనల నుండి ఉపశమనంక్రమం తప్పకుండా యాలకులు తీసుకోవడం వల్ల ఆందోళన, నిరాశ వంటి మానసిక సమస్యల నుండి ఉపశమనం పొందవచ్చు. నీటిలో యాలకులను మరిగించి తాగడం వల్ల మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుంది. యాలకుల సువాసన కూడా మనసుకు ప్రశాంతతను ఇస్తుంది.చర్మ సౌందర్యానికియాలకులలోని యాంటీఆక్సిడెంట్ లక్షణాలు ఫ్రీ రాడికల్స్ వల్ల చర్మానికి కలిగే నష్టాన్ని నివారిస్తాయి. యాలకులు శరీరం నుండి విషపదార్థాలను తొలగించి, చర్మానికి సహజమైన మెరుపును అందిస్తాయి.శ్వాసకోశ సమస్యలకు పరిష్కారంవర్షాకాలంలో వచ్చే దగ్గు, గొంతు నొప్పి సమస్యలకు యాలకుల టీ అద్భుతమైన ఔషధం. యాలకులలోని యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు గొంతు సంబంధిత సమస్యల నుండి ఉపశమనం ఇస్తాయి. అంతేకాకుండా ఇది ఉబ్బసం (ఆస్తమా), బ్రోన్కైటిస్ వంటి శ్వాసకోశ వ్యాధులను కూడా తగ్గిస్తుంది.పీరియడ్స్ నొప్పి నివారణపీరియడ్స్ సమయంలో తీవ్రమైన కడుపు నొప్పి, కండరాల నొప్పులతో బాధపడే మహిళలకు యాలకుల నీరు తాగడం ఎంతో ప్రయోజనకరం. యాలకులలోని యాంటిస్పాస్మోడిక్ లక్షణాలు కండరాల తిమ్మిరిని తగ్గించి, హార్మోన్ల సమతుల్యతకు సహాయపడతాయి. కేవలం వంటల్లోనే కాకుండా, ఆరోగ్య ప్రయోజనాల కోసం కూడా యాలకులను మీ రోజువారీ ఆహారంలో భాగం చేసుకోవడం మంచిది.

## వామ్మో.. పసుపు ఎక్కువగా తింటే అంత డేంజరా..? రోజూ ఎంత తినాలో తెలుసా..?



పసుపులో ఉండే కర్కుమిన్ అనే రసాయనానికి శక్తివంతమైన యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, యాంటీఆక్సిడెంట్ లక్షణాలు ఉంటాయి. దీనిని కీళ్ల నొప్పులు, ఆర్థరైటిస్ వంటి వ్యాధులకు, చర్మ సమస్యలకు, జీర్ణక్రియకు, మెదడు ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి, రోగనిరోధక శక్తిని పెంచడానికి ఉపయోగిస్తారు. అయితే పసుపు ఎక్కువగా తీసుకుంటే ఏమవుతుందో తెలుసా..భారతీయ వంటకాల్లో పసుపుకు ప్రత్యేక స్థానం ఉంది. దాని అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాల వల్ల దీనిని ఆయుర్వేద బంగారం అని కూడా పిలుస్తారు. పసుపులో ఉండే ముఖ్యమైన సమ్మేళనం కర్కుమిన్. దీనికి యాంటీఆక్సిడెంట్, యాంటీ బాక్టీరియల్, యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు ఉంటాయి. ఇది అనేక రకాల వ్యాధులు, ఇన్ఫెక్షన్ల నుండి మనల్ని రక్షిస్తుంది. అయితే పసుపు ఎంత ఆరోగ్యకరమైనదైనా, దానిని అధిక మోతాదులో తీసుకుంటే కొన్ని దుష్ప్రభావాలు ఉంటాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు.పసుపు వల్ల కలిగే ప్రధాన ఆరోగ్య ప్రయోజనాలు:నొప్పి నివారణ: పురాతన కాలం నుండి బెణుకులు, వాపులు, కీళ్ల నొప్పుల చికిత్సలో పసుపును ఉపయోగిస్తున్నారు. ఆర్థరైటిస్ వంటి సమస్యలకు ఇది బాగా పనిచేస్తుంది.గుండె ఆరోగ్యం: పసుపు రక్త నాళాల పనితీరును మెరుగుపరుస్తుంది, చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది.మధుమేహం నియంత్రణ: రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో, ఇన్సులిన్ నిరోధకతను తగ్గించడంలో పసుపు సహాయపడుతుంది. రోగనిరోధక శక్తి పెంపు: ఇది ఇన్ఫెక్షన్లు, కాలానుగుణ వ్యాధులను నివారించి, రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తుంది.అతిగా పసుపు తీసుకోవడం వల్ల కలిగే దుష్ప్రభావాలు:విషపూరితం: అధిక మొత్తంలో శుద్ధి చేసిన కర్కుమిన్ లేదా పసుపును తీసుకోవడం వల్ల ఇది విషపూరితంగా మారవచ్చు. రోజుకు 5-10 గ్రాముల కంటే ఎక్కువ పసుపు తీసుకోకూడదు.జీర్ణ సమస్యలు: ఎక్కువ పసుపు తీసుకుంటే కడుపు నొప్పి, వికారం, తలతిరగడం, లేదా విరేచనాలు వంటి జీర్ణ సమస్యలు వస్తాయి.అలర్జీలు: కొంతమందికి పసుపు అలర్జీని కలిగించవచ్చు. దీని వల్ల చర్మంపై దద్దుర్లు, దురద లేదా కడుపు నొప్పి రావచ్చు.శరీరానికి వేడి: ఆయుర్వేదం ప్రకారం.. పసుపు వేడిని కలిగించే మసాలా. అందుకే వేసవిలో దీనిని తక్కువగా తీసుకోవాలి.బరువు తగ్గడం: బరువు తక్కువగా ఉన్నవారు లేదా బరువు పెరగాలనుకునేవారు అధికంగా పసుపు తీసుకోవడం మంచిది కాదు, ఎందుకంటే ఇది బరువు తగ్గడానికి సహాయపడుతుంది.ఇతర సమస్యలు: డీహైడ్రేషన్, మలబద్ధకం, లేదా పొడి చర్మం సమస్యలు ఉన్నవారు పసుపును నెయ్యి వంటి ఆరోగ్యకరమైన కొవ్వులతో కలిపి మితంగా తీసుకోవాలి.రోజుకు ఎంత పసుపు తినాలి?అధ్యయనాల ప్రకారం.. రోజుకు 500 నుండి 1000 మి.గ్రా పసుపు తీసుకోవడం సురక్షితం. పసుపును మితంగా, వైద్య నిపుణుల సలహా మేరకు తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలను నివారించవచ్చు. మీ ఆరోగ్యానికి సంబంధించిన ఏవైనా సందేహాలు ఉంటే, వైద్యుడిని సంప్రదించడం ఉత్తమం.

## హై బీపీతో ఇబ్బంది పడుతున్నారా..? ఈ ఆహారాలను రోజూ తీసుకుంటే చెక్ పెట్టేయొచ్చు.



ప్రస్తుత రోజుల్లో అధిక రక్తపోటు అనేది చాలా మందిని ఇబ్బంది పెడుతున్న ఆరోగ్య సమస్య. దీని ని పూర్తిగా నయం చేయడం కష్టం అయినా.. ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, సహజ ఆహార పదార్థాల ను డైట్ లో చేర్చుకోవడం ద్వారా నియంత్రించవచ్చు.ప్రస్తుత రోజుల్లో అధిక రక్తపోటు చాలా మందికి ఒక సాధారణ సమస్యగా మారింది. ఇది పూర్తిగా నయం కాకపోయినా, సరైన ఆహారం, వ్యాయామం, ఆరోగ్యకరమైన జీవనశైలితో నియంత్రణలో ఉంచుకోవచ్చు. రక్తపోటును అదుపులో ఉంచడానికి మందులతో పాటు కొన్ని సహజమైన ఆహార పదార్థాలు కూడా చాలా సహాయపడతాయి. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం.పాలకూర (ఆకుకూరలు)పాలకూర, ఇతర ఆకుకూరల్లో పొటాషియం ఎక్కువగా ఉంటుంది. ఈ పోషకం శరీరంలో సోడియం ప్రభావాన్ని తగ్గించి రక్తపోటును అదుపులో ఉంచడానికి తోడ్పడుతుంది.బీట్‌రూట్జిబీట్‌రూట్‌లో నైట్రేట్లు ఉంటాయి. ఇవి రక్తనాళాలను విశ్రాంతి పడేలా చేసి.. రక్తప్రసరణను మెరుగుపరుస్తాయి. రోజు బీట్‌రూట్ జ్యూస్ తాగడం వల్ల రక్తపోటు తగ్గుతుందని పరిశోధనలు చెబుతున్నాయి.అరటి పండుఅరటిపండులో కూడా పొటాషియం అధికంగా ఉంటుంది. రోజూ ఒక అరటిపండు తినడం వల్ల శరీరానికి శక్తి లభించడమే కాకుండా.. గుండె ఆరోగ్యంగా ఉంటుంది.సిట్రస్ పండ్లునారింజ, గ్రేప్‌ఫ్రూట్, నిమ్మ వంటి పుల్లని పండ్లలో విటమిన్ %జ% ఎక్కువగా ఉంటుంది. ఈ విటమిన్ రక్తనాళాలను ఆరోగ్యంగా ఉంచుతుంది. దీంతో రక్తపోటు సహజంగానే తగ్గుతుంది.వెల్లుల్లిజివెల్లుల్లిలో ఉండే పదార్థాలు శరీరంలో నైట్రిక్ ఆక్సైడ్ ఉత్పత్తిని పెంచుతాయి. ఈ నైట్రిక్ ఆక్సైడ్ రక్తనాళాలను సడలించి రక్త ప్రవాహం సాఫీగా జరిగేలా చేస్తుంది.డార్క్ చాక్లెట్డార్క్ చాక్లెట్‌లో ఉండే యాంటీఆక్సిడెంట్లు గుండెకు మేలు చేస్తాయి. అయితే దీన్ని ఎక్కువగా కాకుండా.. తక్కువ మోతాదులో మాత్రమే తినాలి.అధిక రక్తపోటును అదుపులో ఉంచడానికి ఆరోగ్యకరమైన జీవనశైలి చాలా ముఖ్యం. మందులతో పాటు.. పైన చెప్పిన సహజ ఆహారాలను మీ డైట్‌లో చేర్చుకోవడం వల్ల మంచి ఫలితాలు ఉంటాయి. అయితే మీ ఆహారంలో పెద్ద మార్పులు చేయడానికి ముందు తప్పనిసరిగా మీ వైద్యులు లేదా పోషకాహార నిపుణుల సలహా తీసుకోండి.

# కాళేశ్వరం నుంచి బనకచర్ల దాకా..



రాజమండ్రి.. ఈ పేరు తెలుగువారిలో ఒక ప్రత్యేకమైన సాంస్కృతిక భావనను కలిగిస్తుంది. ఇది తెలుగు సినిమాల ప్రభావం వల్ల కావచ్చు. కానీ, వాస్తవానికి కొబ్బరి చెట్లు, పచ్చటి పొలాలు, ప్రవహించే కాలువలు, నీళ్ల ప్రవాహాన్ని నియంత్రించే పాత లాకులతో ఈ ప్రాంతం ప్రకృతి రమణీయతకు పెట్టింది పేరు. మరీ ముఖ్యంగా ఇక్కడి ప్రజల మాటకారితనం, ఆత్మస్థైర్యం కట్టిపడేస్తాయి. సినిమాల్లో ఈ ప్రకృతి రమణీయత ఒక మాయజాలంలా కనిపిస్తుంది. రాజమండ్రి అనగానే మనకు వెంటనే గుర్తుకువచ్చేది.. నిండుగా పారే గోదావరి, ఆ నదిపై విస్తరించిన ఐదు కిలోమీటర్ల పొడవైన రైల్వే బ్రిడ్జి. ఒక్క మాటలో చెప్పాలంటే, మనుషులు, ప్రకృతి మధ్య ఉన్న ఆధ్యాత్మిక అనుబంధానికి ఈ ప్రాంతం ప్రతీక అనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. ధవళేశ్వరం బ్యారేజీ నిర్మాణానికి ముందు ఉభయ గోదావరి జిల్లాలు దుర్భిక్ష ప్రాంతాలుగా ఉండేవి. అభివృద్ధికి దూరంగా ఉండే ఈ ప్రాంతాలు తరచూ కరువు, వరద ప్రభావానికి గురయ్యేవి. 183233లో తీవ్రమైన కరువు, ఆ తర్వాత 183538 మధ్యకాలంలో వరుసగా మూడేండ్లు కరువు, 1839లో తుఫాను, ఆ తర్వాత సంవత్సరాల్లో కూడా విపత్తులు ఆ ప్రాంతాన్ని అతలాకుతలం చేశాయి. వరుస కరువులు, విపత్తుల కారణంగా ఆహారం లేక నిరాశ్రయులై ఆ ప్రాంతంలోని మూడో వంతు ప్రజలు మరణించారు. ఈ కాలాన్ని చరిత్రకారులు 'డొక్కల కరువు'గా (శరీరంలో మాంసం లేకుండా కేవలం ఎముకలు కనిపించే స్థితి) పేర్కొంటారు. ఆ కాలంలో బతుకడానికి పిల్లలను కొన్ని అణాలకే అమ్మేవారని ఒక సందర్భంలో సర్ ఆర్థర్ కాటన్ కుమార్తె ఎలిజబెత్ రీడ్ కాటన్ (లేడీ హోప్) చెప్పారు. ఈ దుస్థితికి విరుద్ధంగా నేడు గోదావరి డెల్టా అత్యంత సారవంతమైన, వ్యవసాయ ఉత్పాదకత కలిగిన ప్రాంతంగా మారింది. ఇది సర్ ఆర్థర్ కాటన్ నిర్మించిన ధవళేశ్వరం ఆనకట్ట వల్లే సాధ్యమైంది. 1847లో ప్రారంభించి, 1852లో పూర్తయిన ఈ ఆనకట్ట ప్రజలను ప్రకృతి వైపరీత్యాల నుంచి కాపాడటమే కాకుండా ఆధునిక సాగునీటి వ్యవస్థకు బాటలు వేసింది. ఆయనను ఇప్పటికీ అక్కడి ప్రజలు ఆరాధిస్తారు.

అయితే, విమర్శనాత్మక దృష్టితో చూస్తే కాటన్ ఈ ఆనకట్టను బ్రిటిష్ ప్రభుత్వ ప్రయోజనాల కోసం నిర్మించారని భావించవచ్చు. వ్యవసాయాన్ని అభివృద్ధి చేసి భూమి శిస్తు ద్వారా ఆదాయాన్ని పెంచడమే ప్రధాన లక్ష్యమని.. కరువు నివారణ, ఈ ప్రాంత అభివృద్ధి ద్వితీయ లక్ష్యాలని విమర్శకులు అంటారు. రాజమండ్రి దగ్గర గోదావరి నది ఏడాది పొడవునా నిండుగా ప్రవహించడానికి ధవళేశ్వరం ఆనకట్ట కారణం. ఇది రాజమండ్రి నుంచి సుమారు తొమ్మిది కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. ఆ ఆనకట్ట లేకుంటే ఒక్కసారి ఆ ప్రాంతాన్ని ఊహించుకోండి. ఇక్కడ గమనించాల్సిన విషయం ఏమంటే.. తెలంగాణ అంతటా గోదావరిపైన ఇలాంటి బ్యారేజీలను నిర్మించి ఉంటే రాజమండ్రి వంటి అనేక సాంస్కృతిక కేంద్రాలతో తెలంగాణ విలసిల్లేది. అయితే, కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులో భాగంగా బ్యారేజీలు నిర్మించినప్పటికీ, అవి రాజకీయ క్రీడలో పావులుగా మారడం తెలంగాణ చేసుకున్న దురదృష్టకరం. తెలంగాణకు దక్కాల్సిన గోదావరి జలాలు రాజకీయాల వల్ల తెలంగాణ రైతాంగానికి అందకపోవడం మన దౌర్భాగ్యం. ఇక్కడ ఇంకో ఉదాహరణ కూడా చెప్పుకోవాలి. అది ఉమ్మడి ఏపీలో నిర్మించిన నాగార్జున సాగర్ ప్రాజెక్ట్. దీన్ని నిర్మించకముందు కృష్ణా, గుంటూరు, ప్రకాశం జిల్లాలు కరువుతో అల్లాడేవి. ఆ జిల్లాల ప్రజలు తక్కువ జీవన ప్రమాణాలతో బాధపడేవారు. గోదావరి జిల్లాలతో పోలిస్తే ఈ జిల్లాల రాజకీయ, సాంస్కృతిక ప్రాబల్యం కూడా చాలా తక్కువ. అయితే, ఈ ప్రాజెక్టును నిర్మించాక ఈ జిల్లాలు సామాజిక, ఆర్థికపరంగానే కాదు, రాజకీయపరంగానూ అసాధారణమైన వృద్ధి సాధించాయి.

ఈ ప్రాంతం అభివృద్ధి ప్రధానంగా కుల రాజకీయాలు, మీడియా, చలనచిత్ర పరిశ్రమలో కులాధిపత్యానికి దారితీసింది. కాళేశ్వరం, బనకచర్లపై నేడు చర్చ జరుగుతున్న నేపథ్యంలో ధవళేశ్వరం, నాగార్జునసాగర్ ప్రాజెక్టుల పోలిక, వాటి వల్ల జరిగిన మార్పులపై చర్చించాల్సిన ఆవశ్యకత ఎంతో ఉన్నది. నీటిపారుదల ప్రాజెక్టులు ఆ ప్రాంత ఆర్థిక, సామాజిక స్థితిగతులను మెరుగుపరచడమే కాకుండా, రాజకీయ ప్రాబల్యాన్ని, సాంస్కృతిక ఆధిపత్యాన్ని పెంచడానికి కూడా దోహదపడతాయి. ధవళేశ్వరం ప్రాజెక్టు ద్వారా ఆర్థికంగా ఎదిగిన ఉభయ గోదావరి జిల్లాలు మద్రాస్-ఆంధ్ర రాజకీయాలను ప్రభావితం చేయగా, నాగార్జునసాగర్ ప్రాజెక్టు ద్వారా అభివృద్ధి చెందిన కృష్ణా-గుంటూరు జిల్లాలు ఉమ్మడి ఏపీ రాజకీయాలను శాసించాయి. ఉభయ గోదావరి జిల్లాలు గాని, కృష్ణా-గుంటూరు జిల్లాలు గాని ఆయా ప్రాంతాల్లో నీటిపారుదల ప్రాజెక్టులు నిర్మించకముందు తెలంగాణలోని ఏ ఒక్క జిల్లా కంటే కూడా ముందంజలో లేవనే విషయాన్ని తెలంగాణ ప్రజలు, ముఖ్యంగా రైతులు గుర్తించాలి. ఖర్చు లేకుండా సాగు నీరు లభ్యమవడంతో ఈ జిల్లాల్లో వ్యవసాయం లాభసాటిగా మారింది. వ్యవసాయంలో వచ్చిన 'మిగులు' ద్వారా వారి రాజకీయ ఆధిపత్యం పెరిగింది. నీటిపారుదల ప్రాజెక్టులు లేకుండా రాజకీయ నాయకత్వం బలపడదు. ఈ కోణంలో ఆలోచిస్తే కాళేశ్వరాన్ని విఫల ప్రాజెక్టుగా చూపెట్టడం ఒక రాజకీయ వ్యూహంగా కనిపిస్తున్నది. కాళేశ్వరంపై లేనిపోని ఆరోపణలు చేయడం, దుష్ప్రచారం చేయడం, తద్వారా దానిపై నిరర్థక ప్రాజెక్టుగా ముద్ర వేసి తెలంగాణ అభివృద్ధిని అడ్డుకోవడం వారి మొదటి లక్ష్యం. రెండవది, ఆర్థికంగా ఎదగకుండా చేసి తెలంగాణపై వెనుకబడిన ప్రాంతంగా ముద్రవేసి, ఇక్కడి ప్రజలను శాశ్వతంగా ఆత్మన్యూనతాభావంలో ఉంచడం.

ఇక బనకచర్ల విషయానికి వద్దాం. బనకచర్ల ప్రాజెక్టు నిర్మించనున్న ప్రాంతం, అంతర్-బేసిన్ జలాల మళ్లింపు, ఈ ప్రాజెక్టు ప్రతిపాదిత సమయంపై తెలంగాణవాదులు ఎక్కువగా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. 'మిగులు జలాలు' అనే భావనను తెలంగాణ నీటిపారుదల ఇంజినీర్లు వ్యతిరేకిస్తున్నారు. చివరి ప్రాజెక్టును దాటిన తర్వాత నదిలో లభ్యమయ్యే నీటిని 'మిగులు'గా పరిగణించాలని ఇంజినీర్లు వాదిస్తున్నారు. ఈ లెక్కన గోదావరి విషయంలో ధవళేశ్వరం బ్యారేజీని దాటిన తర్వాతే పారే జలాలలను మిగులుగా పేర్కొనాలి. అందువల్ల మిగులు జలాలపై ఆధారపడి నిర్మించే ఏ ప్రాజెక్టు అయినా ధవళేశ్వరం దిగువన ఉండాలే తప్ప, ఎగువన కాదని వారు వాదిస్తున్నారు. అట్లాగే, ఎగువ ఉన్న నదీ పరీవాహక తీర రాష్ట్రాల అవసరాలు పూర్తిగా తీర్చకుండా అంతర్-బేసిన్ మళ్లింపు జరగకూడదని వారు గట్టిగా వాదిస్తున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పాలకుల పుణ్యమాని తెలంగాణలో దశాబ్దాల తరబడి గోదావరి ఎండిపోయింది. గోదావరి వల్ల తెలంగాణకు ఇసుమంతైనా ప్రయోజనం కలగలేదు. అందుకే, స్వరాష్ట్రంగా ఏర్పడిన తర్వాత తెలంగాణ ప్రభుత్వం తన సాగు, తాగునీటి అవసరాలను తీర్చుకునేందుకు కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించింది. ప్రస్తుతం కాళేశ్వరం చుట్టూ జరుగుతున్న పరిణామాలు, రాజకీయ వివాదాలన్నీ పలు అనుమానాలను లేవనెత్తుతున్నాయి. గోదావరి నీటిని ఇలాగే వదిలేయడం ద్వారా ఏపీకి లబ్ధి చేకూర్చడం, ఇతర నదీ బేసిన్లకు జలాలను తరలించడం దీని వెనుక ఉన్న ఉద్దేశమని తెలుస్తున్నది. తమిళనాడులో ఓట్లు కొల్లగొట్టడానికి బనకచర్ల ద్వారా పెన్నా, తూతపూర్చు బేసిన్లకు గోదావరి నీటిని మళ్లిస్తున్నట్టయితే తెలంగాణకు జరిగే నష్టం అంతా ఇంతా కాదు. అది తరతరాలకు శాపంగా మారుతుంది. ఎందుకంటే పోతిరెడ్డిపాడు ఉదాహరణ మన కండ్లముందే ఉన్నది. కాళేశ్వరం నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం అణా పైసా ఇవ్వలేదు. అయినా తెలంగాణ ప్రభుత్వమే పూర్తిగా తన సొంత వనరులతో ఈ ప్రాజెక్టును నిర్మించుకున్నది. నయా పైసా ఇవ్వకపోగా కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు కాళేశ్వరం ద్వారా తెలంగాణకు అందుతున్న నీటిని ఇతర రాష్ట్రాల ప్రయోజనాల కోసం మళ్లించాలని చూస్తున్నది. తెలంగాణ జలాల విషయంలో 'అమ్మ పెట్టదు అడుక్కుతిననివ్వదుట' అన్నట్టుగా కేంద్రం వ్యవహరిస్తున్నది.

బనకచర్లకు సంబంధించి మరో అతిపెద్ద సమస్య ఏమంటే.. పక్షపాత ధోరణిని అవలంబిస్తున్న మీడియా, వాటిలో వస్తున్న కథనాలు. ఈ మీడియా ఎలాంటిదో అర్థం చేసుకునేందుకు కాళేశ్వరం విషయంలో జరిగిన విమర్శలు, దుష్ప్రచారమే చక్కని ఉదాహరణ. ఆర్థికంగా ఈ ప్రాజెక్టు సాధ్యపడుతుందా? ఆర్థిక భారం, స్థిరత్వం, పర్యావరణానికి జరిగే నష్టం, ప్రాజెక్టు వల్ల ముంపు, అటవీ సంరక్షణ, ముఖ్యంగా తెలంగాణకు నీళ్లు ఎందుకు అవసరమనే ప్రాథమిక ప్రశ్న సహా అనేక అంశాలపై దుష్ప్రచారం చేస్తూ ఈ మీడియా ప్రశ్నలు లేవనెత్తింది. తెలుగు, ఇంగ్లిష్ ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియాలో ఇలాంటి ప్రశ్నలతో కూడిన కథనాలే ఎక్కువగా కనిపించాయి. ప్రధానమైన ప్రశ్నలు ఏమంటే.. నీళ్లను లిఫ్ట్ చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం ఎందుకు అంతగా ఖర్చు చేస్తున్నది? అందుకు అవసరమైన విద్యుత్తు భారాన్ని ఎందుకు మోయాలి? తెలంగాణను తరతరాలుగా కరువు ప్రభావిత ప్రాంతంగా ఉంచాలనుకోవడమే వారి ఉద్దేశమని సుస్పష్టం. పెరిగిన నీటిపారుదల వసతి అధిక వరి సాగుకు దారితీస్తుందని, తద్వారా గ్రీన్‌హౌస్ వాయు ఉద్గారాలకు పెరుగుతాయని కొందరు నిపుణులు వాదించడం విడ్డూరం. అటవీ భూములు మునిగిపోవడాన్ని ప్రస్తావిస్తూ పర్యావరణ ఆందోళనలను లేవనెత్తారు. అయితే, ఎక్కడ కూడా ఉమ్మడి ఏపీలో తెలంగాణ దశాబ్దాలుగా ఎదుర్కొన్న నిర్లక్ష్యం గురించి గాని, గోదావరి జలాల్లో తెలంగాణకు రావాల్సిన వాటా గురించి గాని ప్రస్తావించలేదు. తెలుగు, ఆంగ్ల మీడియాలో కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణాన్ని సమర్థిస్తూ ఒక్క కథనం కూడా ప్రచురితం కాలేదు. దీంతో జాతీయ ఆంగ్ల మీడియాలోనూ ఇలాంటి కథనాలే వచ్చాయి. నేటికీ కాళేశ్వరం వల్ల తెలంగాణలో జరిగిన మార్పు గురించి దేశ ప్రజలకు తెలియదు. ఈ ప్రతికూల ప్రచారం జాతీయ నిపుణులు, కేంద్ర పాలనా యంత్రాంగం, ట్రిబ్యునళ్లు, ఇతర వర్గాల వరకు అంతకంతకూ వ్యాపించింది. ధవళేశ్వరం లేదా నాగార్జునసాగర్ వంటి ప్రాజెక్టుల ప్రభావం నీళ్లకు అతీతంగా ఉంటుంది. అది మేధో మూలధనాన్ని సృష్టిస్తుందని గుర్తించడం చాలా ముఖ్యం. తెలంగాణ విషయంలో కాళేశ్వరానికి మద్దతిచ్చే నిపుణులు, మేధావుల గొంతుకలు జాతీయ చర్చలో చాలా తక్కువగా వినిపించాయి. పక్షపాత మీడియా సంస్థలు వారి గొంతుకలను నొక్కివేశాయి. అందుకే దుష్ప్రచార కథనాలు ఈ చర్చలో ఎక్కువగా ఆధిపత్యం చెలాయించాయి. ఇప్పుడు బనకచర్ల విషయానికి వద్దాం. నేడు దేశంలో ఎక్కువగా వినిపిస్తున్న మాట బనకచర్ల. ఆ ప్రాజెక్టు ఆర్థికంగా సాధ్యపడుతుందా? దాని ఆర్థిక భారం మాటేమిటి? నదీ పరీవాహక ప్రాంతం వెలుపల నీళ్లను ఎందుకు మళ్లిస్తున్నారు? అంత అత్యవసరం ఏమొచ్చింది? అని తెలంగాణ ప్రజలు, ముఖ్యంగా రైతాంగం నిలదీస్తున్నది. కాళేశ్వరం విషయంలో తీవ్ర చర్చనీయాంశమైన నీటిని ఎత్తిపోసే ఖర్చు గురించి ఇప్పుడు ఏ ఒక్క మేధావి కూడా గొంతు పెగలడం లేదు. పర్యావరణ సమస్య ఇప్పుడు అకస్మాత్తుగా తక్కువ ప్రాధాన్యాంశంగా మారిపోయింది. ప్రతిపాదిత పైప్‌లైన్లు నల్లమల అటవీ ప్రాంతం నుంచి వెళ్తాయి. దాని వల్ల సున్నితమైన పర్యావరణ వ్యవస్థ దెబ్బతింటుంది. భారీ జలాశయాల నిర్మాణం వల్ల అక్కడి స్థానికులు నిరాశ్రయులవుతారు. కాళేశ్వరంపై విమర్శలు గుప్పించిన న్యాయ నిపుణులు, విద్యావేత్తలు, హక్కుల కార్యకర్తలు సహా పౌర సమాజం ఇప్పుడు బనకచర్ల విషయంలో మౌనం దాల్చడం ఆందోళనకరం. ఈ గొంతుకలన్నీ మూగబోవడంతో బనకచర్ల పట్ల తెలంగాణ అభ్యంతరాలను నొక్కిపెట్టడం ద్వారా ఒక వర్గం మీడియా పక్షపాత ధోరణిని అవలంబిస్తున్నది. బనకచర్ల విషయంలో ఇలాంటి ఆందోళనలను లేవనెత్తితే వాటిని అభివృద్ధి నిరోధకులుగా అభిప్రాయాలుగా, రాజకీయ ప్రేరేపితమైనవిగా ఈ మీడియా తోసిపుచ్చుతున్నది.

ఇప్పుడు కూడా తెలంగాణకు బనకచర్ల ఏ విధంగా నష్టం చేస్తుందో తెలియజేయకుండా దాని వల్ల ఆంధ్రకు కలిగే ఉపయోగాల గురించి ఎక్కువగా ప్రస్తావిస్తున్నది. అదీ తెలంగాణ ఎడిషన్లలో. ఇది బానిస మనస్తత్వాలపై ప్రయోగించే సాధనం. తన అవసరాలు, తను ఏం కోల్పోతున్నాడో బానిసకు తెలియకుండా దాచిపెట్టి.. యజమాని, ఆయన కుటుంబ అవసరాలను ప్రముఖంగా చూపెట్టే ప్రయత్నంలో బానిసను త్యాగాల దిశగా నడిపించే ప్రయత్నం జరుగుతుంది. పోతిరెడ్డిపాడు విషయంలో అదే జరిగింది. ఇప్పుడు బనకచర్ల విషయంలో అదే జరుగుతున్నది.

మహబూబ్ నగర్, నల్లగొండ, ఖమ్మం రైతులను విస్మరించి కరువు జిల్లాల పేరుతో కృష్ణా నీళ్లను ఏపీకి తరలించినట్టు.. ఇప్పుడు అదే ప్రాతిపదికన తెలంగాణ రైతుల ప్రయోజనాలను తక్కువ చేసి చూపుతూ బేసిన్‌లో లేని రైతుల ప్రయోజనాలే ముఖ్యమన్నట్టు వార్తలు ప్రచురిస్తున్నారు. కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ గురించి ఈ మీడియా రాసిన వార్తలను మనం చూశాం. కాళేశ్వరానికి వ్యతిరేకంగా జాతీయ నిపుణులు మొదలుకొని అనామకులు చెప్పే విషయాల వరకు మొదటి పేజీల్లో ఏ విధంగా ప్రచురించారో గుర్తుచేసుకోవాలి. ఎక్కడా వినపడని, చదువని వాదనలను కాళేశ్వరంపై ప్రచురించారు. టీవీల్లో ప్రసారం చేశారు. జల నిపుణులుగా చెప్పుకొనే వ్యతిరేకుల అభిప్రాయాలకు ఇచ్చిన విలువ కాళేశ్వరం వల్ల ఒనగూడే ప్రయోజనాలకు ఈ మీడియా ఇవ్వలేదు. నరనరానా తెలంగాణ అంటే వ్యతిరేకత నింపుకొన్న ఒక మేధావి వర్గం కాళేశ్వరం వల్ల కళ్లకు కనిపిస్తున్న అభివృద్ధిని విస్మరించింది. వారికే ఈ మీడియా పెద్దపీట వేస్తున్నది. ముఖ్యంగా వారి అభిప్రాయాలను ప్రచురిస్తున్నాయి ఈ పత్రికలు. టీవీల్లో చూపిస్తున్నారు. కాళేశ్వరం విషయంలో అదే జరుగుతున్నది. కాళేశ్వరం, బనకచర్ల కథనాల్లో మనకు ఎంతో వైవిధ్యం కనిపిస్తుంది. తెలంగాణను కించపరచడం, తెలంగాణ ప్రయోజనాలను తక్కువ చేయడం, తెలంగాణను ఆర్థికంగా దెబ్బతీయడమే ఈ వర్గం మీడియా లక్ష్యం. తాము చదివే పత్రికలు, చూసే టీవీ చానళ్లు చాలా అరుదుగా తమ సమస్యలను ప్రస్తావిస్తాయని తెలంగాణ రైతు లు గుర్తించాలి. తాము చెప్పింది, చూపించిందే ముఖ్యమైన అంశమని భావించేలా ఈ పక్షపాత మీడియా తెలంగాణ ప్రజలపై తమ అభిప్రాయాలను రుద్దుతుంది. తెలంగాణ ప్రాజెక్టులను విస్మరించే మీడియా, వార్తాపత్రిక లు.. తెలంగాణ ప్రయోజనాలను సమర్థించే పత్రికల కంటే ఎక్కువగా ప్రాచు ర్యం పొందడం మన దురదృష్టకరం.

## ఎరుపు రంగు పాలకూరతో ఎన్నో లాభాలు..

## తరచూ తినాల్సిందే..!



మనకు అందుబాటులో ఉన్న అనేక రకాల ఆకుకూరల్లో పాలకూర కూడా ఒకటి. దీన్ని తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయన్న విషయం అందరికీ తెలిసిందే. పాలకూరను తింటే అనేక పోషకాలు కూడా లభిస్తాయి. అయితే పాలకూర పేరు చెప్పగానే ఆకుపచ్చ రంగులో ఉండే ఆకులే ఊహకు వస్తాయి. కానీ మీకు తెలుసా ? ఇందులోనూ అనేక వెరైటీలు ఉన్నాయి. వాటిల్లో ఎర్ర పాలకూర కూడా ఒకటి. ఇది ముదురు ఊదా రంగులోనూ ఉంటుంది. మార్కెట్‌లో మనకు ఈ పాలకూర కూడా లభిస్తుంది. ఎరుపు రంగు పాలకూరలో ఆంథో సయనిన్స్ అధికంగా ఉంటాయి. అందుకనే ఆ కూరకు ఎరుపు రంగు వస్తుంది. ఆకుపచ్చ రంగు పాలకూరలాగే ఎరుపు రంగు పాలకూర కూడా మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. దీన్ని కూడా తరచూ ఆహారంలో భాగం చేసుకోవాలని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.

### యాంటీ ఆక్సిడెంట్లు అధికం..

ఎరుపు రంగు పాలకూరలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇందులో బీటా సయనిన్స్, ఆంథో సయనిన్స్ సమృద్ధిగా ఉంటాయి. ఇవి ఆకుపచ్చ పాలకూరలో ఉండవు. అందువల్ల ఎరుపు రంగు పాలకూరను తింటే యాంటీ ఆక్సిడెంట్లను అధిక మొత్తంలో పొందవచ్చు. ఇవి మన శరీరంలో ఉండే ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. దీంతో కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. వయస్సు మీద పడడం వల్ల వచ్చే వృద్ధాప్య చాయలు తగ్గుతాయి. ముఖంపై ఉండే ముడతలు తగ్గిపోతాయి. దీంతో ముఖం కాంతివంతంగా మారుతుంది. యవ్వనంగా కనిపిస్తారు. ఈ పాలకూరను తింటే ఆక్సీకరణ ఒత్తిడి తగ్గుతుంది. దీంతో అంతర్గతంగా ఏర్పడే వాపులు తగ్గుతాయి. దీని వల్ల గుండె పోటు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు.

### గుండె ఆరోగ్యానికి..

ఎరుపు రంగు పాలకూరలో నైట్రేట్స్ అధికంగా ఉంటాయి. ఇవి మన శరీరంలో నైట్రిక్ ఆక్సైడ్‌గా మారుతాయి. నైట్రిక్ ఆక్సైడ్ వల్ల రక్త నాళాలపై పడే ఒత్తిడి తగ్గి రక్త నాళాలు ప్రశాంతంగా మారుతాయి. రక్త నాళాలు వెడల్పు అవుతాయి. దీంతో రక్త సరఫరా మెరుగు పడుతుంది. దీని వల్ల గుండెపై పడే భారం తగ్గుతుంది. ముఖ్యంగా బీపీ నియంత్రణలో ఉంటుంది. హైబీపీ ఉన్నవారు ఈ పాలకూరను తింటుంటే ఎంతగానో ఫలితం ఉంటుంది. దీని వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హృదయ సంబంధిత వ్యాధులు రాకుండా చూసుకోవచ్చు. ఈ పాలకూరను తింటే శరీరంలోని కణాలకు ఆక్సిజన్, పోషకాలు సరిగ్గా లభిస్తాయి. దీంతో నీరసం, అలసట తగ్గుతాయి. ఈ పాలకూరను తినడం వల్ల కొలెస్ట్రాల్ స్థాయిలు అదుపులో ఉంటాయి.

### శరీర శక్తి సామర్థ్యాలకు..

రోజూ శారీరక శ్రమ లేదా వ్యాయామం చేసేవారు ఎరుపు రంగు పాలకూర జ్యూస్‌ను తాగుతుంటే ఎంతగానో ప్రయోజనం ఉంటుంది. దీని వల్ల శరీరం కోల్పోయిన శక్తిని తిరిగి పొందుతుంది. దీంతో ఉత్సాహంగా మారుతారు. మళ్లీ యాక్టివ్‌గా పనిచేస్తారు. శరీర శక్తి సామర్థ్యాలు పెరుగుతాయి. కండరాలకు మరమ్మత్తులు జరుగుతాయి. కండరాలు త్వరగా కోలుకుని శక్తిని పుంజుకుంటాయి. దీంతో మళ్లీ దృఢంగా మారుతారు. యాక్టివ్‌గా ఉంటారు. ఎరుపు రంగు పాలకూరలో ఫైబర్ కూడా అధికంగానే ఉంటుంది. ఇది మలబద్ధకాన్ని తగ్గిస్తుంది. జీర్ణ వ్యవస్థలో మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందేలా చేస్తుంది. దీంతో జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. ఈ పాలకూర జ్యూస్‌ను రోజూ తాగడం వల్ల షుగర్ లెవల్స్ నియంత్రణలో ఉంటాయి. డయాబెటిస్ ఉన్నవారికి ఎంతగానో మేలు జరుగుతుంది. ఇలా ఎరుపు రంగు పాలకూరతో అనేక లాభాలను పొందవచ్చు. కనుక దీన్ని తరచూ తినాలి.

# బ్రహ్మ ముహూర్తం.. భలే లాభం!



బ్రహ్మ ముహూర్తంలో నిద్ర లేవడం మంచిదని ఇంట్లో పెద్దలు చెబుతారు. ఈ సమయంలో చదివితే బాగా గుర్తుంటుందని బడిలో టీచర్లూ చెబుతుంటారు. సూర్యోదయానికి గంటన్నర ముందు నుంచి 48 నిమిషాల సమయాన్ని బ్రహ్మ ముహూర్తంగా పేర్కొంటారు పెద్దలు. ఈ సమయంలో నిద్ర లేచినంత మాత్రాన అద్భుతాలు జరిగిపోవు. కానీ, ఈ వేళను సమర్థంగా వాడుకుంటే.. బోలెడన్ని ప్రయోజనాలు ఉన్నాయని నిపుణుల మాట. బ్రహ్మ ముహూర్తంలో నిద్ర లేవడం వల్ల పరిసరాల్లో ఎటువంటి అలజడి ఉండదు. చుట్టూ ప్రశాంతంగా ఉంటుంది. రోజు తేలికగా మొదలైందన్న భావన కలుగుతుంది. మానసిక, భౌతిక పరిస్థితులు అనుకూలంగా ఉండటం వల్ల మనసు చదువుపై కేంద్రీకృతం అవుతుంది. ఆయుర్వేద శాస్త్రాల ప్రకారం బ్రహ్మ ముహూర్తంలో లేవడం వల్ల వాత, పిత్త, కఫ దోషాలు తొలగిపోతాయి. దీన్ని అలవాటుగా మార్చుకుంటే జీర్ణక్రియలు సాఫీగా సాగుతాయి. రక్తప్రసరణ మెరుగవుతుంది. రోగనిరోధక వ్యవస్థ అనేకరెట్లు బలపడుతుంది. బ్రహ్మ ముహూర్తంలోనే నిద్రలేచేవాళ్లు సూర్యోదయం తర్వాత ఆరుబయటికి వస్తారు. దీంతో ఉదయకాంతి శరీరంపై ప్రసరిస్తుంది. ఆహ్లాదకరమైన పరిసరాలను చూడటం వల్ల సెరటోనిన్ హార్మోన్ విడుదలవుతుంది. ఈ హార్మోన్ మానసికోల్లాసాన్ని పెంచుతుంది. చికాకు, బెంగ వంటి మానసిక భారాలను తగ్గిస్తుంది. ఆందోళన కూడా తగ్గుతుంది. త్వరగా నిద్ర లేవడం వల్ల తెల్లవారాక వాకింగ్, రన్నింగ్, జాగింగ్ చేయడానికి కావాల్సినంత సమయం ఉంటుంది. అలాగే రోడ్లు, పార్కులు, పరిసరాలు అనుకూలంగా ఉంటాయి. సూర్యోదయ సమయంలో వాహనాల రద్దీ ఉండదు. పరిశ్రమలు మూసి ఉంటాయి. గాలిలో ఆక్సిజన్ అధికంగా ఉంటుంది. ఊపిరితిత్తుల సామర్థ్యం పెంచుకోవడానికి, దీర్ఘ శ్వాస సాధన చేసేవారికి ఇది అనుకూల సమయం. త్వరగా నిద్రలేవడం వల్ల వ్యక్తిగత క్రమశిక్షణ అలవడుతుంది. కాబట్టి రోజువారీ పనులు ముందుగా మొదలుపెడతారు. అలాగే ముందుగానే పూర్తిచేస్తారు. కాబట్టి సక్సెస్ రేటు పెరుగుతుంది.

# తనదాకా వస్తే గానీ..



ఓ మహిళ ఒక రోజు గాంధీజీ వద్దకు వచ్చారట. గాంధీజీతో తన గోడు ఇట్లా వెళ్లబోసుకున్నారట. 'బాపూజీ.. నా కుమారుడు నిత్యం బెల్లం తింటున్నాడు. ఎంత చెప్పినా వినడం లేదు. మీరు చెప్తే వింటాడని మీ వద్దకు తీసుకొచ్చాను' అని ఆమె చెప్పారట. అయితే తనకు ఓ వారం రోజుల సమయం కావాలని ఆమెను గాంధీజీ అడిగారట. అంత వ్యవధి ఎందుకని గాంధీజీని తన అనుచరులు అడిగారట. వారం రోజుల తర్వాత ఆ బాలుడిని పిలిపించి బెల్లం తినొద్దని గాంధీజీ చెప్పి పంపించారట. తనకూ బెల్లం తినే అలవాటు ఉన్నది కాబట్టే, తాను మారిన తర్వాత గానీ ఇతరులకు నీతులు చెప్పొద్దనే ఉద్దేశంతోనే తాను మొదట ఆ బాలునికి దీని గురించి చెప్పలేదని గాంధీజీ తన అనుచరులకు చెప్పారట. అంటే తాను పాటించకుండా ఏ విషయం ఇతరులకు చెప్పొద్దని గాంధీజీనే చెప్పారు. ఇదంతా ఇప్పుడెందుకు అంటే మీడియా గొంతు నొక్కేస్తున్నారని గతంలో చెప్పిన మన ముఖ్యమంత్రి ఇప్పుడు అదే మీడియా విషయంలో, ప్రధానంగా జర్నలిస్టుల విషయంలో వ్యవహరిస్తున్న తీరు గురించి చెప్పేందుకే ఈ ఉపోద్ఘాతం. రాష్ట్ర ముఖ్యమంత్రి తాను విపక్షంలో ఉన్నప్పుడు మీడియా హక్కుల గురించి మాట్లాడారు. జర్నలిస్టులకు అండగా ఉంటానన్నారు. నాడు ప్రభుత్వాన్ని ప్రశ్నించాలని చెప్పిన ఆయన ఇప్పుడు తనను ప్రశ్నిస్తున్నవారిని అసలు జర్నలిస్టులే కాదంటున్నారు. అంతేకాదు, మీడియా మీట్‌లో ముందు వరుసలో కాలు మీద కాలేసుకొని కూర్చుని తమకు నమస్కారం పెట్టాలనే ధోరణిలో జర్నలిస్టులు ఉంటున్నారని ఎద్దేవా చేస్తూ, అలాంటివారి చెంప చెల్లుమనిపించాలన్నారు. అంతేకాదు, కొందరు సోషల్ మీడియా జర్నలిస్టులుగా చెలామణి అవుతున్నారని కూడా ఫైరయ్యారు. 'అ ఆ'లు కూడా రానివారు తాము జర్నలిస్టులమ ని చెప్పుకొంటున్నారని సెలవిచ్చారు. బీఆర్ఎస్ హయాంలో ప్రభుత్వ పాలన గురించి సోషల్ మీడియాను అడ్డుపెట్టుకొని కొందరి చేత పనిగట్టుకుని దుష్ప్రచారం చేయించిన ఆయనకు నాటి మీడియా ఎంతో నచ్చింది. అప్పట్లో ఏ ఆధారాలు లేకుండానే బురదజల్లిన ప్రస్తుత అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రస్తుత ముఖ్యమంత్రి సహా నాడు వాటిని ప్రసారం చేసిన జర్నలిస్టు సమూహాల గురించి ఆహా ఓహో అంటూ కొనియాడారు. కానీ, ప్రస్తుతం అధికారంలోకి రాగానే అవే వేళ్లు తన వైపునకు చూపేసరికి అసెంబ్లీ సాక్షిగా బట్టలూడదీసి జర్నలిస్టులను కొట్టాలంటున్నారు. తమ సమస్యలను చెప్పుకోవడానికి ఒక వేదికగా నిలిచే ప్రెస్ క్లబ్‌ను కల్లు కాంపౌండ్, పబ్బులతో పోల్చడం ముఖ్యమంత్రికే చెల్లింది. 2023 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సందర్భానికి ముందు కొందరు సోషల్ మీడియా జర్నలిస్టులు నాటి బీఆర్ఎస్ ప్రభుత్వంపై తమ ఇష్టానుసారంగా మాట్లాడారు. అప్పుడు సంతో షపడిన ఇదే సీఎం, ఇప్పుడు కస్సుబుస్సులా డుతున్నారు. తన దాకా వస్తే ఇలా ఉంటుం దా? కొందరు సోషల్ మీడియా జర్నలిస్టులు, మీలాంటి రాజకీయ నాయకుల ప్రయోజనాల కోసం పనిచేస్తే జర్నలిస్టు సమాజమంతా తప్పు చేసినట్టు మాట్లాడటం, చులకనభావంతో చూడ టం సరికాదు. జర్నలిస్టులు అనేవాళ్లను సమాజంలో చెడుగా చూపించే ప్రయత్నాన్ని మీరు పనిగట్టుకుని చేయడాన్ని జర్నలిస్టులు గాని, జర్నలిస్టు సంఘాలు గాని సహించవు. మన సీఎం మాత్రమే కాదు, ఆయన పాత మిత్రులు, ఆ మిత్రులకు తోడైన కొందరు కొత్త మిత్రులు.. అందరూ మీడియాపై విరుచుకుపడుతున్నవారే. ఎటొచ్చి జర్నలిస్టులే ఎటూ కాకుండాపోతున్నారు. రాహుల్‌గాంధీ నిత్యం ప్రజాస్వామ్యం గురించి, భావప్రకటనా స్వేచ్ఛ గురించి మాట్లాడుతున్నారు. చేతిలో రాజ్యాం గం పుస్తకాన్ని పట్టుకొని తిరిగే ఆయనకు ఆ రాజ్యాంగం కల్పించిన ఆర్టికల్ 19(1)(ఏ) భావప్రకటనాస్వేచ్ఛ గురించి బాగా తెలుసు కాబట్టి, మీడియాకు స్వేచ్ఛ ఉండాలని కోరుకుంటున్నారు. తన గురించి ఎవ్వరు , ఏం మాట్లాడినా ఫర్వాలేదంటున్నారు. తనకు నచ్చిన విధంగా ముందుకెళ్తానని చెప్తున్నారు. కానీ, మన సీఎం మాత్రం, వాళ్ల అధినాయకుడి బాట కు భిన్నంగా వ్యవహరిస్తున్నట్టు స్పష్టంగా అర్థమవుతున్నది. ఏడాదిన్నరలోనే తమను ప్రశ్నించిన జర్నలిస్టులపై ప్రభుత్వం ఏ విధంగా వ్యవహరించిందో మన కండ్లముందున్నది. ఒక చెం ప కొడితే మరో చెంప చూపించాలనే గాంధీజీ సిద్ధాంతాన్ని కాంగ్రెస్ పార్టీ ఏనాడో గాలికి వదిలేసింది. అయితే మన ముఖ్యమంత్రి గాంధేయ మార్గంలో నడుస్తున్నానని బయటకు చెప్తూనే అనేక చోట్ల ఆవేశంతో మాట్లాడే మాట లు యథావిధిగా మీడియా ప్రసారం చేస్తే మాత్రం సదరు ముఖ్యమంత్రికి చిర్రెత్తుకొస్తుంది. పలు సభల్లో ఆయన మాట్లాడుతూ పేగులు మెడలో వేసుకుంటానని, బట్టలూడదీసి కొడతానన్నారు. ఆ మాటలను యథావిధిగా ప్రసారం చేస్తే జర్నలిస్టులపై విరుచుకుపడ్డారు. ప్రభుత్వ పాలన జనరంజకంగా ఉంటే జర్నలిస్టులు అదే విషయాన్ని రాస్తారు. లేదు, ప్రజా కంటకంగా పాలన సాగుతుంటే దానిని ప్రశ్నల రూపంలో సంధించి పాలకులకు తెలిసివచ్చేలా చేస్తుంటా రు. పాలకులనేవారు సద్విమర్శలను, సూచన రూపంలో వచ్చే వార్తలను అనుకూల దృక్పథంతో తీసుకోవాలి. అంతేకానీ, మీడియా సం స్థలు తమకు బాకా ఊదాలని, ఇంద్రుడు చం ద్రుడు అని పొగడాలని, తాము ఏం చేసినా ఏ నిర్ణయం తీసుకున్నా అదే సరైనదన్న రీతిలో వార్తలు కవర్ చేయాలని భావించడం పెద్ద తప్పు. తమ తప్పులను సరిచేసుకోకుండా మీడియాపైనా, జర్నలిస్టులపైనా విరుచుకుపడటం ఈ మధ్య ప్రతీ ఒక్కరికి ఫ్యాషన్‌గా మారింది. ఏ విభాగంలోనైనా ఒక్కరో, ఇద్దరో తప్పులు చేస్తుంటారు, అంతమాత్రాన మొత్తం ఆ విభాగానికే అంటగట్టడం, తక్కువ చేసి మాట్లాడటం ఏలికలకు తగదు. సమాజంలో గౌరవప్రదమైన వృత్తిగా భావించే జర్నలిజం, ఆ వృత్తిని ఆధారంగా చేసుకొని జీవిస్తున్న జర్నలిస్టులపై చులకనాభావం తగదు. రాజ్యాంగం కల్పించిన భావప్రకటనా స్వేచ్ఛకు రాజకీయులు ప్రతిబంధకాలుగా మారడం మంచిది కాదు.

# మార్కెట్‌కు ఈవీ కిక్.. త్వరలో విడుదలకానున్న బెస్ట్ టూ వీలర్స్ ఇవే



దేశ మార్కెట్ లో ఎలక్ట్రిక్ స్కూటర్ల హవా కొనసాగుతోంది. పట్టణాలు, పల్లెలు అనే తేడా లేకుండా అన్ని చోట్లా ఇవి పరుగులు తీస్తున్నాయి. కొత్త గా ద్విచక్ర వాహనం కొనుగోలు చేయాలనుకునే వారితో పాటు పాత వాహనాన్ని మార్చాలనుకునే వారు కూడా ఎలక్ట్రిక్ స్కూటర్లపై ఆసక్తి చూపుతున్నారు. ప్రస్తుతం మార్కెట్ లో అనేక బ్రాండ్ల ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలు అందుబాటులో ఉన్నాయి. భారతదేశంలో అందుబాటులో ఉన్న ఉన్న ఈవీ స్కూటర్లు స్టైల్, కంఫర్ట్, మన్నిక, రేంజ్ విషయంలో ఒకదానితో ఒకటి పోటీ పడుతున్నాయి. మీరు కూడా ఎలక్ట్రిక్ వాహనం తీసుకోవాలనుకుంటే ఇదే మంచి అవకాశం. అలాగే మరికొన్ని స్కూటర్లు కూడా ఈ ఏడాది చివరిలో, వచ్చే ఏడాది విడుదల కానున్నాయి. ఈ నేపథ్యంలో కొత్తగా మార్కెట్ లోకి రానున్న స్కూటర్ల వివరాలు, ధరను తెలుసుకుందాం.గోగోరో 2 సిరీస్‌గోగోరో 2 సిరీస్ ఎలక్ట్రిక్ స్కూటర్ ను 2026 మార్చిలో విడుదల చేయనున్నారు. దీని ధర సుమారు రూ.1.50 లక్షల వరకూ ఉండవచ్చని భావిస్తున్నారు. సుమారు 170 కిలోమీటర్ రేంజ్ వస్తుంది. దీనిలోని లిథియం %-% అయాన్ బ్యాటరీని ఇంట్లో చార్జింగ్ చేసుకోనవసరం లేదు. స్వాపింగ్ స్టేషన్ కు వెళ్లి క్షణాల్లో మార్చు కోవచ్చు. సుమారు 122 కిలోల బరువుంటే ఈ స్కూటర్.. టెక్నాలజీని ఇష్టపడే వారికి బాగా నప్పుతుంది. ముఖ్యంగా నగరంలో ప్రయాణానికి అనువుగా ఉంటుంది.సుజుకీ బర్గ్ మాన్ ఎలక్ట్రిక్‌సుజుకీ నుంచి బర్గ్ మాన్ పేరుతో పెట్రోల్ వెర్షన్ వెహికల్ గతంలోనే విడుదలైంది. ఆ వెర్షన్ ను ఇప్పుడు ఎలక్ట్రిక్ విభాగంలో తీసుకువస్తున్నారు. ఈ ఏడాది సెప్టెంబర్ లో ఈ స్కూటర్ విడుదలవుతుందని అంచనా. దీనిలో 4 కేడబ్ల్యూ బ్యాటరీ ఏర్పాటు చేశారు. సింగిల్ చార్జిపై సుమారు 90 కిలోమీటర్లు పరుగులు తీస్తుంది. ఈ ఎలక్ట్రిక్ స్కూటర్ ధర రూ.1.20 లక్షల వరకూ ఉండవచ్చు.ఇవి కూడా చదవండిఆధునిక ఫీచర్లు, లేటెస్ట్ టెక్నాలజీతో రూపొందిస్తున్న వెస్పా ఎలక్ట్రిక్ స్కూటర్ 2026 మార్చిలో మార్కెట్ లోకి విడుదల కానుంది. స్టైల్ తో పాటు సౌకర్యం కోరుకునే వారికి చాలా బాగుంటుంది. కేవలం 3.5 గంటల్లో బ్యాటరీని పూర్తిస్థాయిలో చార్జింగ్ చేసుకోవచ్చు. సుమారు వంద కిలోమీటర్ల రేంజ్ ఇస్తుంది. గంటకు గరిష్టంగా 70 కిలోమీటర్ల వేగంతో ప్రయాణం చేయవచ్చు. దీని ధర రూ.1.70 లక్షల వరకూ ఉంటుందని అంచనా.విడా వీఎక్స్2అత్యంత తక్కువ ధరకే లభిస్తున్న ఎలక్ట్రిక్ స్కూటర్లలో విడా వీఎక్స్2 ఒకటి. కేవలం రూ.70 వేల కంటే తక్కువ ధరకే అందుబాటులోకి తీసుకువచ్చారు. దీనిలో వీఎక్స్2 గో, వీఎక్స్2 ప్లస్, వీఎక్స్2 ప్రో అనే వేరియంట్లు ఉన్నాయి. వేరియంట్ల వారీగా బ్యాటరీ సామర్థ్యం మారుతూ ఉంటుంది. కాంపాక్ట్ డిజిటల్, భౌతిక కీ ఫీచర్లు ఉన్నాయి. ఈ స్కూటర్ ప్రస్తుతం మార్కెట్ లో అందుబాటులో ఉంది.గోగోరో క్రాస్ ఓవర్‌గోగోరో క్రాస్ ఓవర్ స్కూటర్ ఈ ఏడాది డిసెంబర్ లో విడుల అవుతుందని మార్కెట్ నిపుణుల అంచనా. దీని ధర రూ.1.20 లక్షల వరకూ ఉండొచ్చని భావిస్తున్నారు. పూర్తిస్థాయి సింగిల్ చార్జిపై సుమారు 111 కిలోమీటర్ల వరకూ ప్రయాణం చేయవచ్చు. గంటకు గరిష్టంగా 60 కిలోమీటర్ల వేగంతో పరుగులు తీస్తుంది. విద్యార్థులు, ఉద్యోగస్తులకు చక్కగా సరిపోతుంది. అన్ని రకాల రోడ్లపై ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రయాణం చేయవచ్చు.

# పెరగనున్న క్యాబ్ చార్జీలు.. వినియోగదారులపై అదనపు భారం



ఈ మార్గదర్శకాలను మూడు నెలల్లోపు అమలు చేయాలని మంత్రిత్వ శాఖ రాష్ట్రాలకు సూచించింది. కస్టమర్లపై అదనపు భారం పడకుండా, పోటీని తగ్గించకుండా సహేతుకమైన ఛార్జీలను నిర్ధారించడం దీని ఉద్దేశ్యం. ఇది కాకుండా డ్రైవర్ బుకింగ్‌ను అంగీకరించి ఎటువంటి..కాదేది సామాన్యుడి పై ఆర్థిక భారాలకు అనర్హం అన్నట్లు ఉన్నాయి పరిస్థితులు..ఒకప్పుడు విమానాలు..ఆ తరువాత రైళ్లు..ఇప్పుడు క్యాబ్ సర్వీసులు ఎంటా అనుకుంటున్నారా అదే డైనమిక్ ప్రైసింగ్.. యస్ ఇప్పుడు క్యాబ్ సర్వీసులకు డైనమిక్ ప్రైసింగ్ అమలులోకి వచ్చింది.. ఓలా,ఉబర్, రాపిడో సర్వీసులు పీక్ అవర్స్ లో రెట్టింపు ఛార్జీలు వేసేందుకు కేంద్ర రవాణా శాఖ అనుమతినిచ్చింది. దీంతో క్యాబ్ వినియోగదారులకు రవాణా ఛార్జీలు మరింత పెరగనున్నాయి%ౌ%ఇప్పటి వరకు విమానాలు,రైళ్ల కే పరిమితమైన డైనమిక్ ప్రైసింగ్ క్యాబ్ సర్వీసులకు అమలులోకి వచ్చింది..కనీస ధరకు అదనంగా రెండు రెట్లు ఛార్జీలు వసూలు చేసుకునేందుకు ఓలా , ఉబర్ , ర్యాపిడో క్యాబ్ సంస్థలకు కేంద్రం అనుమతి ఇచ్చింది%ౌ%ఈ నెల నుంచి ఇది అమలులోకి వచ్చింది.ఇది కూడా చదవండి: %ఎఱతీఖశ్రీ ఎఱఱవశీ%: అనుకున్నదొక్కటి.. అయ్యిందొక్కటి.. రీల్స్ చేద్దామని వెళ్తే.. చివరికి జరిగిందిదే2025 మోటార్ వెహికల్ ఎగ్రిగేటర్ గైడ్‌లైన్స్‌ను మార్చిన భారత ప్రభుత్వం నూతన రవాణా విధానం ప్రకారం ఈ నిర్ణయం తీసుకుంది. ఇందులో గరిష్ట సర్జ్ ప్రైసింగ్ మునుపటి 1.5 రెట్ల నుండి 2 రెట్లకు పెంచింది..ఇది పీక్ గంటల్లో ఎక్కువ డిమాండ్ ఉన్నప్పుడు క్యాబ్ సంస్థలు డైనమిక్ ఫేర్ (రెట్టింపు ఛార్జ్) అమలు చేసేందుకు అనుమతి ఇచ్చింది. అధిక డిమాండ్ ఉన్న సమయాల్లో కస్టమర్లకు వెంటనే క్యాబ్ అందించేందుకు ఇది సహాయపడుతుందని చెబుతున్నారు.ఇవి కూడా చదవండివంట పాత్రలు జిడ్డుగా మారుతున్నాయా? చిటికెలో శుభ్రం చేసే డైనమిక్ ప్రైసింగ్ అంటే ఏమిటి?డైనమిక్ ప్రైసింగ్ అంటే డిమాండ్ మరియు సరఫరా పరిస్థితులను బట్టి ధరలను మార్చే పద్ధతి. ఉదాహరణకు, రాత్రి సమయంలో టాక్సీలకు డిమాండ్ ఎక్కువగా ఉంటే, ధరలు పెరుగుతాయి. ఇది డ్రైవర్లు వినియోగదారులకు అదనపు సేవలు అందించడానికి ప్రోత్సాహకంగా పనిచేస్తుంది. ఈ మార్పు మధ్యతరగతి మరియు తక్కువ ఆదాయం గల వ్యక్తులకు భారం. ఎందుకంటే పీక్ గంటల్లో ధరలు ఎక్కువగా ఉంటాయి. సామాన్యులకు భారం తప్పదు.

## జీతం కన్నా ముందే లోన్

# ఈఎంఐ తేదీ వచ్చేస్తోందా.. ఇలా చేస్తే నో టెన్షన్




రాకేష్ ఒక కంపెనీలో సూపర్ వైజర్ గా పనిచేస్తున్నాడు. బ్యాంకులో హోమ్ లోన్ తీసుకుని నగరంలో ఒక ఫ్లాట్ కొనుగోలు చేసి, భార్యా పిల్లలతో జీవిస్తున్నాడు. ప్రతి నెలా అతడికి వచ్చే జీతం నుంచి హోమ్ లోన్ ఈఎంఐలు కట్ అవుతున్నాయి. మిగిలిన జీతంతో హాయిగా జీవనం సాగుతోంది. అతడికి ప్రతినెలా ఒకటో తేదీ జీతం పడుతుంది. అందుకునే 3వ తేదీని ఈఎంఐకి గడువుగా పెట్టుకున్నాడు.ఇటీవల కంపెనీలో జరిగిన మార్పుల నేపథ్యంలో జీతం ప్రతి నెలా ఐదో తేదీ జమ చేస్తున్నారు. అంటే జీతం కన్నా ముందుగానే ఈఎంఐ తేదీ వచ్చేస్తోంది. దీంతో డబ్బులు సర్దుబాటు చేయడానికి రాకేష్ తీవ్ర ఇబ్బందులు పడేవాడు. అనంతరం సహోద్యోగుల సలహాతో ఈఎంఐ తేదీని 8వ తేదీకి మార్చుకున్నాడు. ఒక్క రాకేష్ కి మాత్రమే కాదు అందరికీ ఇలాంటి అవకాశం ఉంది. అది ఎలా చేయాలనే వివరాలు ఇప్పుడు తెలుసుకుందాం.బ్యాంకులో రుణం తీసుకుని ప్రతి నెలా వాయిదాలు కట్టడం ప్రారంభించిన తర్వాత, ఈ వాయిదా తేదీని మార్చుకునే అవకాశం రుణగ్రహీతలకు ఉంది. కానీ దానికి కొన్ని నిబంధనలు ఉన్నాయి.హెచ్ డీఎఫ్ సీ, ఎస్బీఐ, ఐసీఐసీఐ వంటి బ్యాంకులు ఈఎంఐ తేదీని మార్చుకోవడానికి అనుమతి ఇస్తాయి. అంటే ఈఎంఐ తేదీని రీషెడ్యూల్ చేసుకోవచ్చు. అయితే ఈ అవకాశం రుణకాలంలో ఒక్కసారి మాత్రమే ఉంటుంది.కొందరు డిజిటల్ రుణదాతలు మాత్రం ఇలాంటి మార్పులకు అంగీకరించరు. ఎందుకంటే ఒక్కసారి మీ ఈఎంఐ తేదీని ఫిక్స్ చేశాక, ఆ ప్రాసెస్ లాక్ అయిపోతుంది. మీరు ప్రతినెలా ఆ తేదీన వాయిదా కట్టాల్సిందే.అందరు రుణగ్రహీతలకు ఇలా ఈఎంఐని మార్చుకునే అవకాశం ఉండదు. ఇప్పటికే వాయిదాలను గడువు అనంతరం కట్టి ఉంటే వర్తించదు. మీ లావాదేవీల నిర్వహణ సక్రమంగా ఉంటేనే అంగీకరిస్తారు. లేకపోతే మీ అభ్యర్థన తిరస్కరిస్తారు.ఈఎంఐ తేదీ మార్పునకు సంబంధించి బ్యాంకుల వారీగా కొన్ని నిబంధనలు ఉంటాయి. ప్రాసెసింగ్ ఫీజులు, డాక్యుమెంట్ చార్జీలు వసూలు చేస్తారు. కాబట్టి ముందుగానే వాటిని తనిఖీ చేసుకోవాలి.ప్రయోజనాలుజీతం పడిత తర్వాత ఈఎంఐ షెడ్యూల్ తేదీ పెట్టుకుంటే రుణగ్రహీతకు మానసిక ప్రశాంతత లభిస్తుంది. తేదీ దాటిపోతుందనే ఒత్తిడి ఉండదు.ఆలస్య రుసుముల బాధ ఉండదు, చెక్కులు బౌన్స్ కావు. జరిమానాలు చెల్లించే అవసరం ఉండదు.క్రెడిట్ స్కోర్ పై ఎలాంటి ప్రతికూల ప్రభావం పడదు. ప్రతి నెలా సమయానికి వాయిదాలు చెల్లిస్తే స్కోర్ ఇంకా మెరుగవుతుంది.మీ బడ్జెట్ ను చక్కగా ప్లాన్ చేసుకోవచ్చు. ఈఎంఐలకు పోను మిగిలిన మొత్తంలో ఇంటిని నడుపుకోవచ్చు.క్రెడిట్ స్కోర్ పెరగడం వల్ల భవిష్యత్తులో తక్కువ వడ్డీకే ఎక్కువ మొత్తంలో రుణం పొందే అవకాశం ఉంటుంది.

# బ్యాంకు ఖాతాదారులకు శుభవార్త చెప్పిన ఆర్‌బీఐ.. కేవైసీ కష్టాలకు చెక్




భారతదేశంలో బ్యాంకింగ్ రంగం రోజురోజుకూ వృద్ధి చెందుతుంది. ముఖ్యంగా బ్యాంకింగ్ రంగంలో వచ్చిన టెక్నాలజీ మార్పుల వల్ల నగదు లావాదేవీలు సులభం అయ్యాయి. అయితే బ్యాంకుల ఖాతాదారులకు కేవైసీ అప్‌డేట్ అనేది పెద్ద సమస్యగా మారుతుంది. తాజాగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కేవైసీ కష్టాలకు చెక్ పెట్టేలా కీలక నిర్ణయం తీసుకుంది. కేవైసీ విషయంలో ఆర్‌బీఐ తీసుకున్న నిర్ణయం గురించి మరిన్ని వివరాలను తెలుసుకుందాం.రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తాజాగా కస్టమర్ వివరాలను అప్‌డేట్ చేసే ప్రాసెస్‌ను మరింత సులభతరం చేసింది. కేవైసీ వివరాలను అప్‌డేట్ చేయాల్సిన ప్రతిసారీ మీ బ్యాంక్ బ్రాంచు సందర్శించాల్సిన అవసరం లేదని పేర్కొంది. కేవైసీ అప్‌డేట్‌కు సహాయం చేయడానికి ఆర్‌బీఐ బిజినెస్ కరస్పాండెంట్లకి అనుమతి ఇచ్చింది. ఈ బీసీల్లో ఎన్‌జీఓలు, స్వయం సహాయక బృందాలు, మైక్రో ఫైనాన్స్ సంస్థలు వంటివి ఉన్నాయి. ఇకపై మీరు సమీపంలోని అధీకృత బీసీను సందర్శించడం ద్వారా మీ కేవైసీ అప్‌డేట్ చేసుకోవచ్చని ఆర్‌బీఐ పేర్కొంది. మీరు కేవలం మీ చిరునామా మాత్రమే మారాలని కోరుకుంటే ఒక సాధారణ స్వీయ ప్రకటన ద్వారా అడ్రస్ అప్‌డేట్ చేసుకోవచ్చని పేర్కొంది. కేవైసీ సమస్యల కారణంగా చాలా మంది ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ పథకాలు లేదా స్కాలర్‌షిప్స్ నుంచి డబ్బు పొందడంలో జాప్యాన్ని ఎదుర్కొంటున్నారు. ఈ కొత్త వ్యవస్థ ప్రతి ఒక్కరూ తమ వివరాలను అప్‌డెటెడ్‌గా ఉండేలా చూసుకోవడంతో పాటు మరిన్ని సౌకర్యాలను పొందేలా చేస్తుందని బ్యాంకింగ్ రంగ నిపుణులు చెబుతున్నారు. బ్యాంకు ఖాతాదారులు దగ్గరల్లోని బీసీలను సందర్శించి కేవైసీ అప్‌డేట్ చేసుకోవచ్చు. మీ అప్‌డేటెడ్ వివరాలను అందించి బయోమెట్రిక్ ఆధారిత ఈ-కేవైసీ ఉపయోగించి మీ గుర్తింపును ప్రామాణీకరించుకోవచ్చు. సంబంధిత రసీదు తీసుకొని మీ బ్యాంక్ నుండి నిర్ధారణ కోసం వేచి ఉండాలి. అయితే కేవైసీ అప్డేట్ గడువు ముగిసేలోపు మూడు రిమైండర్లను పంపాలని బ్యాంకులను ఆర్‌బీఐ స్పష్టం చేసింది. ఈ రిమైండర్లలో కనీసం ఒకటి భౌతికగా ఉండాలని పేర్కొంది. గడువు తేదీ తర్వాత కూడా బ్యాంకులు ఖాతాదారులకు లేఖలు లేదా సందేశాలతో గుర్తు చేస్తూనే ఉండాలి. గ్రామీణ మరియు సెమీ అర్బన్ ప్రాంతాలలో ప్రత్యేక కేవైసీ అప్‌డేట్ శిబిరాలను నిర్వహించాలని బ్యాంకులకు ఆర్‌బీఐ సూచించింది. పెండింగ్‌లో ఉన్న వివరాలను అప్‌డేట్ చేయడంతో పాటు ఇన్ యాక్టివ్ అకౌంట్స్‌ను తిరిగి యాక్టివేట్ చేయాలని కోరింది. బ్యాంకింగ్ సేవలను క్రమబద్ధీకరించడంలో ఈ-కేవైసీ కీలక పాత్ర పోషిస్తోందని, కాబట్టి ఖాతాదారులు కూడా తమ కేవైసీను అప్‌డేట్ చేసుకోవాలని స్పష్టం చేసింది.

## కొత్తగా ఉద్యోగంలో చేరేవారికి మోడీ సర్కార్ అదిరిపోయే శుభవార్త.. కొత్త స్కీమ్!




ఈ పథకం మోడీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఒక చొరవ. ఇది ప్రైవేట్ రంగంలో ఉపాధి కల్పనను ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ పథకం ప్రధానంగా కంపెనీలు, ఎక్కువ మంది ఉద్యోగులను నియమించుకునేలా ప్రోత్సహిస్తుంది. అలాగే ప్రతిగా వారికి ప్రభుత్వ సబ్సిడీ లేదా ఆర్థిక ప్రయోజనాలు..కేంద్ర ప్రభుత్వం ప్రజల ప్రయోజనాల కోసం ఒక కొత్త పథకాన్ని తీసుకువచ్చింది. ఇది అందరికీ ప్రయోజనం చేకూరుస్తుంది. ఇది ఉపాధికి సంబంధించిన ప్రభుత్వం ప్రోత్సాహక పథకం. ఈ పథకం పేరు ఎంప్లాయ్‌మెంట్ లింక్డ్ ఇన్సెంటివ్ (%జుూ×%). దేశంలో నిరుద్యోగం రోజురోజుకూ పెరుగుతోంది. యువత చదువుతున్నారు. కానీ ఆ తర్వాత వారు ఉద్యోగం కోసం వెతుక్కోవాల్సి ఉంటుంది. దీన్ని దృష్టిలో ఉంచుకుని మోడీ ప్రభుత్వం కెబినెట్‌లో %జుూ×% పథకాన్ని ఆమోదించింది. ఈ పథకం కింద యువతకు ఉద్యోగాలు ఎలా లభిస్తాయో, ప్రయోజనాలు ఏమిటి? ఈ పథకానికి ఎవరు దరఖాస్తు చేసుకోవచ్చో తెలుసుకుందాం? పథకం మోడీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఒక చొరవ. ఇది ప్రైవేట్ రంగంలో ఉపాధి కల్పనను ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ పథకం ప్రధానంగా కంపెనీలు, ఎక్కువ మంది ఉద్యోగులను నియమించుకునేలా ప్రోత్సహిస్తుంది. అలాగే ప్రతిగా వారికి ప్రభుత్వ సబ్సిడీ లేదా ఆర్థిక ప్రయోజనాలు అందుతాయి. ఈ పథకం కింద రాబోయే 2 సంవత్సరాలలో 3.5 కోట్లకు పైగా ఉద్యోగాలు సృష్టించబడతాయి. వీటిలో దాదాపు 2 కోట్ల మంది యువతకు మొదటిసారి ఉద్యోగాలు లభిస్తాయి. ఈ పథకం 1 ఆగస్టు 2025 నుండి 31 జూలై 2027 వరకు సృష్టించబడిన ఉద్యోగాలకు వర్తిస్తుంది.ఇది కూడా చదవండి: %ఎఱతీఖశ్రీ ఎఱఱవశీ%: అనుకున్నదొక్కటి.. అయ్యిందొక్కటి.. రీల్స్ చేద్దామని వెళ్తే.. చివరికి జరిగిందిదేఈ పథకాన్ని కేంద్ర బడ్జెట్ సందర్భంగా ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారు. ఈ పథకం కింద దాదాపు లక్ష కోట్ల రూపాయలు ఖర్చు చేయనున్నారు. దేశ ఆర్థిక వేగాన్ని వేగవంతం చేయడం, యువతకు ఉపాధి అవకాశాలను అందించడం మరియు 'కార్మిక మార్కెట్'ను అధికారికీకరించడం వైపు ఈ పథకం ఒక ముఖ్యమైన అడుగు.ప్రయోజనం ఏమిటి? పథకం కింద మొదటిసారి ఉద్యోగంలో చేరిన వారికి ప్రభుత్వం రెండు విడతలుగా రూ.15,000 వరకు ప్రోత్సాహకాలను అందిస్తుంది. ఉద్యోగంలో చేరిన 6 నెలల తర్వాత మొదటి విడత, 12 నెలల తర్వాత రెండవ విడత అందిస్తుంది. ఈ ప్రోత్సాహక మొత్తాన్ని రూ.లక్ష వరకు జీతం ఉన్న ఉద్యోగులకు కూడా అందిస్తారు.ఇది కూడా చదవండి:: రైతులకు గుడ్‌న్యూస్.. పీఎం కిసాన్ 20వ విడత వచ్చేది అప్పుడే..!దీనితో పాటు మరిన్ని ఉద్యోగాలను సృష్టించడానికి కంపెనీలకు 2 సంవత్సరాల పాటు ప్రత్యేక ప్రోత్సాహకాలు కూడా అందుతాయి. వారికి ప్రతి నెలా రూ. 3,000 లభిస్తాయి. మొత్తంమీద ఈ పథకం ముఖ్యంగా ఇటీవల ఉపాధి పొందిన లేదా మహమ్మారి తర్వాత నిరుద్యోగులుగా మారిన యువతకు ప్రయోజనకరంగా ఉంటుంది.ఎవరు దరఖాస్తు చేసుకోవచ్చు?ఈ ప్రభుత్వ పథకాన్ని ఎవరైనా సద్వినియోగం చేసుకోవచ్చు. ఎందుకంటే ప్రస్తుతం దీనికి ఎటువంటి అర్హత నిర్ణయించలేదు. అంటే, నిరుద్యోగులందరూ ఉపాధి పొందిన తర్వాత ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవచ్చు.

## 80 గంటల బ్యాటరీతో రికార్డు!.. ఈ హెడ్ ఫోన్స్ ధర ఎంతో తెలుసా?



నథింగ్ సంస్థ భారత మార్కెట్లో తన ఉనికిని మరింత చాటుకుంది. ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న నథింగ్ ఫోన్ 3 తో పాటు, సంస్థ తొలిసారిగా తమ బ్రాండ్ పై రూపొందించిన హెడ్‌ఫోన్లను కూడా విడుదల చేసింది. నథింగ్ హెడ్‌ఫోన్ (1) పేరుతో విడుదలైన ఈ హెడ్‌ఫోన్లు, ఒకే ఛార్జ్‌పై ఏకంగా 80 గంటల ప్లేబ్యాక్ సమయాన్ని అందించగల సామర్థ్యంతో వినియోగదారులను ఆశ్చర్యపరుస్తున్నాయి.నథింగ్ సంస్థ తన సరికొత్త ఉత్పత్తులతో భారత మార్కెట్లోకి అడుగుపెట్టింది. ఎంతోమంది వినియోగదారులు ఎదురుచూస్తున్న నథింగ్ ఫోన్ 3 తో పాటు, సంస్థ తొలి హెడ్‌ఫోన్ నథింగ్ హెడ్‌ఫోన్ (1) ను కూడా ఆవిష్కరించింది. ఈ హెడ్‌ఫోన్ ఏకంగా 80 గంటల ప్లేబ్యాక్ సమయం అందిస్తూ వినియోగదారులను ఆకట్టుకుంటోంది. అత్యాధునిక ఫీచర్లు, వినూత్న డిజైన్‌తో మార్కెట్లో సంచలనం సృష్టించడానికి సిద్ధంగా ఉన్న ఈ ఉత్పత్తుల పూర్తి వివరాలు ఇప్పుడు తెలుసుకుందాం.నథింగ్ హెడ్‌ఫోన్ (1) ప్రత్యేకతలునథింగ్ హెడ్‌ఫోన్ (1) లో 40 మి.మీ డైనమిక్ డ్రైవర్లు ఉన్నాయి. వీటిని %ఖజుఖీ% ప్రత్యేకంగా ట్యూన్ చేసింది. ఇందులో 1040%పొూష్ట్ర% లిథియం-అయాన్ బ్యాటరీని అమర్చారు. యాక్టివ్ నాయిస్ క్యాన్సిలేషన్ లేకుండా 80 గంటలు, %ూచీజ% ఆన్ చేసి 35 గంటల ప్లేబ్యాక్ సమయం లభిస్తుంది.రియల్-టైమ్ అడాప్టివ్ %ూచీజ%, ట్రాన్స్‌పరెన్సీ మోడ్ ఈ హెడ్‌ఫోన్ ప్రత్యేకతలు. ఛార్జింగ్ స్థితిని తెలిపే %ూజుణ% ఇండికేటర్లు, ఆన్-హెడ్ డిటెక్షన్, లో-లాగ్ మోడ్ వంటి అత్యాధునిక ఫీచర్లు ఉన్నాయి. కనెక్టివిటీకి బ్లూటూత్ 5.3 తో పాటు 10 మీటర్ల పరిధిని కలిగి ఉంది. డ్యూయల్ కనెక్షన్లు, గూగుల్ ఫాస్ట్ పెయిర్, మైక్రోసాఫ్ట్ స్విఫ్ట్ పెయిర్ కు మద్దతు ఇస్తుంది. %ఞూ%52 రేటింగ్ తో ధూళి, నీటి నిరోధకత కలిగి, నిత్యం వాడకానికి అనుకూలంగా ఉంటుంది.ధర, లభ్యతనథింగ్ హెడ్‌ఫోన్ (1) రెండు రంగుల్లో లభిస్తుంది: నలుపు, తెలుపు. దీని ధర రూ. 21,999. అయితే, జూలై 15, 2025 నాడు రూ. 19,999 కి లభిస్తుంది. %ూదీజ% బ్యాంక్ క్రెడిట్ కార్డులు వాడిన వారికి రూ. 1250 తగ్గింపు లభిస్తుంది. ఫ్లిప్‌కార్ట్, మింత్ర, క్రోమా, విజయ్ సేల్స్, ఫ్లిప్‌కార్ట్ మినిట్స్, ఇతర రిటైల్ స్టోర్లలో జూలై 15, 2025 నుండి కొనుగోలు చేయవచ్చు.నథింగ్ ఫోన్ 3: విశేషాలుఈవెంట్‌లో నథింగ్ ఫోన్ 3 ని కూడా విడుదల చేశారు. ఇది గతంలో వచ్చిన ఫోన్ 2 కు వారసుడు. మునుపటి గ్లిఫ్ ఇంటర్‌ఫేస్ స్థానంలో గ్లిఫ్ మ్యాట్రిక్స్ తో వచ్చింది. క్వాల్కమ్ స్నాప్‌డ్రాగన్ 8%ం% జెన్ 4 చిప్‌సెట్ తో అత్యుత్తమ పనితీరును అందిస్తుంది.నథింగ్ ఫోన్ 3 కి ఐదేళ్ల ఆండ్రాయిడ్ ఓఎస్ అప్‌డేట్లు, ఏడేళ్ల సెక్యూరిటీ ప్యాచ్‌లను అందిస్తామని సంస్థ హామీ ఇచ్చింది. దీని ధర రూ. 79,999 (12%+దీం256+దీ% వేరియంట్) నుండి ప్రారంభమవుతుంది. 16%+దీం512+దీ% మోడల్ ధర రూ. 89,999. ఫోన్ 3 ని ప్రీ-బుక్ చేసుకున్న తొలి కస్టమర్లకు నథింగ్ ఇయర్ (రూ. 14,999 విలువైనది) ఉచితంగా లభిస్తుంది. అదనంగా ఒక సంవత్సరం విస్తరించిన వారంటీ కూడా ఇస్తారు.